తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
ఆదివారం 09.06.2024 | సంపుటి : 10 సంచిక : 330 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# నితీశ్‌కు ఇండియా కూటమి బంపర్ ఆఫర్

## మాతో రండి.. ప్రధాని పదవి చేపట్టండి

కేంద్రంలోని భాజపాను ఓడించడమే లక్ష్యంగా ఏర్పడిన 'ఇండియా' కూటమి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌కు బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ కూటమిలోకి వస్తే ప్రధాన మంత్రిగా ఆఫర్ ఇచ్చినట్లు జేడీ(యూ) వర్గాలు వెల్లడించాయి. ఈవిషయాన్ని ఆ పార్టీ నేత కేసీ త్యాగి ఓ జాతీయమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు.



**న్యూఢిల్లీ,జూన్8(జనంసాక్షి):** కేంద్రంలోని భాజపాను ఓడించడమే లక్ష్యంగా ఏర్పడిన 'ఇండియా' కూటమి బిహార్ ముఖ్య మంత్రి నీతీశ్ కుమార్‌కు ప్రధాన మంత్రిగా ఆఫర్ ఇచ్చినట్లు జేడీ(యూ) వర్గాలు వెల్లడించాయి. అయితే, ఆయన మాత్రం ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఆ పార్టీ నేత కేసీ త్యాగి ఓ జాతీయమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇండియా కూటమి నీతీశ్ కుమార్‌కు ప్రధాన మంత్రిగా ఆఫర్ ఇచ్చింది. ఆయన మాత్రం ఆ అవకాశాన్ని తిరస్కరించారు. దీని గురించి నేరుగా నీతీశ్‌ను కలిసేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం మేము ఎన్డీయే కూటమితో ఉన్నాం. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు' అని త్యాగి పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించగా.. ఇండియా కూటమి ఆ అంచనాలకు మించి 234 స్థానాలను సొంతం చేసుకుంది. ఈ క్రమంలోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునేందుకు ఇండియా కూటమి తన సంఖ్యా బలాన్ని పెంచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిందని వార్తలు వినిపించాయి. అందుకోసం ఎన్టీయే మిత్రపక్షాలైన తెలుగు దేశం పార్టీ, జేడీ(యూ)లను తమ కూటమిలో చేర్చుకునేందుకు యత్నించిందని ఊహాగానాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నీతీశ్‌కు వచ్చిన ఆఫర్ గురించి తాజాగా పార్టీ నేత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. త్యాగి చేసిన వ్యాఖ్యలను ఖండించింది. నీతీశ్‌ను ప్రధానిగా చేసేందుకు ఇండియా కూటమి

మిగతా 2లో..

# రామోజీ గ్రూప్ చీఫ్ రామోజీరావు ఇకలేరు

## అస్వస్థతతో ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన మీడియా దిగ్గజం

- రామోజీ ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- దేశవ్యాప్తంగా ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంతలోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లవారు జామున రామోజీరావు అస్తమయం చెందారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు

మిగతా 2లో..

# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్!

**దిల్లీ(జనంసాక్షి):** కేరళలోని వయనాడ్ నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆ స్థానం నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానాల నుంచి బరిలోకి దిగిన రాహుల్.. రెండుచోట్లా విజయం సాధించిందిఈనేపథ్యంలో ఏదో

మిగతా 2లో..

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ.. బిజీ..

## కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలకు అభినందనలు





**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇదిలావుంటే పార్టీ మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలను సిఎం రేవంత్ అభినందించారు. ఇదిలావుంటే తెలంగాణలో నామినేటడె పోస్టుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు

మిగతా 2లో..

# నేడు ప్రధానిగా మోదీ ప్రమాణం



**సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణస్వీకారం చేయించనున్న రాష్ట్రపతి ముర్ము**

- కార్యక్రమానికి ముస్తాబైన ఢిల్లీ రాష్ట్రపతి భవన్
- పెరిగిన నిఘా..ఢిల్లీ అంతటా భద్రత కట్టుదిట్టం
- హస్తినకు చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నరేంద్రమోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని, మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మోడీ వరుసగా మూడోసారి ప్రమాణం చేయడం ద్వారా తొలిప్రధాని నెహ్రూ రికార్డును సమం చేయబోతున్నారు. ఇప్పటికే 2014, 2019ల్లో ఆయన రెండు పర్యాయాలు ప్రధానిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో.. ఎన్డీఏ ఎంపీలంతా కలిసి మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దాంతో ఆయన మూడోసారి పీఎంగా ప్రమాణస్వీకారం

మిగతా 2లో..

# లోక్‌సభలో విపక్షనేతగా రాహుల్





## సీడబ్ల్యూసీ ఏకగ్రీవ తీర్మానం

- రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ
- ఎన్నికల్లో ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారు
- అయినా కాంగ్రెస్ ధైర్యంగా నిలబడి గెలిచింది
- సమావేశ వివరాలను వెల్లడించిన కేసీ. వేణుగోపాల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీని ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలి పారు. శనివారం నాడు ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు ఈ సమావేశం సాగింది. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. సిడబ్ల్యూసీ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలపై, ఎన్నికల ఫలితాలపై చర్చించామన్నారు. సీబీఐ, ఈడీ సంస్థలతో కాంగ్రెస్ నేతలను బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పని అయిపోయిందని చాలా మంది కామెంట్స్ చేశారని..

మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ

**దిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ తిరిగి ఎన్నికయ్యారు. శనివారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఎంపీలు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. మొదట సోనియాగాంధీ పేరును కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ప్రతిపాదించగా.. నేతలు గౌరవ్ గొగోయ్, తారిఖ్ అన్వర్ ఆయనకు మద్దతు తెలిపారు. తర్వాత లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల మద్దతు లభించింది. నీతీశ్‌కు ప్రధానిగా ఇండియా కూటమి ఆఫర్..! సీపీపీ నాయకురాలిగా ఎన్నికైన తర్వాత పార్టీ ఎంపీలను ఉద్దేశించి సోనియాగాంధీ

మిగతా 2లో..



# చేపమందు పంపిణీలో అపశృతి

**సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తి మృతి • నిజామాబాద్‌వాసిగా గుర్తింపు**



**హైదరాబాద్(జనంసాక్షి):** చేపప్రసాదం పంపిణీలో విషాదం చోటుచేసుకుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూ లైన్ నిలబడ్డ వ్యక్తి సొమ్మసిల్లి కిందికి పడిపోవడంతో స్థానికులు ఆస్పత్రికి

మిగతా 2లో..

# నేడు గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష

**హైదరాబాద్,(జనంసాక్షి):** తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది.. ఆదివారం జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు



మిగతా 2లో..



## యూపీలో రాహుల్,ప్రియాంక
# ధన్యవాద్ యాత్ర

**11 నుంచి 15 వరకు చేపట్టే అవకాశం**

**లక్నో(జనంసాక్షి):** దేశంలో అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ లో ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో భాజపాకు కాస్త షాక్ తగిలింది. కాషాయ పార్టీకి పట్టున్న ఈ రాష్ట్రంలో ఇండియా కూటమి అంచనాలకు భిన్నంగా ఎక్కువ సీట్లు దక్కించుకుంది. తమను గెలిపించిన యూపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపట్టేందుకు సిద్ధమైంది. యూపీలోని 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 'ధన్యవాద్ యాత్ర' పేరిట కాంగ్రెస్

మిగతా 2లో..

# ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

**ఏడుగురు మావోయిస్టుల మృతి**

**రాయపూర్(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోమారు తుపాకుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్ పూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గోబెల్ అటవీ ప్రాంతంలో శనివారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పక్కా సమాచారంతో కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురు పడ్డారు. దీంతో రెండు వర్గాలు

మిగతా 10 లో..



# 'నీట్'లో అవకతవకలకు ఆస్కారం లేదు



- పలువురు విద్యార్థుల ఫిర్యాదులపై విచారణ జరిపిస్తున్నాం
- ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుభోద్‌కుమార్ వెల్లడి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నీట్‌పరీక్షల్లో అవకతవకలపై 1600 మంది విద్యార్థులు చేసిన ఫిర్యాదులను హై పవర్డ్ నిపుణుల కమిటీ పరిశీ పరిశీలిస్తోందని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాలేదని ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుభోద్ కుమార్ పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాలేదని, పేపర్ లీకైనట్లు మే 6న వచ్చిన వార్తలను ఖండిస్తున్నామని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు సోషల్ మీడియాలో 4.30 తర్వాత పరీక్ష ప్రారంభమైన రెండు గంటల అనంతరం సాయంత్రం 4.30 గంటల సమయంలో ప్రశ్నాపత్రాలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయని అన్నారు. పరీక్షల నిర్వహణలో రాజీపడలేదని అన్నారు. సమస్య కేవలం 1600 మంది విద్యార్థులదని, 4,750 పరీక్షా కేంద్రాల్లో ఆరు కేంద్రాల్లో మాత్రమే సమస్య ఎదురైందని అన్నారు. యుపిఎస్‌సి మాజీ ఛైర్‌పర్సన్ ఆధ్వర్యంలోని కొత్త కమిటీ కాంపన్సేటరీ మార్క్స్, సమయం కోల్పోయిన విద్యార్థుల సమస్యలను పరిశీలిస్తుందని అన్నారు. కమిటీ సిఫారసు మేరకు ఎన్‌టిఎ తగిన సమయంలో

మిగతా 10లో..

# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

సమగ్ర విచారణ జరపాలి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వార్త 3లో



## 'రామోజీ'కి ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాళి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రామోజీ రావు మృతి పట్ల టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సంతాపం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీ గ్రూప్స్ చైర్మన్ రామోజీ రావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయనలాంటి దార్శనికులు నూటికో కోటికో ఒకరు. మీడియా సామ్రాజ్యాధినేత. భారతీయ సినిమా దిగ్గజం అయినటువంటి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిదన్నారు. చిన్నప్పటి నుండి ఈటీవీ వార్తలు చూస్తూ, ఈనాడు పేపర్ చదువుతూ పెరిగిన జ్ఞాపకాలే గుర్తుకువస్తున్నాయన్నారు. వేల కుటుంబాలకి ఉపాధి కల్పించిన మార్గదర్శి, అక్షరం ఆయుధం అయితే ఎలా ఉంటదో చూపించిన లెజెండ్ అని ఆయన అభివర్ణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## అక్షర యోధుడు రామోజీకి టీయూడబ్ల్యూజే అశ్రునివాళి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈనాడు గ్రూప్ సంస్థల స్థాపనతో మీడియా రంగంలో విప్లవం సృష్టించి, సమాజంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని కైవసం చేసుకున్న ఆ సంస్థ అధినేత రామోజీరావు మరణం మీడియా రంగానికే కాకుండా యావత్తు సమాజానికే తీరని లోటుగా భావిస్తున్నామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ ఓ ప్రకటనలో సంతాపం తెలియజేశారు. సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన ఘనత రామోజీ రావుకే దక్కుతుందని, నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తూ ఆయన ఎందరికో స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. 'ముఖ్యంగా తెలుగు దిన పత్రికల విస్తరణకు, నూతనత్వానికి ఆద్యులు రామోజీ రావు. పత్రికా రంగంలో తెలుగు జర్నలిజానికి అఖిలభారత స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి రామోజీ రావు. తెలుగు భాష సమున్నతికి, తెలుగు జర్నలిజం ద్వారా కృషి చేసిన కృషీ వలుడిని కోల్పోవడం బాధాకరం' అని ఈ సందర్భంగా ప్రకటనలో తెలిపారు.

## చేపమందు పంపిణీలో అపశృతి

తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నిజామాబాద్ జిల్లావాసిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతిని కుటుంబ సభ్యులకు ఈ ఘటనపై సమాచారం ఇచ్చేందుకు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. నాంపల్లిలో నిన్న సాయంత్రం నుంచే చేప మందు కోసం నాంపల్లి ఎగ్జిబిషనల్ కు పెద్ద సంఖ్యలో పలుప్రాంతాలనుంచి ప్రజలు తరలి వచ్చారు. టోకన్ల కోసం క్యూ లైన్లో నిలబ్బారు. అయితే చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడిన వ్యక్తి ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో అక్కడున్న వారు తట్టి లేపిన ఆ వ్యక్తిలో చలనం లేకపోవడంతో స్థానికులు అక్కడే వున్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న మహిళా పోలీసు స్పృహతప్పిన వ్యక్తిపై నీళ్లు చెల్లింది. వ్యక్తి స్పందించ లేదు. సీపీఆర్ చేసిన ఫలితం కనిపించకపోవడంతో అంబులెన్స్ ను పిలిపించారు. వెంటనే అక్కడి నుంచి కేర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. అయితే సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తితో ఎవరు వచ్చారు? నిజామాబాద్ నుంచి ఆ వ్యక్తి ఒక్కడే వచ్చాడా? అనే దానిపై ఆరా తీస్తున్నారు. అయితే చేప మందుతో ఆస్తమా లేకుండా చేసుకుందామని వచ్చిన వ్యక్తి కానరాని లోకానికి వెళ్లిపోయాడు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు వస్తే.. వ్యక్తే మృత్యువాత పడ్డాడని కన్నీరుమున్నీరయ్యారు. వ్యక్తి మృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికైనా ఆరోగ్యం బాగాలేదనిపిస్తే వారు నిలబడిన చోటే సేదతీరాలని తెలిపారు. క్యూ లైన్ ల్లో నిలబడివారు జాగ్రత్తగా వుండాలని కోరారు. అయితే హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం ఇవాళ, రేపు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే.

## యూపీలో రాహుల్,ప్రియాంక ధన్యవాద్ యాత్ర

యాత్రను చేపట్టనుంది. జూన్ 11న ప్రారంభమై 15న ముగియనున్నట్లు తెలుస్తోంది. ఈ యాత్రలో పార్టీ సీనియర్ నేతల నుంచి కార్యకర్తలు పాల్గొనున్నారు. రాష్ట్రంలోని ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలుపనున్నారు. భారత రాజ్యాంగ ప్రతిని ఇచ్చి వారిని సత్కరించనున్నారు. 80 ఎంపీ స్థానాలున్న యూపీలో విపక్ష 'ఇండియా కూటమి' 43 సీట్లు గెలుచుకోగా.. భాజపాకు 33 మాత్రమే దక్కాయి. సమాజ్‌వాదీ పార్టీ 37.. కాంగ్రెస్ 6 స్థానాలను సొంతం చేసుకున్నాయి. హస్తం పార్టీకి కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. 2019 ఎన్నికల్లో భాజపా 62 స్థానాలు గెలుచుకోగా.. ఎస్పీ, కాంగ్రెస్‌లు వరుసగా ఒకటి, ఐదు స్థానాలకు పరిమితం అయ్యాయి. అయితే, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా యూపీ ఎన్నికల్లో వచ్చిన ఈ గణనీయమైన మార్పుపై కూటమి హర్షం వ్యక్తంచేసింది.

# లోక్‌సభలో విపక్షనేతగా రాహుల్



ఎగ్జిట్ పోల్స్‌పై పోరాటం చేశామని కేసీ వేణుగోపాల్ చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి ఎజెండాను పక్క దోవ పట్టించే విధంగా వ్యవహరించారని కేసీ విమర్శిం చారు. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషిని సీడబ్ల్యూసీ సమావేశంలో అభినందించామన్నారు. ఓట్లేసిన ప్రజలకు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ అబద్దాలు చెప్పారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సమావేశంలో కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. రాహుల్ గాంధీ చేసిన రెండు యాత్రలు కాంగ్రెస్ గెలుపునకు కలిసి వచ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమతో కలిసి వచ్చిన కూటమి నేతలకు సైతం కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కాంగ్రెస్ ముందుంటుందని కేసీ వేణుగోపాల్ ఉద్ఘాటించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుక్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తదితర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ ప్రతిపక్ష నేతను ఎన్నుకోవడంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో కేరళలోని వాయనాడ్ సీటును, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానాల్లో ఘన విజయం సాధించిన రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా ప్రతిపాదిం చారు. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్షనేతగా నాయకత్వం వహిం చడానికి రాహుల్ సరైన వ్యక్తి అన్నారు. ఎన్నికల ప్రచారం, గ్యారంటీలపై కూడా సమావేశంలో చర్చించామన్నారు. ఎన్నికల సమయంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేసినా, కాంగ్రెస్ నేతలను బెదిరించినా.. బీజేపీకి గట్టి పోటీ ఇచ్చామన్నారు. రాజ్యాంగం, ప్రజస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు యోధుల్లా పోరాడారని కేసీ వేణుగోపాల్ అన్నారు.

## వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్!

ఒక స్థానానికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చాలాకాలంగా తన కుటుంబీకులే పోటీ చేస్తున్న రాయ్‌బరేలీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ.. వయనాడ్ స్థానానికి రాజీనామా చేయాలని రాహుల్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈమేరకు శనివారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తన అభిప్రాయాన్ని పార్టీ అధిష్ఠానానికి రాహుల్ తెలిపినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనిపై జూన్ 17న అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. 2019 ఎన్నికల్లో యూపీలోని అమేఠీ స్థానంలో కేంద్ర మంత్రి స్మృతిఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్.. కేరళలోని వయనాడ్ నుంచి గెలుపొందిన విషయం తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో వయనాడ్‌తోపాటు రాయ్‌బరేలీలో రాహుల్ పోటీ చేశారు. అమేఠీ, రాయ్‌బరేలీల్లో కాంగ్రెస్ గెలుపొంది తన కంచుకోటలను కాపాడుకుంది.

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ.. బిజీ

ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచా రం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్షి కూడా పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరు అయ్యారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

## నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

తీసుకుంటోందని.. రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడప నున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు.గ్రూప్-1 ప్రిలి మనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జనార్ తెలిపారు.

### లోక్‌సభ ఎన్నికల తీర్పు విభజనవాద, విద్వేష రాజకీయాలకు

# నిర్ణయాత్మక తిరస్కరణ

**పార్లమెంట్‌లోపల, వెలుపలా కూటమి సంఘటితంగా వ్యవహరిస్తూనే ఉంటుంది:ఖర్గే**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**లోక్‌సభ ఎన్నికల తీర్పు విభజనవాద, విద్వేష రాజకీయాలకు 'నిర్ణయాత్మక తిరస్కరణ' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. శనివారం ఢిల్లీలో పార్టీ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఈ విషయం స్పష్టం చేశారు. ఇండియా కూటమి పార్లమెంట్‌లోను, వెలుపలా సంఘటితంగా వ్యవహరిస్తూనే ఉండాలని ఖర్గే నొక్కిచెప్పారు. ప్రతిపక్ష నాయకుని పాత్ర పోషించాలని రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఖర్గే సిడబ్లుసి సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ, పార్టీ ఒక వైపు 'పునరుత్థానాన్ని' వేడుక చేసుకుంటూనే, మరొక వైపు ఒకింత ఆత్మావలోకనం చేసుకోవాలని సూచించారు. కొన్ని రాష్ట్రాల్లో పార్టీ ప్రదర్శన తన సామర్థ్యానికి, అంచనాలకు తగినట్లుగా లేదని ఆయన చెప్పారు. ప్రజలు కాంగ్రెస్‌పై తమ విశ్వాసాన్ని తిరిగి వ్యక్తం చేశారని,నిరంకుశ శక్తులకు, రాజ్యాంగం వ్యతిరేకులకు వారు గట్టి సమాధానం ఇచ్చారని ఖర్గే ఉద్ఘాటించారు. అధికార పార్టీ నియంతృత్వ, ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులకు వ్యతిరేకంగా ప్రజలు మాట్లాడారు. గడచిన పది సంవత్సరాల రాజకీయాలకు అది కచ్చితమైన తిరస్కరణ. విభజనవాద, విద్వేష రాజకీయాలకు తిరస్కరణ' అని ఆయన పేర్కొన్నారు. అననుకూల పరిస్థితుల్లో ఎన్నికల్లో గెలిచినందుకు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపిలను ఆయన అభినందించారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర సాగిన ప్రాంతాల్లో కాంగ్రెస్ వోట్ల వాటా, సీట్ల సంఖ్య పెరిగినట్లు ఖర్గే తెలియజేశారు. 'భారత్ జోడో యాత్ర సాగిన చోట్ల కాంగ్రెస్ పార్టీ వోట్ల శాతం, సీట్ల సంఖ్య పెరగడం చూశామని మీ దృష్టికి తెస్తున్నా' అని ఆయన చెప్పారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను కూడా ఆయన అభినందించారు. ప్రతి పార్టీ వేర్వేరు రాష్ట్రాల్లో తనకు నిర్దేశిరచిన పాత్ర పోషించిందని, ప్రతి పార్టీ ఇతర పార్టీల విజయానికి తోడ్పడిందని ఆయన తెలిపారు.'ఇండియా కూటమి కొనసాగి తీరాలని మన కృతనిశ్చయం. మనం పార్లమెంట్‌లోను, వెలుపల సంఘటితంగా, సమన్వయంతో వ్యవహరించాలి' అని ఆయన చెప్పారు. ఎన్నికల ప్రచారంలో లేవనెత్తిన సమస్యలు దేశ ప్రజలను వేధిస్తున్న సమస్యలు అని, కూటమి సభ్యులు పార్లమెంట్‌లోను వెలుపల వాటిని లేవనెత్తుతూనే ఉండాలని ఖర్గే స్పష్టం చేశారు. ఇంతకు ముందు శాసనసభ ఎన్నికల్లో మనం మెరుగైన ప్రదర్శన ఇచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్టాల్లో మన ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాం. అటువంటి ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక చర్చలను త్వరలో జరుపుతాం అని ఆయన చెప్పారు. మనం సరిదిద్దే చర్యలు తీసుకోవలసి ఉంటుంది. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా '24 గంటలూ, 365 రోజులూ' ప్రజల మధ్యే పార్టీ కృషి సాగుతూనే ఉంటుంది. సమస్యలను లేవదీస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. అవిశ్రాంతంగా పని చేస్తున్నందుకు పార్టీ నేతలు, కార్యకర్తలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన ముఖ్యంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పేర్లను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ మణిపూర్‌లోని రెండు సీట్లను గెలుచుకుందని ఆయన తెలియజేస్తూ, పార్టీ నాగాలాండ్, అస్సాం, మేఘాలయలో కూడా సీట్లు నెగ్గిందని చెప్పారు.

## నీతీశ్‌కు ఇండియ కూటమి బంపర్ ఆఫర్..

సంప్రదించడంపై కాంగ్రెస్‌కు ఎలాంటి సమాచారం లేదు. ఈ విషయం గురించి కేవలం ఆయనకు మాత్రమే తెలుసని కేసీ వేణుగోపాల్ కౌం టర్ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ

మాట్లాడుతూ క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు." సీపీపీ సభ్యులుగా ఎన్డీఏ ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచాల్సిన బాధ్యత మనపై ఉంది. పదేళ్లు పార్లమెంటులోని ఎన్డీయే ఏకపక్ష ధోరణి ఇకపై చెల్లదు" అని అన్నారు. గత లోక్‌సభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత్రిగా పనిచేసిన ఆమె మళ్లీ ఈ పదవికి ఎన్నికయ్యారు. 20ఏళ్ల పాటు లోక్‌సభ సభ్యురాలిగా ఉన్న సోనియా ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే

## పర్యాటక కేంద్రంగా బుద్దవనం అభివృద్ధి

**సందర్శించిన మంత్రి జూపల్లి**

నల్గొండ(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనాన్ని మంత్రి జూపల్లి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంత ర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేం దుకు కృషి చేస్తామన్నారు. భారతదేశానికి, ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.

# రామోజీ గ్రూప్ చీఫ్ రామోజీరావు ఇకలేరు



తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

**సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ**

మీడియా దిగ్గజం రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మోదీ రామోజీరావుకు నివాళులు ప్రకటించారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సహకారం జర్నలిజం, సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసిందన్నారు. రామోజీ అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా మీడియా, వినోద ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు, కొత్త ప్రమాణాలు నెలకొల్పారని వెల్లడించారు. ఈ క్రమంలో రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ప్రధాని మోదీ అభివర్ణించారు. దీంతోపాటు ఆయనతో మాట్లాడటం, ఆయన నుంచి ప్రయోజనం పొందే అవకాశాలు లభించడం నా అదృష్టమని మోదీ అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంతాపం ప్రకటించారు. రామోజీరావు మృతితో దేశం ఓ మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు. 'రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. రామోజీరావు ఓ వినూత్న వ్యాపారవేత్త. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్రవేశారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. పద్మవిభూషణ్ అందుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి' అని రాష్ట్రపతి ముర్ము తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రామోజీరావు మృతి పట్ల భాజపా, కాంగ్రెస్ అగ్రనేతలు రాజ్‌నాథ్‌సింగ్, మల్లికార్జున ఖర్గే సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. మీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. సినీ నిర్మాతగా, మీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఖర్గే ప్రకటించారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుమృతి పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఈనాడు గ్రూప్, ఈటీవీ నెట్‌వర్క్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు రామోజీరావు మరణవార్త దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. కమ్యూనికేషన్ ప్రపంచానికి ప్రత్యేకంగా తెలుగు మీడియాకు ఆయన దార్శనికుడు. ఆయన గురించి నాకు బాగా తెలుసు. మంచి పరిచయం ఉంది. ఓసారి ఫిల్మ్‌సిటీకి నన్ను ఆహ్వానించారు. ఫిల్మ్‌సిటీ సందర్శన మధురానుభూతి నాకు ఇంకా గుర్తుంది. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభులాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని దీదీ పోస్ట్ పెట్టారు.




# నేడు ప్రధానిగా మోదీ ప్రమాణం

చేసేందుకు సిద్ధమయ్యారు.సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోదీని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపుతో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 2014, 2019లో కాకుండా ఈ సారి మ్యాజిక్‌ఫిగర్(272)ని బీజేపీ స్వతహాగా సాధించలేకపోయింది. 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దీంతో కూటమిలోని తెలుగుదేశం(టీడీపీ), జనతాదళ్ యునైటెడ్(జేడీయూ), శివసేన కీలకంగా మారాయి. మొత్తం 543 ఎంపీ సీట్లలో ఎన్డీయేకి ప్రస్తుతం 293 ఎంపీ బలం ఉంది. ఇదిలా ఉంటే మోడీ 3.0 సర్కార్‌లో మిత్రపక్షాలకు బెర్తులు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. చంద్రబాబు నాయుడు టీడీపికి నాలుగు మంత్రిత్వ శాఖలు, నితీష్ కుమార్ జేడీయూకి 2 మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జేడీయూ నుంచి ఇద్దరు సీనియర్ నేతలైన లాలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్ల పేర్లను ప్రతిపాదించింది. ప్రస్తుతం టీడీపికి 16, జేడీయూకి 12 సీట్లు ఉన్నాయి. ఇదిలావుంటే అనధికార సమాచారం మేరకు మోడీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా తదితరులు ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న తొలి వ్యక్తిగా నరేంద్రమోదీ గుర్తింపు పొందారు. ప్రమాణస్వీకారం నేపథ్యంలో రాష్ట్రపతి భవన్ పరసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. అదేవిధంగా భద్రతా కారణాల రీత్యా ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా కూడా ప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్‌లు, ఎయిర్ బెలూన్స్ లాంటివి ఎగుర వేయకుండా నిషేధం విధించారు. కాగా మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, మాల్దీవ్స్ తదితర దేశాల అధినేతలు హాజరుకానున్నారు. దీంతో భద్రత కోసం పలు ప్రాంతాల్లో రహదారులన్నింటిని మూసివేయనున్నారు. ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఐదు కంపెనీల పారామిలిటరీ బలగాలు, కమాండోలు, డ్రోన్లు, స్నిపర్లతో బహుళ స్థాయి భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. భారత్‌తో పాటు ప్రపంచం లోని పలు దేశాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొనబోతున్నారు. పొరుగు దేశాలైన భూటాన్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్, మారిషస్, సీషెల్స్ దేశాల నేతలు ఈ కార్యక్రమంలో పా ల్గొనే అవకాశాలు ఉన్నాయి. అతిథులందరి భద్రత కోసం తాజ్, లీలా, ఐటీ సీ మౌర్య, క్లారిడ్జ్ వంటి హోటళ్లను ఇప్పటికే భద్రత పరిధిలోకి తీసుకున్నారు. ఢిల్లీలో జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవ భద్రతకు సంబంధించి పారామిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీసులతో పాటు కమాండోలను రాష్ట్రపతి భవన్‌తో పాటు పలు కీలక ప్రదేశాల చుట్టూ మోహరిస్తామని భద్రతా అధికారి తెలిపారు. ఇదిలావుంటే నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఢిల్లీ చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేం దుకు ఒకరోజు ముందుగానే శనివారం ఆమె ఢిల్లీ వచ్చారు. విమానా శ్రయానికి చేరుకున్న షేక్ హసీనాకు.. అధికారులు ఘనస్వాగతం పలికారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే, మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు, నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ ప్రచండ, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్, భూటాన్ ప్రధాని తోబ్గే తదితర విదేశీ ప్రముఖులు హాజరుకానున్నారు.

# చతికిల పడ్డ బీఆర్ఎస్

## పార్లమెంట్ ఫలితాల తరవాత కింకర్తవ్యం

హైదరాబాద్, జూన్ 8 (జనంసాక్షి) : పార్లమెంట్ ఫలితాల తరవాత తెలంగాణలో బిఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లే. ఊతకర్ర పట్టుకుని లేద్దామన్నా లేవలేని పరిస్థితి. కనీసం ఒక్కసీటు కూడా దక్కించుకోలేక పోయారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడో ఒకచోట గెలిచినా పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తికి ఇవి అద్దం పట్టాయి. దీనికితోడు ఇక ముమ్ముందు అక్రమాలకు సంబంధించిన కేసులు కూడా వెన్నాడనున్నాయి. పార్టీలో ఉన్న కేడర్ కూడా ఇప్పటికిప్పుడు నమ్మి వెన్నంటి నడిచేంతగా పరిస్థితలు ఉండవు. ఫోన్ ట్యాపింగ్, భూ ఆక్రమణలు, ధరణి దగుల్బాజీ వంటి అక్రమాలన్నీ ఇక తన్నుకు వస్తాయి. కాళేశ్వరం అవినీతి కళ్లకు కనిపిస్తోంది. దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అవకతవకలు జరిగాయని ఘోషిస్తున్నాయి. ఈ సమసయంలో కాంగ్రెస్ను తిడుతుంటే కలసివచ్చేదేమీ లేదు. అలాగే ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా కదలలేని పరిస్థితి వస్తుంది. కేసుల నుంచి తప్పించుకునే వీలుండదు. తూఛ్ అని కొట్టి పారేయడానికి లేదు. కక్షసాధింపు చర్యలు అనడానికి కూడా లేదు. ఎందుకంటే అన్నీ కళ్లముందే కనిపిస్తున్నాయి. అధికారులను నమ్ముకుని, స్వార్థాన్ని జోడించి చేసే పాలన ఇలాగే ఉంటుంది. ఇకపోతే కెసిఆర్ హయాంలో కూడా సిఎంఒలో కార్యదర్శిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి వ్యవహార శైలిపై కూడా ప్రస్తుతం రాజకీయ అధికార వర్గాల్లో దుమారం రేగుతున్నది. రాజశేఖర్ రెడ్డి కూడా కెసిఆర్ను ప్రజా ప్రతినిధులకు దూరం చేశారని, ఏనాడు వారు ప్రజా సమస్యలతో ప్రగతి భవన్కు వస్తే వారిని కెసిఆర్తో కలిసే అవకాశం కల్పించే వారు కాదని మాజీ ఎంఎల్ఎలు అంటున్నారు. తమ అధినేతను కలిసే అవకాశం నిరాకరించడమే కాకుండా అపాయింట్మెంట్ పేరిట గంటల తరబడి నిరీక్షణకు గురి చేసేవాడని వారు చెబుతున్నారు. అధినేత భేటీకి ఈ అధికారే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరేవి కాదని ఫలితంగా ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్రంలో మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్కు చివరి దాకా వెన్నంటి ఉన్నారు. కాని ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ మూడు ప్రభుత్వాల పతనానికి సిఎంఒ అధికారుల వివాదాస్పద పాత్రనే పూర్తిగా కారణం కాకున్నా అనేక కారణాల్లో ఇదే బలమైన కారణమని వారు ఎన్నో సంఘటనలు ఉదహరిస్తూ చెబుతున్నారు.



## ఆలోచనలో అధిష్టానం

ఈ అనుభవాల ఫలితమో మరేమిటో గాని నాలుగో సారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడు ఎంపిల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు కేంద్రమైన సిఎంఒలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని తానే అన్నీ ఇకపై చూస్తానని, వింటానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారిన చంద్రబాబును చూస్తారని అంటున్నారు. నిజానికి ముఖ్యమంత్రులుగా ఉన్నవారు ప్రజల మనసెరిగి పాలన సాగించాలి.

# నీట్ అవకతవకలపై ఎక్స్పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలి

- కేంద్రాన్ని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, జూన్ 8 (జనంసాక్షి) : నీట్ ఎగ్జామ్లో అవకతవకలపై ఎక్స్పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. నీట్ ఎగ్జామ్లో జరిగిన అవకతవకలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా స్పందించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్లో 67 మంది విద్యార్థులు 720 కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్లో (+4, −1) మార్కింగ్ విధానం ఉంటుందని, ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పక పోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా ఎందుకు విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరఫున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేంద్రం ముందుంచారు. 5 ఏళ్లలో తెలంగాణా నుంచి ఏ విద్యార్థి కూడా నీట్లో టాప్ 5 ర్యాకింగ్లో లేరని, దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్ లో జరుగుతున్న అక్రమాలే కారణమని తాము నమ్ముతున్నామని, గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని, ఒక ప్రామాణిక పద్ధతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతోందని అన్నారు. 1500 మంది విద్యార్థుల గ్రూప్ కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారని, అది సరైన విధానం కాదని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంపై హై లైవల్ ఎక్స్ పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలని, అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 అభ్యర్థుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, జూన్ 8 (జనంసాక్షి) : గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాలిచ్చారు. రాజధాని హైదరాబాద్ నుంచి జిల్లాలకు శనివారం సాయంత్రం నుంచే అభ్యర్థుల రద్దీ ఎక్కువగా ఉన్నందున.. ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ పాయింట్లలో తగు ఏర్పాట్లును సంస్థ చేసింది. ఆయా ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రత్యేక అధికారులను నియమించారు. రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను వారు అందుబాటులో ఉంచుతారు. రాష్ట్రంలోని ప్రధాన బస్ స్టేషన్లలో ప్రత్యేక కౌంటర్లను సంస్థ ఏర్పాటు చేసింది. అక్కడ పరీక్షా కేంద్రాల సమాచారాన్ని అభ్యర్థులకు ఇవ్వడంతో పాటు ఏ బస్సులో వెళ్లాలో అధికారులు చెప్తారు. రాష్ట్రవ్యాప్తంగా 4.03 లక్షల మంది విద్యార్థులు గ్రూప్-1 ప్రిలిమినరీకి హాజరవుతుండగా.. అందులో గ్రేటర్ హైదరాబాద్లోనే దాదాపు 1.70 లక్షల మంది రాస్తున్నారు. వారికీ రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా రద్దీకి అనుగుణంగా సిటీ బస్సులను అందుబాటులో ఉంచడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో క్షేమంగా పరీక్షా కేంద్రాలకు వెళ్లి.. ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాయాలని యాజమాన్యం కోరింది.

# నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి

- నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు

హైదరాబాద్, జూన్ 8 (జనంసాక్షి) : నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. జూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడుతున్న సమయంలో, నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టిఎ) ప్రకటించిందని, ముందుగా జూన్ 14న అని ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రధానంగా ఎన్టీఏను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, గత పరీక్షలలో ఎన్టిఎ చేసిన ఘోర తప్పిదాలను, అవకతవకలు మళ్ళీ పునారవృతమవుతున్నాయని పేర్కొన్నారు. ఎంబిబిఎస్-బిడిఎస్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు 720 అని, ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు ఇవ్వబడతాయని, ప్రతి తప్పు సమాధానానికి మొత్తం నుండి 1 మార్కు తీసివేయబడుతుందని, సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవని, 719, 718 వంటి మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదని, అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయని, ఈ ఏడాది ఫలితాలు గ్రేస్ మార్కింగ్ కోసం అని ఎన్టీఏ క్యాజువల్గా ఒక ప్రకటనలో తెలిపిందని, కానీ ఈ ఏడాది పరీక్షకు ముందు ఎన్టీయే ప్రచురించిన మార్గదర్శకాలలో ఎక్కడా ఈ గ్రేస్ మార్కింగ్ పథకం గురించి ప్రస్తావించలేదని తెలిపారు. ఒకే సెంటర్ నుండి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులున్నాయని, యాదృచ్ఛికంగా 720 కి 720 వచ్చాయని, ఈ ఫలితాలును బట్టి అభ్యర్థులు ఇక నుండి ర్యాంకులు వచ్చిన ఆయా ప్రైవేట్ కాలేజీలలో అడ్మిషన్ తీసుకోవలసి వస్తుంది, ఇది సిలబస్లో గణనీయమైన తగ్గింపు వంటి ఎన్టీఏ విధానాల కారణంగా మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్టీఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీకరించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని, వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్-యూజీకి సంబంధించి కూడా ముందుకు వస్తోందని తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, ఎన్టీఏను రద్దు చేయాలని, ఇప్పటి వరకు దాని స్కామ్లన్నింటినీ విచారించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఏ ద్వారా విద్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమగ్రమైన విచారణ జరిపించి, రీ - ఎగ్జామ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# జనక్ ప్రసాద్కు ఏఐటీయూసీ సన్మానం!

- కనీస వేతనాల పెంపుకు వినతి!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

రాష్ట్రం లోని వివిధ పరిశ్రమల్లో, సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస జీత భత్యాలు పెంపుకు కృషి చేయాలని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కు ఏఐటీయూసీ నాయకులు విజ్ఞప్తి చేస్తూ శనివారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, ఏఐటీయూసీ సింగరేణి విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు జనక్ ప్రసాద్ ను సన్మానించారు. రాష్ట్రం లో కోటి 25 లక్షల మంది కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల పెంపు కు సంబంధించి, సీఎం రేవంత్ రెడ్డి ఒక నిశ్చయం తో ఉన్నారని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాము కలిసి పని చేద్దామని నేతలు మాట్లాడుకున్నారు. కాగా సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావ్ నేత్రుత్వంలో సీతా రామయ్య తదితరులు శనివారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను కలిసి పలు సమస్యల మీద చర్చించారు.





*బఫర్ జోన్ లో భవన నిర్మాణాలు ఏదేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవలసిన అధికారులు నాయకులు చేతులు దులుపుకుంటున్నారు. బఫర్ జోన్ లో ఇలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆక్రమణదారులు బేకాతర్ చేస్తున్నారు. ఫిర్యాదులు వచ్చిన సమయంలో అధికారులు బఫర్ జోన్ పరిధిలో సర్వేలు చేపట్టడం తర్వాత చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.*

-రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 8 (జనంసాక్షి)

# బఫర్ జోన్లో భవన నిర్మాణాలు

- ఏళ్లు గడిచిన చర్యలు శూన్యం
- నాయకుల ఒత్తిళ్లు... మాములుగా వ్యవహరిస్తున్న అధికారులు

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ పట్టణంలోని బఫర్ జోన్ ప్రాంతమైన మూలవాగును ఆనుకొని కొంతమంది అక్రమ ఇళ్ల కట్టడాలను చేపట్టారు. మూలవాగు బ్రిడ్జి నుండి ఎల్ఐసి ఆఫీస్ వరకు సుమారు 30 ఇళ్లకు పైగా మూలవాగును ఆనుకొని ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయి. వేములవాడ మున్సిపల్గా అప్గ్రేడ్ కాకముందు గ్రామపంచాయతీ, నగర పంచాయతీగా ఉన్న క్రమంలో అప్పటి అధికారులు కొంతమంది ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వగా మరి కొంతమంది అధికారులను, పాలకవర్గాన్ని మచ్చిక చేసుకుని అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మూలవాగు వరద ఉధృతి వచ్చే క్రమంలో ఇండ్లకు ఇబ్బందులు ఏర్పడతాయని మూలవాగు చివరి నుండి తొమ్మిది మీటర్ల వరకు బఫర్ జోన్ గా ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ చేశారు .మున్సిపల్ శాఖ అధికారులు 2022 లో 31 ఇళ్ళు బఫర్ జోన్ పరిధిలో ఉండడంతో నోటీసులు జారీ చేశారు. కొంతమంది ఇంటి యజమానులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకొని వచ్చారు. అధికారులు నోటీస్ ఇచ్చినప్పటికీ ఇంటి యజమాలు స్పందించక పోవడంతో మున్సిపల్ అధికారులు వాటిని కూల్చివేసేందుకు పోలీసు బందోబస్తుతో పాక్షికంగా కొన్ని ఇండ్ల గోడలను కూల్చివేశారు. ఈ క్రమంలో ఇండ్ల యజమానులు ఆందోళనకు దిగడంతో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇండ్ల యజమానులకు మద్దతుగా నిలిచారు. అప్పటి ఎమ్మెల్యే రమేష్ బాబు ఇంటి నిర్మాణం బఫర్ జోన్ లోనే ఉందని దాన్ని ముందుగా తొలగించిన అనంతరం ఇతరుల ఇళ్ళను కూల్చివేయాలన్నారు. దీనితో అప్పటి అధికారులు వెనుకంజ వేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఇరిగేషన్,మున్సిపల్ అధికారులు బఫర్ జోన్ లో ప్రాంతంలో నిర్మించిన ఇండ్లపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

### కోర్టులో కేసు ఉండడంతో చర్యలు చేపట్టలేకపోతున్నాం



బ్రిడ్జి నుండి ఎల్ఐసి ఆఫీస్ వరకు మూలవాగును ఆనుకొని ఉన్న 31 ఇళ్లకు అప్పటి అధికారులు నోటీసులు ఇచ్చారు. కొంతమంది ఇంటి యజమానులు కోర్టుకు వెళ్లడంతో కోర్టు నుండి ఎలాంటి తీర్పు ఉత్తర్వులు రాకపోవడంతో మేము వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టలేక పోతున్నామన్నారు.

– మున్సిపల్ కమిషనర్ అన్వేష్

## కార్పొరేటర్ భర్త వద్ద లంచం అడిగే స్థాయికి

# దిగజారిన మేయర్ సునీల్ రావు




- 1000 కోట్లు స్మార్ట్ సిటీ నిధులు తెచ్చిన బోయిన్ పల్లి వినోద్ కుమార్ కు వెన్నుపోటు పొడిచిన మేయర్ సునీల్ రావు
- మేయర్ సునీల్ రావు చేసిన అవినీతి వలన డిపాజిట్ కోల్పోయిన వినోద్ కుమార్
- మేయర్ పదవికి సునీల్ రావు వెంటనే రాజీనామా చేయాలి
- ప్రెస్ మీట్ లో 49వ డివిజన్ కార్పొరేట్ కమల్జిత్ కౌర్ భర్త సోహన్ సింగ్

కరీంనగర్ బ్యూరో, జూన్ 08 (జనంసాక్షి) : ఒక మేయర్ గా 60 డివిజన్లలో ప్రచారం చేయవలసి ఉండగా మేయర్ ప్రచారం చేయక తన డివిజన్కే పరిమితమై తన డివిజన్లో కూడా మెజార్టీ తెచ్చుకోలేకపోయిన మేయర్ సునీల్ రావు అని 49వ డివిజన్ కార్పొరేటర్ కమల్జిత్ కౌర్ భర్త సోహాన్ సింగ్ కరీంనగర్ ప్రెస్ భవన్ లో తెలిపారు. సోహాన్ సింగ్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ... 60 డివిజన్లో ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కనీసం 19 వేల ఓట్లు రానందుకు మేయర్ సునీల్ రావు చేసిన అవినీతి వలన డిపాజిట్ కోల్పోయినారని, ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో పార్టీ మారని కార్పొరేటర్లు, ఎంపీ ఎలక్షన్లో పార్టీ మారారన్నారు. పార్టీ మారిన కార్పొరేటర్లకు కనీసం ఆపే ప్రయత్నం కూడా చేయలేని అసమర్థ మేయర్ సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరానికి మేయర్ సునీల్ రావు హయాంలో 3000 కోట్ల పనులు జరిగినాయి కానీ ఆయన చేసిన అవినీతి వలన కరీంనగర్లో ఎంపీ ఎలక్షన్ లో వినోద్ కుమార్ డిపాజిట్ కోల్పోవడం జరిగినదన్నారు. మేయర్ సునీల్ రావు ఒత్తిడి వలన అవినీతి చేసి జైలు పాలైన మున్సిపల్ అధికారులు. బోయినపల్లి వినోద్ ఓటమికి కారణమైన మేయర్ సునీల్ రావు నైతిక బాధ్యత వహిస్తూ మేయర్ పదవికి వెంటనే రాజీనామా చేయాలన్నారు. గత పాలకవర్గంలో ఆమోదం పొందిన వర్కర్ ఆర్డర్ ద్వారా ఎల్ఆర్ఎస్ నిధులతో వేసిన సిసి రోడ్డు వర్క్ కంప్లీటైన ఎంబిబుక్ లో రికార్డయిన వర్క్ ను బిల్లు ఇవ్వకుండా లంచం అడిగారని లంచం ఇవ్వనందుకు ఎల్ఆర్ఎస్ నిధులను గత కౌన్సిల్ ఆమోదం పొందిన వర్క్ ను మళ్లీ కౌన్సిల్ లో పెట్టి రద్దు చేసారని ఈలా ప్రతి మున్సిపల్ పనిలో మేయర్ లంచం తీసుకున్నారని తెలిపారు. నెలకు ఒక్క సారి నిర్వహించాల్సిన నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం అసమ్మతి భయానికి ఆరు నెలలు అయినా పెట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎటువంటి జీవో జారీ చేయకముందే ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రింట్ మీడియాకు సమావేశం మందిరంలోనికి రానివ్వకుండా చేయడం ఎంతవరకు సమంజసం అని నగర సేవకుడు, 49వ డివిజన్ కార్పొరేటర్ - కరీంనగర్ కమల్జిత్ కౌర్ భర్త సోహన్ సింగ్ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09 జూన్ 2024

## బిర్సా ముండా విప్లవ పోరాటం
# ఒక చారిత్రక దృక్పథం



భూమి, అడవి, నీటి హక్కుల కోసం ఒక ధీరుడు. కొండల నాడుల్లో, కన్నీటి దారులలో, దుర్గ ముండా పుట్టాడు. బానిస బతుకులకు, బాధలకు చిహ్నంగా, బైరాగం ఎగరవేశాడు. జమీందారుల దారుణాలు, గిరిజన జీవితాలకు, గొలుసులు బిగించినప్పుడు, బిర్సా ముండా గర్జించాడు. బాణం ధరించి, బాధితులకు ధైర్యం నూరిపోశాడు. జాతి గౌరవం కోసం పోరాడిన వీరుడు. బ్రిటిష్ దాష్టికాలకు ధైర్యంగా ఎదురు నిలిచిన ధీరుడు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో గిరిజన జాతి ఖ్యాతిని చాటిన విప్లవ వీరుడు.బిర్సా ముండా, 19వ శతాబ్దపు చివరిలో, బ్రిటిష్ వలస పాలనలో అణచివేయబడిన భారతీయ గిరిజన ప్రజలకు ధైర్యవంతుడైన నాయకుడిగా ఎదిగారు. బ్రిటీష్ వారి భూస్వామ్య వ్యవస్థ, మతమార్పిడుల బెదిరింపులకు వ్యతిరేకంగా, అడవులపై తమ హక్కులను కాపాడుకోవడానికి కుండా తెగల తిరుగుబాటుకి బిర్సా ముండా నాయకత్వం వహించారు. ఈ పోరాటం భారత స్వతంత్ర సమరంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ముఖ్యంగా ఆదివాసి హక్కుల కోసం పోరాటానికి ఒక ప్రేరణగా నిలిచింది. 1875లో జన్మించిన బిర్సా, చిన్నతనంలోనే తన ప్రజల బాధలను గమనించారు. భూమి, అడవి, నీటిపై వారి హక్కులను బ్రిటిష్ ప్రభుత్వం, జమీందారులు హరించడం చూసి ఆయన చాలా బాధపడ్డారు. మత ప్రచారంతో ప్రారంభమైన పోరాటం.1890లలో, బిర్సా ఉందా తన సమాజంలోని ప్రజలను ఏకతాకి పై నడిపించటం ప్రారంభించాడు. ఒక మత ప్రచారకుడిగా మారారు. 'బిర్సా ముండా మతం' అని పిలువబడే ఒక కొత్త మతాన్ని స్థాపించారు. ఈ మతం సామాజిక సమానత, న్యాయం, స్వాతంత్ర్యం యొక్క సందేశాలను బోధించింది. గిరిజనుల భూమి హక్కులు అడవులపై హక్కులు మత స్వేచ్ఛ కోసం పోరాటానికి ఒక ఉద్యమాన్ని నడిపించాడు. 1895లో, బిర్సా ఉద్యమంగా పిలవబడే ఒక భారీ తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. ఈ తిరుగుబాటు బ్రిటీష్ వారికి గణనీయమైన సవాల్గా నిలిచింది. తన పోరాటాన్ని మరింత తీవ్రతరం చేశారు. 'ఉల్గులాన్' అనే సాయుధ తిరుగుబాటును ప్రారంభించారు. ఈ తిరుగుబాటు బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టి దెబ్బతీసింది. అయితే, బిర్సాను బ్రిటిష్ సైనికులు అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన స్వాతంత్ర సమరయో ధులలో ఒకరిగా గుర్తించబడ్డాడు. బిర్సా ముండా జార?ండ్ రాష్ట్రంలో ఒక ప్రముఖ చిహ్నంగా నిలిచాడు. ఆదివాసి హక్కుల కోసం పోరాటానికి ఒక నిరంతర ప్రేరణగా నిలిచాడు. అతని ధైర్యం, న్యాయం కోసం, పోరాటం అనగారిన వర్గాలకు స్ఫూర్తినిచ్చాయి. "బిర్సా ముండా"అనే పేరు భారత దేశంలోని అనేక ప్రదేశాలకు, సంస్థలకు, పేరుగా నిలిచింది.

జైలులో ఉన్నప్పుడు కూడా బిర్సా తన పోరాట స్ఫూర్తిని కోల్పోలేదు. 1900లో, కేవలం 26 సంవత్సరాల వయస్సులో, జైలులోనే ఆయన మరణించారు. బిర్సా ముండా మరణం తర్వాత, ఆయన పోరాటం ఒక స్ఫూర్తిగా మారింది. భారతదేశంలోని అనేక గిరిజన ఉద్యమాలకు ఆయన మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన ఒక గొప్ప నాయకుడు, సంఘ సంస్కర్త, మత ప్రచారకుడు.భూమి, అడవి, నీటి హక్కుల కోసం గిరిజన ప్రజల పోరాటానికి నాయకత్వం వహించారు.'బిర్సా ముండా మతం'ను స్థాపించి, సామాజిక సమానత, న్యాయం, స్వాతంత్ర్యం యొక్క సందేశాలను బోధించారు.'ఉల్గులాన్' అనే సాయుధ తిరుగుబాటు ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టి దెబ్బతీశారు.భారతదేశంలోని గిరిజన ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచారు.బిర్సా ముండా ఒక నిజమైన దేశభక్తుడు, ధైర్యవంతుడైన నాయకుడు. ఆయన జీవితం, పోరాటం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా మించిపోయింది. ఈ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది.

(జూన్ 9 బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా)



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# రామయ్యా చిరస్మరణీయుడు!

*చాలా మంది సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ లు ఈనాడు తోనే తన క్యారియర్ ప్రారంభిన వారు ఉన్నారు.కంట్రీ బ్యూటర్ మొదలు ఎడిటర్ దాకా ఇక్కడి నుంచే ఎదిగిన దాఖలాలు ఉన్నాయి. ఈనాడు నుంచే ఈ రంగం లో ఎదిగిన ఎందరో ఈ బాట నుంచి నడుస్తూ వచ్చారు.పత్రికా రంగం లో దిగ్గజం, ఎంతో మందికి ఆదర్శం గా నిలిచిన రామయ్య అలియాస్ రామోజీ రావ్ సేవలు చిరస్మరణీయం! తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభం అయి సౌత్ ఇండియా, ఢిల్లీ దాకా విస్తరించిన 'ఈనాడు' అధిపతి ఇక భౌతికంగా కనబడుకున్నా, అందరి జ్ఞాపకాల్లో ఉంటారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. అక్కలు రాజ్యలక్ష్మి, రంగనాయకమ్మ తర్వాత ఆయన జన్మించారు. కుటుంబ సభ్యులు రామోజీకి.. తాతయ్య రామయ్య పేరు పెట్టారు. బడిలో మాస్టారుకు తన పేరు రామోజీరావు అని చెప్పి.. తన పేరును తనే పెట్టుకున్నారు. చిన్నప్పటి నుంచే విలక్షణ, సృజనాత్మకత ఉన్న వ్యక్తి ఆయన. ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారు. 1974 ఆగస్టు 10న విశాఖ సాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మానసపుత్రికగా ఈనాడు మారింది. ఈనాడుతో పాటు కీలకమైలురాయిగా 'సితార' సినీ పత్రిక నిలిచింది.*



బహుముఖ ప్రజ్ఞ.. కఠోర సాధన.. ఇవే రామోజీ అస్త్రాలు. నలుగురు నడిచిన బాట కాదు.. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం. లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడు. రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని చంద్రబాబు కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి... ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజహితం కోసం రామోజీరావు పనిచేశారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరమని, ఆయన ఇక లేరు అనే విషయాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని అభిమానులు వ్యాఖ్యానించారు.

మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు.. చైతన్యదీప్తుల్లాంటి చిత్రరాజాలను సృజించారు. అద్భుత ఫిల్మ్ సిటీని సృష్టించారు. తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆఖరి క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన యోధుడు, ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ చెరుకూరి రామోజీరావు (88) కన్నుమూశారు. ఈ నెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో హైదరాబాద్లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్ సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించనున్నారు.

చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని.. కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని.. ఆయన మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటని చంద్రబాబు అన్నారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని పేర్కొన్నారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని చంద్రబాబు కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతీ ఒక్కరికీఆదర్శం గా పేర్కొనవచ్చు!రామోజీరావ్ పత్రికారంగం లో తనదైన శైలి లో, తన ముద్రను వదిలి వెళ్లారు. జర్నలిజంలో నూతన ఒరవడిని ఆయన సృష్టించారు. ఎక్కడ కూడ ఆయన రాజీ పడలేదు. మాజీ సీఎం దివంగత ఎన్టిఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి రాష్ట్రం అంతా తిరుగుతున్నపుడు, రోడ్డు పక్కన ఆయన బ్రష్ చేసే వార్త మొదలు స్నానం చేసే, అన్నం తినే, జనాన్ని కలిసే ఫోటోలకు సైతం భారీ ప్రచారం ఇచ్చి, ఆయన అధికారంలోకి వచ్చే విధంగా చేశారు, అంటారు.రామోజీరావ్ వ్యక్తి కన్నా ఎక్కువ ఒక శక్తి అని పేర్కొనక తప్పదు! ఈనాడులో నేనుకూడా విలేఖరిగా కొంతకాలం పనిచేసాను. అందులో క్రమశిక్షణ, పద్ధతులు, నిభందనలు అన్నీ రామోజీ రూపొందించినవే అంటారు. రామోజీరావ్ చిట్ ఫండ్స్, మొదలు పచ్చళ్ళు అమ్మే బిసినెస్ చేసారు. ఎన్నో సినిమాలు, టీవీ సీరియల్స్, టీవీ కార్యక్రమాలు తమ ఉషోదయ తదితర బ్యానర్ల ద్వారా పరిచయం చేశారు. రామోజీ ఫిలిమ్స్ అధినేత కూడ ఆయనే! రామోజీ ఫిల్మ్ సిటీ ఆయన కళల, కళల సామ్రాజ్యం!ఏ మేరా ఝుహాన్! మేరా ఆస్మా! అనే లెవల్ రామోజీ జీవితం! ఆయన ఒక గ్రంథం! ఒక జ్ఞాపకం! రామోజీ అమర్ రహే!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

# సమయం సద్వినియోగం చేసుకోవాలి

ప్రపంచంలో ఎవరికైనా ఉండేది ఇరవై నాలుగు గంటలే. సమయాన్ని సద్వినియోగం చేసుకున్నా, దుర్వినియోగం చేసినా, ఎవరు ఎలా వినియోగించుకున్నా, సాధకుల వినియోగం వేరుగా ఉంటుంది. ఉండాలి. పెద్ద పనులకు, ప్రధానమైన పనులకు, గొప్ప పనులకు సమయం ఎక్కువ కావాల్సి ఉంటుంది. అలా అని, ఉన్న ఇరవై నాలుగు గంటల్ని ఎవరూ నలభై ఎనిమిది గంటలు చేయలేరు. ఇరవై నాలుగు గంటల్లోనే 48 గంటల పనినీ పూర్తిచేసుకునే వీలు కల్పించుకోవాలి. చేయగల నైపుణ్యాన్ని పెంచుకోవాలి.సాధన రెండు రకాలుగా చేసుకోవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ పని సాధించుకునే ప్రయత్నం ఒకటి. ఉన్న సమయాన్ని క్షణం వృథా చేయకుండా పూర్తిగా వినియోగించుకోవడం మరొకటి. ఆధునిక కాలంలో రోజునంతా సాధనకు వినియోగించుకునే అవకాశమే లేదు... ఎవరైనా కేవలం సాధనకే అంకితమై, దాని కోసమే జీవిస్తే తప్ప! ఏ హిమాలయ ప్రాంత గుహల్లోనో, కీకారణ్యం మధ్యలోనో తప్ప అందుకు అవకాశం లేదు. మరి సాధారణ మానవుడు, అందునా సంసార సాగరంలో చిక్కి ఉక్కిరిబిక్కిరవుతున్న వ్యక్తి ఏం చేయాలి.భగవత్ స్పృహ అనే మాధుర్యాన్ని ఆస్వాదించే సాధకుడికి, అదే సమయంలో జ్ఞానసాధన ఎంత్కైనా అవసరం. అందుకు అవకాశాల కోసం అతడు అన్వేషించాలి. ధ్యానం, జపతపాలు, నోములు వ్రతాలు, యజ్ఞయాగాది క్రతువులు...అధిక సమయాన్ని ఆశించే సాధన ప్రక్రియలు. వాటిని చేయనివారికి, వాటి కోసం సమయం కేటాయించలేనివారికి- ముక్తి అందని ద్రాక్షేనా? కాదు.భగవత్ సమయ సాధనకు, ఇతరత్రా సమయ సాధనకు సంబంధమే లేదు. కొన్ని ప్రత్యేకమైన పనులకు కేటాయించాల్సింది కేవలం కొద్దిపాటి సమయాన్ని కాదుబీ వీలైనంత ఎక్కువగానే కేటాయించాలని పెద్దలు చెబుతారు. సమయాన్ని ఎంత అమూల్యంగా, అమృతతుల్యంగా ఉపయోగిస్తున్నాం అన్నదే ప్రధానం. ప్రతి క్షణాన్నీ ఒడిసి పట్టుకోవాలి. చకోర పక్షిలా వేచి చూడాలి. ఆ పక్షి ఆకాశం నుంచి జాలువారే ప్రతి వర్ష బిందువునూ నోరు తెరచి గ్రోలేందుకు సిద్ధంగా ఉంటుంది. సాధకుడూ అదేవిధంగా క్షణాల్ని ఆస్వాదించాలి. కాలాన్ని సాధనకు ఉపకరణంగా రూపుదిద్దాలి. సంపూర్ణ వినియోగానికి ఆతృత చూపాలి. అప్పుడు క్షణమైనా వృథా అయ్యే ప్రసక్తే తలెత్తదు. సంపూర్ణ సాధన సమయాన్ని అతడు పొందినట్లవుతుంది.

భగవత్ సాధన సమయానికి, అదే సమయంలో గృహస్థు లేదా మరెవరైనా చేసే వేరే పనికి సంబంధం లేదు. సాధకుడు ఏ పని చేస్తున్నా అతడి మనోబంధం, సంబంధం పరమాత్మతోనే! పారమార్థిక కార్యాల్ని అతడు ఓ యతిగా నిర్వహించగలిగితే, జీవితంలోని ప్రతి క్షణమూ సాధన కాలంగానే మారుతుంది.

ఎంత కార్యనిమగ్నుడ్కైన ఉద్యోగి అయినా, అక్కడ తన బాధ్యత ముగించి ఇంటికి వచ్చి కుటుంబంతో గడిపే కొంత సమయమే...అతడి నిజమైన జీవితం. జీవితంలో సాధనా అంతే! జీవితంలో సాధన ఒక భాగం కాదు. సాధనలో జీవితమే ఒక భాగం. సాధనే మనిషి సొంత జీవితం. మధ్యలో వచ్చిపోయే వ్యవహారాలు తనకు చీకాకు కలిగించకుండా అతడు చూసుకోవాలి. వాటిని వీలైనంతగా కుదించుకోవాలి. కాలంలో 'సాధన కాలం' అని వేరుగా ఏదీ ఉండదు. ఉన్న సమయాన్ని మలచుకునే విధానమే అన్నింటికంటే మిన్న.జీవితం ఓ ఉద్యానవనం. అందులోని ఫలాల రుచిని మనిషి తన జీవితకాలంలో ఆస్వాదించాలే తప్ప, ఆ ఫలాలు ఎన్ని ఉన్నాయా అని పనిగట్టుకొని లెక్కపెట్టుకోవడం... ఉన్న సమయాన్ని కోల్పోవడమే! సమయాన్ని సద్వినియోగం చేసుకుంటేనే, ఇరవై నాలుగు గంటల్లో నలభై ఎనిమిది గంటల పనుల్ని పూర్తిచేసుకోగలం. 'కాలం సంపూర్ణ వినియోగం' అంటే అదేసమయం ను సద్వినియోగం చేసుకున్న వారే విజేతలు అవుతారు.కావున సమయ పాలన జీవితం లో అందిరికీ ముఖ్యమే.

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాలపల్లి**
**9848445134**

# సంకీర్ణ ప్రభుత్వానికి కేబినెట్ కూర్పు సవాలే...!



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలా కాలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏకచక్రాధిపత్యంగా ఎన్నికల్లో విజయం సాధించి, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ వంటి వారు ప్రధాన మంత్రులుగా పనిచేసిన కాలంలో వారికి నచ్చిన ముఖ్యంగా వారి పార్టీ వారికి, సామర్థ్యం కలిగిన వారికి మంత్రి పదవులు, శాఖలు ఇచ్చేవారు. అయితే, 1975లో ఇందిరాగాంధీ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించిన తర్వాత, మనదేశంలో రాజకీయ చిత్రపటం మారిపోయింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించినాయి. దీంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతీయ కాంగ్రెస్ పార్టీ తన ప్రాబల్యాన్ని కోల్పోయింది. ఇందిరాగాంధీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తీరును చూసి, ఆ రోజుల్లో ఆ పార్టీని వీడి చాలా మంది కొత్త పార్టీలు స్థాపించడం, లేదా అప్పటికే ఉన్న ఇతర పార్టీల్లో చేరడం జరిగింది. ఇక 1990 తరువాత దేశవ్యాప్తంగా అనేక " ప్రాంతీయ పార్టీలు" ఏర్పడినాయి. వారి వారి రాష్ట్రాల్లోనే కాకుండా, కేంద్ర రాజకీయాలలో, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

పి.వి. నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, మన్ మోహన్ సింగ్ వంటి వారు సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వాలు నడిపిన తీరు మనం అందరం చూసాం. అయితే, 2014 నుంచి కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ నేడు వరకూ యన్.డి.ఏ పేరుతో ప్రభుత్వం నడిపినా, తన పార్టీకే మెజారిటీ ఉన్న ద్రుష్ట్యా గత పది సంవత్సరాలు రెండు దఫాలుగా తాను అనుకున్న నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేసుకుని ముందుకు వెళ్ళడం జరిగింది. అయితే, నేడు నరేంద్ర మోడీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తరుణంలో చాలా చాకచక్యంగా కేబినెట్ కూర్పు చేసుకుని ముందుకు సాగాలి. రకరకాల ప్రాంతీయ పార్టీలు వారి వారి ఆకాంక్షలను తీర్చే విధంగా కేబినెట్ కూర్పు చేసుకోవాలి. ప్రాంతీయ ప్రాధాన్యత, సామర్థ్యం, కుల, మత,లింగ సమతుల్యత పాటిస్తూ వివిధ శాఖలు కేటాయింపు చేయవలసి ఉంటుంది. సీనియర్లుతో పాటు, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరికి ఏ శాఖ ఇవ్వాలి, ఏ స్థాయి ఇవ్వాలి వంటివి ఆలోచన చేయాలి.ఏ ప్రాంతీయ పార్టీకైనా అసంతృప్తి కలిగితే, ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉంది. గతంలో వాజపేయి ప్రభుత్వాన్ని మనం అందరం చూసాం... చాలా చాకచక్యంగా వ్యవహరించి వచ్చే ఐదు సంవత్సరాలు చక్కటి పాలన అందించాలి. ఒకసారి మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి. పార్లమెంట్ లో తన సామర్థ్యాన్ని ప్రదర్శించాలి. తన శాఖ నిర్వహణలో పారదర్శకంగా పనిచేయాలి. మంచి ఫలితాలు సాధించాలి. తన నైపుణ్యాలు, తన శాఖపై పట్టు సాధిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలి. ప్రస్తుతం మారుతున్న కాలంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా, ఎటువంటి వివక్షతలు లేకుండా పాలన అందించాలి. ప్రతిపక్ష పార్టీలు అడిగే ప్రశ్నలకు చక్కటి సమాధానాలు చెప్పే విధంగా ఉండాలి. అందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ ఉండాలి. సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధానమంత్రి పాత్ర కీలకం. చాలా చక్కటి సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడ తగ్గాలో...ఎక్కడ నెగ్గాలో తెలుసుకుని ముందుకు సాగాలి. మంత్రులు పని విధానం బట్టే ప్రభుత్వానికి కితాబు ఉంటుంది. దేశాభివృద్ధి ఉంటుంది. పేరుకు మాత్రమే మినిస్టర్ గా కాకుండా, తమ తమ ప్రతిభను మెరుగుపరచుకుంటూ, రాష్ట్ర, దేశ అభివృద్ధికి తమ శాఖల పని విధానం ద్వారా ప్రతీ మంత్రివర్యులు పనిచేయాలని ఆశిద్దాం.



**ఐ.ప్రసాదరావు**
**6305682733**

## శాలాకిలహరి

వాడు కర్మజీవి
కర్తకు క్రియకు
అనుసందానమైన వాడు
తను తనజీవన జీవితంలో
ముడిపడ్డ బతుకు పెట్టె
ఉదయ శోభతో కళామందిరానికి...
ఎలా మొదులైయిందో
ఎలా మార్పు చెందిదో
తనపనిముట్లై ప్రమాణాలు
ఆకురాల్చిన చెట్టు లోని అందం
గుబురు పొదల అందం
సింహపు జూలు లోని సొగసు
చేపమీసాల సోయగం
అన్ని తనచేతలో
కేశాలంకరణ క్రియలో తరిస్తాయి
అతడు కళాశిల్పి...
అతని బతుకులో నవ్వులు చిందవు
ఎదుటి వాడిని నవ్వుల్లో ముంచుతాడు
మాటల మత్తు లో తేలి పోవ చేస్తాడు
కథల తో కళకు వన్నెలద్దు తాడు
మునివేళ్లు తలకు తాకితే వాడి వేడి మాయం
వాడి ఛురకత్తి వ్రణాలకు మిత్తి
పాతకాలపు సర్జన్ అతడే...
అతడు ఈనాటి సామాన్య కేశఖండన తపస్వి
అతడు ఈనాటి వృత్తి కౌశల్య కల్పకుడు
అతడు వృత్తిని నమ్ముకుని బతికే కల్పి
నాగరికతకు వృత్తి చారిత్రక నిదర్శనం
భారతీయ జీవనం లో ఓ భాగం
ఆ వృత్తికి ఇవ్వాలి ఆర్థిక శక్తి
ఆ జీవికి ఇవ్వాలి జీవన భుక్తి

**రేడియమ్**
**9291527757**

# మౌనమేల మిత్రమా?

మిత్రమా....ఓ మిత్రమా....
ఇంత మౌనమేలనీకు ?
నిన్నునీవె మోసగించుకు
సాగిపోవుదు భావ్యమేల ?
సకల సౌఖ్యం ఇచ్చువారిని
విస్మరించుట ఏలనోయి ?
పాలవారిని పని వారిని,
పేపరేసే పోరగాడిని,
గొప్ప గొప్ప చదువు చదివి
బతకలేక బతుకులేక,
ఈ కామర్స్ సరుకులన్నీ
సంచులల్లో నింపుకోని
పటపటమని సప్పుడచ్చే
డొక్కు బైక్ లేసుకోని,
ఆకలనక దూపనక,
ఎండనక వాననక
గల్లీ గల్లీ తిరుగుకుంటూ
ఇల్లు ఇల్లు సరుకులిచ్చే,
మాసిపోయిన బట్టలల్లో
ముసిముసిగా నవ్వేటోల్ల
జీతమెంత బత్తెమెంత ?
ఆలకింపగలేవెందుకు?
నిద్రలేచి లేవగానే
అవురావురని ఆర్డరిస్తే
పిజ్జాలు, బర్గర్లు,
చికెన్ లెగ్ పీసులన్నీ,
అర్దరివ్వగవాలిపోయే,
ఆన్ లైన్ డెలివరోళ్ల ఆకలెట్ల
తీరునోయి?
సాలి సాలని జీతాలకు
కాలుకాలిన పిల్లిలాగా
కడుపు కాలగ తిరిగేటోళ్ల
అలమటించే రోజుపోయి
ఆయుధమెత్తే రోజురాధా?
కారుచౌకగ దోచుకున్న
నిరుద్యోగుల శ్రమతోటి,
స్విగ్గి,కే యఫ్ సి, జూమాటో
కోట్ల కోట్లకు ఎదిగిపోగా -
నింగి కెగషిన నిరుద్యోగం
నినదించేరోజు వచ్చును
చూడ ఓయి !

**-వసంత**

# విశ్వ రహస్యాల అన్వేషణలో భారత్ వుండాలి



భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మూడవ సారి రోదసి ప్రయాణం చేయడం స్ఫూర్తిదాయకమైన విషయం. కానీ మన దేశ పౌరసత్వం మాత్రమే కలిగిన మన భారతీయులు రోదసియానం చేసేలా మన ప్రభుత్వాలు ఉన్నత చదువులు చదివిన వారిని, శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు బోధించాలి.ముఖ్యంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టు లను కేవలం మార్కుల పరంగా ఐఐటీ,నీట్, అంటూ యాంత్రిక పద్దతిలో బోధించకుండా విశ్వరహాస్యాలపై ఆసక్తి పెరిగేలా, నక్షత్రాలు,గ్రహాలపై అన్వేషణ సామర్థ్యాన్ని పెంచేలా, పరిశోధనలు మరియు ప్రయోగాలు చేసేలా శాస్త్రవేత్తల జీవిత కథలతో స్ఫూర్తిని నింపాలి.మన దేశంలో కూడా నేడు అంతరిక్ష ప్రయోగాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ సఫలీకృతం అవుతున్న మహిళా శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థినిలు భవిష్యత్ లో కల్పనా చావ్లా మాదిరిగా అంతరిక్ష శాస్త్రవేత్తలు గా ఎదగాలి.ఈ శతాబ్దంను స్పేస్ సైన్స్ శాసిస్తుంది.ఆస్ట్రానమీ మరియు ఆస్ట్రో ఫిజిక్స్ వంటి సబ్జెక్ట్ లపై యావత్ ప్రపంచం ఆసక్తి తో చూస్తుంది.ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతోఈ విశ్వం పుట్టుక మరియు మానవ ఉనికికి సంబంధించిన భవిష్యత్ వంటి ప్రశ్నల అన్వేషణలో నేటి యువతరం పెద్ద పెద్ద ఆశయాలతో , దార్శనికత తో విభిన్నంగా ఆలోచించాలి.



**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**నాగర్ కర్నూల్**

# ఓటమి నేర్పిన పాఠం

**పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదు అన్నట్టు.. గెలిచిన ప్రతి ఒక్కరు ఏదో రోజు ఓటమెరుగక తప్పదు. ఓడిన ప్రతి ఒక్కరు ఏదో ఒకరోజు గెలుస్తారు. అందుకే అన్నారు మహానుభావులు గెలుపు ఎప్పుడు ఓటమికి దారితీస్తుందని.. ఓటమి ఎప్పుడూ విజయానికి దారితీస్తుందని. ఎందరో రాజకీయ మేరునగ ధీరులు గెలుపు ఓటమిని చవిచూసిన వారే.. గెలిచిన ప్రతివాడిని భుజాలపై ఎత్తుకొని జేజేలు కొట్టే వారే ఎక్కువ. అంతేతప్ప ఓటమిని అర్థం చేసుకుని ఓడిన వారిని ఓదార్చే వారు ఉండరు..**

"ఎంతటి సింహానికైనా ఏవో ఊహల భాధలు" అన్నట్లు ఎంతటి అగ్రనాయకుల కైనా ఓటమి భయం తప్పదు.

పదవి ఉంటే అందరూ నీ వెంటే ఉంటారు. పదవి కోల్పోయిన మరుక్షణమే నీ వెంట ఎవరు రారు.. లక్షల కోట్ల రూపాయలున్న లక్ష్యాన్ని చేరలేదనే భాద ఓటమెరిగిన వారికే తెలుస్తుంది. ఓటమి ప్రతివాడికి పెద్ద గుణపాఠం నేర్పుతుంది. ఆ ఓటమే విజయానికి నాంది పలుకుతుంది.

ఓటమి ద్వారా వచ్చే విజయం ఓ అద్భుతమైనది. అదే ఓటమి నేర్పే పాఠం. ఓటమి దెబ్బ బలంగా తగిలిన ప్రతి మనిషి పడిపోకుండా నిలబడి ఆ పాఠాన్ని చదవాలి. ఓటమి నేర్పిన పాఠం సరిగ్గా చదవగలిగితే భవిష్యత్తులో విజయం తప్పక అందుతుంది. ఓడిపోవడం తప్పు కాదు కానీ, ఆ ఓటమి నుంచి మళ్లీ ప్రయత్నించినప్పుడు ఎందుకు ఓడిపోయాం, ఏం చేయాలి, ఏం చేయకూడదు అని పరిశీలించకపోవడం తప్పు. జీవితంలో అపజయం నేర్పిన పాఠం మరొకటి లేదు. ఆ ఓటమి గురించి పదే పదే ఆందోళన చెందడం వ్యర్థం.



**కోట దామోదర్**
**93914 80475**

# భరోసా సొసైటీ భవన నిర్మాణానికి వియాట్రిస్ సంస్థ కోటిన్నర విరాళం

**హైదరాబాద్ జూన్ 8 (జనం సాక్షి):**
తెలంగాణ డీజీపీ రవి గుప్త, వియాట్రిస్ సంస్థ భారత సిఎస్ఆర్ ఇన్చార్జి మిచల్ డోమినికా, ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డిజిపి శిఖా గోయల్‌ల సమక్షంలో భరోసా సొసైటీ మౌలిక సదుపాయాల పరిధిని విస్తరించేందుకు అధికారిక ఒప్పందంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డిజిపి శిఖా గోయెల్ మాట్లాడుతూ.. మహిళలకు సురక్షితమైన సౌకర్యాన్ని ప్రోత్సహించాలనే మా నిబద్ధతలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరోసా సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ భవనానికి నిర్మాణం చేయాలని సంకల్పించామన్నారు. భరోసా సొసైటీ భవన నిర్మాణానికి వియాట్రిస్ సంస్థ కోటిన్నర విరాళం అందజేశారు. హైదరాబాద్‌లో భరోసా కేంద్రంతో ప్రారంభించి భరోసా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని దీని కోసం భవన నిర్మాణం చేయాల్సి ఉందని అన్నారు. భరోసా సొసైటీ తెలంగాణలో మహిళలు, పిల్లల రక్షణ మరియు సాధికారత లక్ష్యంగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్, తెలంగాణ స్టేట్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరోసా సొసైటీ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న 26 భరోసా కేంద్రాలు మరియు 27 సి డి ఈ డబ్ల్యు (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లతో సహా అనేక కీలకమైన కార్యక్రమాలను సమన్వయం చేస్తుందన్నారు. ఈ కేంద్రాలు పోలీసు సహాయం, వైద్య సంరక్షణ, న్యాయ సహాయం మరియు మానసిక కౌన్సెలింగ్ వంటి సమగ్ర సహాయ సేవలను అందిస్తాయన్నారు. హింస ,బాధితుల రక్షణ మరియు పునరావాసానికి సమగ్ర విధానాన్ని నిర్ధారిస్తాయన్నారు. భరోసా ద్వారా నిర్వహించబడుతున్న కార్యక్రమాలు బహుముఖమైనవని, మహిళలు, పిల్లల భద్రత మరియు వారి సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలను ప్రస్తావిస్తూ..వియాట్రిస్ భరోసా ప్రాజెక్ట్ కోసం 2.5 కోట్ల రూపాయల కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద నిధులను కేటాయించిందని, మొదటి దశలో 1.5 కోట్ల చెక్కును అందచేశారని ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డిజిపి శిఖా గోయెల్, వియాట్రిస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.






## దూలపల్లి తుమారు చెరువులో చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు

**కుత్బుల్లాపూర్ జూన్ 8 (జనం సాక్షి)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో తుమార్ చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం అధికారులు కూల్చివేతలు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమంత రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి లు నిర్మాణాలు జరిగిన స్థలాన్ని పరిశీలించి కూల్చివేతలు చేపట్టాలని అధికారీలను కోరారు. వెంటనే స్పందించిన అధికారులు కూల్చివేతలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదివేల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక చెరువులను కుంటలను నామరూపాలు లేకుండా చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కబ్జాలకు గురైన చెరువులను ,కుంటలను కాపాడుతామన్నారు. చెరువుల కబ్జా జరగడం వలన వర్షాకాలంలో కాలనీలు ముంపునకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, దూలపల్లి కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, ఎస్సీ ఎస్ చైర్మన్ నరేందర్ రాజు, డైరెక్టర్ డప్పు నరేందర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముంపు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని 12వ వార్డు పరిధిలోని ముంపు ప్రాంతాలైన హనుమాన్ పుర, హబీబ్ నగర్ ప్రాంతాలను మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ శనివారం పరిశీలించారు. వర్షాలకు ఈ ప్రాంతాలు ముప్పుకు గురికాకుండా ప్రణాళిక సిద్ధం చేసి చర్యలు తీసుకుంటామని, అలాగే పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు శరవేగంగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఉమర్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- **జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు**
- **పరీక్షకు హాజరు కానున్నా 15,199 మంది అభ్యర్థులు**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ ఆదేశాల మేరకు నేడు (జూన్ 9 న) నిర్వహించనున్న గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో 15199 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోన్నారు. పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్ష కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలోనీ జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 36 పరీక్ష కేంద్రాలలో బందోబస్తుతోపాటు, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే మహిళా అభ్యర్థుల తనిఖీకి మహిళా సిబ్బందిని సైతం నియమించారు. అనుమతించిన వారు తప్ప పరీక్ష కేంద్రాలలో ఇతరులు ఎవరు వెళ్లడానికి వీలులేదు. ప్రతి రూటుకి తప్పనిసరిగా భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్సకు వైద్య సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నారు . అవసరమైనన్ని బస్సులను ఆర్టీసీ నడపనుంది. అంతేకాక అభ్యర్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీక్వెన్సీ సైతం పెంచనున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకున్నారు.

### అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు

అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. 10 తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుంది. అభ్యర్థులు బ్లాక్/ బ్లూ పాయింట్ పెన్, లేటెస్ట్ ఒరిజినల్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో అతికించిన హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన వ్యాలిడ్ ఒరిజినల్ ఫోటో ఐడి.కార్డ్ మాత్రమే తీసుకొని రావాలి. అభ్యర్థి ప్రింటేడ్ ఫోటో గ్రాఫ్, సంతకం ఉన్న హాల్ టికెట్ మాత్రమే వ్యాలిడ్‌గా పరిగణించడం జరుగుతుంది. లేజర్ ప్రింటర్, కలర్ ప్రింటర్ ద్వారా సైజు పేపర్‌పై ప్రింట్ చేసిన హాల్ టికెట్, హాల్ టికెట్ పై నిర్దేశించిన స్థానంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ప్రింటేడ్ హాల్ టికెట్ పై అంటించి పరీక్ష కేంద్రంకు తీసుకు రావాలి. లేనిచో అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురి అవుతుంది. పరీక్ష పూర్తయ్యేంతవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళకూడదు. పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళే ముందు తప్పనిసరిగా ఓఎంఆర్ ఆన్సర్ సీట్లను అప్పగించి వెళ్ళాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి అభ్యర్థుల బయోమెట్రిక్ ప్రారంభమవుతుంది. అందువల్ల తప్పనిసరిగా బయోమెట్రిక్ ఇవ్వాలి. అలాగే ఎగ్జామినేషన్ తర్వాత తిరిగి వెళ్లే ముందు సైతం తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది.

## మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ట్రోఫీ గెలుచుకున్న బాషా

**ఖైరతాబాద్, జూన్ 08 (జనం సాక్షి):**
ఇటీవల మాస్టర్‌చెఫ్ నిర్వహించిన ప్రత్యేక వంటల ప్రదర్శన కార్యక్రమంలో 'మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ట్రోఫీ'ని అనంతపురంకు చెందిన మహబూబ్ విన్ బాషా గెలుచుకున్నట్లు మాస్టర్ చెఫ్ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ తన తండ్రి కబాబ్ బండిని పెద్దదిగా మార్చాలనే అంకితభావంతో ప్రాంతీయ రుచులను అత్యాధునిక పద్ధతులతో మిళితం చేయడంపై దృష్టి సారించి వంటలో తన వినూత్న విధానంతో ప్రేక్షకులతో పాటు న్యాయని ర్ణేతల హృదయాలను గెలుచుకున్నాడని తెలిపా రు. సీజన్ మొత్తంలో టాప్ ఫోర్‌లో ఉన్న జస్వీన్ కౌర్, శ్యామ్ గోపిశెట్టి, రవి ప్రకాష్ చంద్రన్‌లతో సహా ఇతర ప్రతిభావంతులైన హోమ్ కుక్‌ల నుండి బాషా గట్టి పోటీని ఎదుర్కొన్నాడని తెలిపారు. ఈ షోకి కోచ్‌లుగా సెలబ్రిటీ చెఫ్‌లు సంజయ్ తుమ్మా, నికితా ఉమేష్, చలపతి రావు వ్యవహరించారని తెలిపారు.



## బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ జూన్ 8 (జనం సాక్షి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనాన్ని మంత్రి జూపల్లి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశానికి, ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. నాగార్జున సాగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**ఎల్బీనగర్, జూన్ 8 (జనం సాక్షి)**
కొత్తపేట్ డివిజన్‌లో నిర్మిస్తున్న అతి పెద్ద బాక్స్ డ్రైనేజ్ గాయత్రి పురం కాలనీ, నాగేశ్వర్ నగర్, ఎస్ఆర్ఎల్ కాలనీ బృందావన్ కాలనీ మీదుగా మూసి నదిలో కలిసే బాక్స్ డ్రైనేజ్ పనులను స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ సంబంధిత అధికారులు డివిజన్ ఎఈ మాతృ నాయక్‌తో కలిసి పరిశీలించారు. మూసి నదికి దగ్గరలో చివరి భాగాన 50 మీటర్ల పొడవు గల లైన్ పనులు నిలిపివేయడం జరిగింది. అక్కడ వాకింగ్ ట్రాక్ వుండటంతో మూసి రివర్ డెవలప్మెంట్ హెచ్ఎండిఏ వారి ఆధ్వర్యంలో వుండటం వలన పనులు ఆగిపోవడంతో కార్పొరేటర్ పవన్ కుమార్ అక్కడికి వెళ్లి పనులను పరిశీలించారు. బాక్స్ డ్రైనేజ్ అవుట్ లెట్ పనులకు గాను వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి అనుమతులు తీసుకోవాలని ఈ వర్షాకాలంలో దాదాపు నాలుగు ఐదు కాలనీల నుంచి వచ్చే నీళ్ల వరద ఉధృతం ఎక్కువగా వుంటుందని త్వరగా బాక్స్ డ్రైనేజ్ లైన్ మూసి నదికి కలిసే 50 మీటర్ల పని చేసేలా చూడాలని ఎఈ మాతృ నాయక్ కి తెలియజేశారు. అవసరమైతే అనుమతి కోసం పై అధికారులను సంప్రదిస్తానని పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. వారితో పాటు కాలనీ అధ్యక్షుడు కొరివి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటికి నిండిపోయిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం!

- **నీటిలో తడిసి ముద్దైనా మందులు.!**
- **వర్షపు నీటిని బకెట్ల ద్వారా బయటికి పోస్తున్న ఆశ వర్కర్లు.!**



**షాద్ నగర్ జూన్ 08 (జనం సాక్షి)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కేంద్రంతో పాటు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఒక్కసారిగా భారీగా కురిసిన వర్షానికి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వర్షపు నీటితో నిండిపోయింది అందులో ఉన్న మందులు వర్షపు నీటిలో తేలియాడుతున్నాయి. చిన్నారులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఇచ్చే మందులతో పాటు పప్పు ధాన్యం కూడా వర్షపు నీటిలో మునిగిపోయింది. ప్రతి బుధ శని వారాలలో చిన్నపిల్లలకు ఇవే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో వ్యాక్సిన్ కూడా ఇస్తారు. వర్షపు నీటిని ఆశా వర్కర్లు బకెట్లతో తోడి బయటకి పోస్తున్నారు. గత చాలా కాలంగా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం లేక ఇదే అంగన్వాడి కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజలకు సేవ చేయడమే మన కర్తవ్యం




### జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ

**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి):**
రాజీమార్గమే రాజ మార్గమని, రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఎ నారాయణపేట మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు.శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయ వాదులు కలిసి లోక్ అదాలత్‌కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. కాగా శనివారం నాటి లోక్ అదాలత్‌లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 5021 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు.జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 12, 15790ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని కోర్టు సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ..ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు.జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ.లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్ లో ఇద్దరూ గెలుస్తారని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు.చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, అలాగే లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## నగరంలో నేషనల్ మార్ట్ ఏడో స్టోర్ ప్రారంభం

**ఖైరతాబాద్, జూన్ 08 (జనం సాక్షి) :**
నేషనల్ మార్ట్ 'ఇండియా కా హైపర్ మార్ట్' ఏడో నూతన స్టోర్ ఏఐఎంఐఎం అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ హాజరై ప్రారంభించారని నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ వినియోగదారులకు నాణ్యత, చౌకగా ఉండే బ్రాండ్ ఉత్పత్తులను విక్రయిం చడం మాత్రమే కాదని, నిజమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తూ సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాలని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. అందుబాటు ధరల్లో వివిధ రకాల ఉత్పత్తులతో ప్రజలకు సేవలందించాలన్న నేషనల్ మార్ట్ అంకితభావానికి అసదుద్దీన్ ఓవైసీ అభినందనలు తెలిపినట్లు వెల్లడించారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

### సంఘం నాయకులు వజ్రో జు రవీంద్రాచారి

**మహేశ్వరం, జూన్ 8 (జనం సాక్షి)**
విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర బీసీ మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌ని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వజ్రో జు రవీంద్రాచారి ఆధ్వర్యంలో కలసి వినతి పత్రాన్ని అందించారు. దీనికి స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో త్వరలో సీఎంను కలిసి కార్పొరేషన్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామదాసు లక్షణాచారి ఈశ్వరోజు బాలేష్ చారి నారాయణదాసు సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్డాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**మొయినాబాద్,జూన్ 08(జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడు పిల్లలందరిని చేర్పించాలని ప్రైవేటు పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని అమ్డాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు.శనివారం మండల పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్డాపూర్ గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్ అన్ని ఉచితంగానే లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల గదులతో పాటు ప్రాంగణం విశాలంగా ఉన్నాయని పేర్కొన్నారు. పిల్లల కోసం క్రీడల వస్తువులు ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసి చైర్మన్ అశ్విని, పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, మంజుల, బి. సంజీవన్ కుమార్, సంగీత, అరుణ, సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గిరిజ రాణి, నరేందర్ రెడ్డి, మంజుల, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్ రజిని, ప్రజా ప్రతినిధులు ,గ్రామ పెద్దలు యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పున:పారంభం

### కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (జనం సాక్షి)**
లోక్ సభ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడ్డ 'ప్రజావాణి' సోమవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్నది అన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించే, ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09 జూన్ 2024



## పెండింగ్ కేసులు పరిష్కారానికే లోక్ అదాలత్

### జోగిపేట మున్సిఫ్ కోర్టు ఇంచార్జ్ జడ్జి శాలిని

**జోగిపేట, జూన్8(జనం సాక్షి)**

పెండింగ్ కేసులు పరిష్కారానికే లోక్ అదాలత్ ముఖ్య లక్ష్యమని జోగిపేట మున్సిఫ్ కోర్టు ఇన్ చార్జీ జూనియర్ మేజిస్ట్రేట్ శాలిని అన్నారు. శనివారం జోగిపేట మున్సిఫ్ కోర్టు ఆవరణలో నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ లో వివిధ రకాల కేసులకు సంబంధించి, పెండింగ్లో ఉన్న క్రిమినల్ కేసులు పరిష్కారం కాగ, భూములకు సంబంధించినవి కేసులు, ఎక్సైజ్ కేసులు అడ్మిషన్, బ్యాంకు, కాంప్రమైజ్ వంటి కేసులు పరిష్కారం అయ్యాయని మొత్తం 92 కేసులను ఈ నేషనల్ లోక్ అదాలత్ లో పరిష్కరించామని ఆమె పేర్కొన్నారు. కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కారించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ స్వాతి గౌడ్, న్యాయవాదులు నారాయణరెడ్డి, పీజే. విట్టల్ రెడ్డి, నర్సింలు, వెంకటాకృష్ణ, మల్లేశం, జోగిపేట సీఐ డి. అనిల్ కుమార్, ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు ఎడమ కాలువకు మహర్దశ

- 68.30 కోట్లతో సింగూర్ కాలువ సీసీ నిర్మాణం
- పుల్కల్ ఉమ్మడి మండలానికి మంత్రి దామోదర్ కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్ట రైతులు






**పుల్కల్ జూన్ 08 (జనం సాక్షి)**

ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29. 9 టీఎంసీలు ప్రాజెక్టు నుండి ఎడమ కాలువ ద్వారా ఇప్పటికే లక్ష ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వనిది. అప్పట్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ సింగూరు నీటి కోసం జోగిపేట పట్టణంలో 102 రోజులపాటు నిరాహార దీక్ష చేశారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడైన వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సింగూరు నీటిని మెదక్ జిల్లా రైతులకు అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆయన నిరాహార దీక్షను విరమించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే సింగూరు ఎడమ కాలువ తవ్వకాలను ప్రారంభించారు. అనంతరం ఈ తవ్వకాలు ఐదేళ్లపాటు కొనసాగాయి. తిరిగి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎడమ కాలువ ద్వారా రైతులకు 40 వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేశారు. అంతేకాకుండా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎడమ కాలువను సిసి లైనింగ్ ఏర్పాటు కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంతగానో శ్రమించి కాలువ సిసి నిర్మాణం కోసం రూ.168.30 కోట్లు మంజూరుకు శుక్రవారం ప్రభుత్వం ఆమోద ముద్ర వేయడంతో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దింతో రైతులు తీవ్ర హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం పుల్కల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్ లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన పాలకులు చేయలేని అభివృద్ధి పనులు కేవలం తమ కాంగ్రెస్ పార్టీ గెలిచిన ఆరు నెలల లోపే ఇంత భారీ మొత్తంలో సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువకు సీసీ నిర్మాణం కోసం నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, గోవర్ధన్, తలారి అంజయ్య, బుది మాణిక్యం మాజీ సర్పంచ్ పడమటి యాదగిరి, పుల్కల్ గ్రామ అధ్యక్షులు మన్నే విట్టల్ మండల యూత్ అధ్యక్షులు దామోదర్ పాల్గొన్నారు.

# గోవులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని నారాయణపేట జిల్లా ఎస్పీ.యోగేష్ గౌతమ్ తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా గోవులను అక్రమంగా రవాణా చేసిన, వధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులతో, పశు వైద్య అధికారులతో విఎచ్పి నాయకులు, పశువుల వదశాల కటికె వారితో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అడ్డుకొనుటకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, అందులో ఉపయోగించే చట్టాలు, చెక్ పోస్టల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాలపై పిపిటిద్వారా అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో గోవుల అక్రమ రవాణాను, అక్రమ వదను అరికట్టాలని ఎస్పీ తెలిపారు. కర్ణాటక నుండి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో నారాయణపేటలో జలపూర్ చేక్ పోస్టు, కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెక్పోస్ట దగ్గర పోలీసు, వెటర్నరీ అధికారులు,ఆర్టీవో స్టాఫ్ అందరు కలిసి పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని పశువుల సంతలో కోస్గి, మద్దూర్ లో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ 8712670399 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ మహేష్, ఆర్టిఓ మేఘ గాంధీ, సిఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, జిల్లా ఎస్ఐలు, వెటర్నరీ డాక్టర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో 8 జూన్ (జనం సాక్షి)**

నేడు జరిగే గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం మెదక్ జిల్లా మంబోజి పల్లి గ్రామంలో గీతా హై స్కూల్ నందు, మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ -01 ప్రిలిమ్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్ష పగడ్బందీగా నిర్వహణపై ఇన్విజిలేటర్సకు అవగాహన సదస్సు కార్యక్రమంలో పరీక్షల సమర్ధ నిర్వహణకు కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -01 పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ కేటాయించిన విధులను నిబద్ధత తో నిర్వర్తించాలని అన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లా నుండి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 3,912 మంది అభ్యర్థుల కొరకు 10 కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు, పర్యవేక్షకులు, రూట్ ఆఫసిర్లను నియమించినట్లు తెలిపారు. కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు.తొమ్మిదవ తారీకు ఉదయం 10 గంటలకల్లా అభ్యర్థులు పరీక్ష హాల్లోకి చేరుకోవాలని సమయపాలనలో ఎలాంటి మినహాయింపు లేదని చెప్పారు. పరీక్ష పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధిస్తున్నామని, పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్ అబ్జర్వర్, ఇన్విజిలేటర్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు,ఆశా ఏఎన్ఎం, సెల్ఫోన్ స్టోరేజ్ స్టాఫ్ తప్ప మరి ఇతర వ్యక్తులు పరీక్ష పరిసర ప్రాంతాల్లో ఉండకూడదని తెలియజేశారు. ఈ సమావేశంలో టీజిపిఎస్సి అబ్జర్వర్ రోహిత్ కుమార్, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కే హుస్సేన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత ఇన్విజిలేటర్సు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధులపై అవగాహన



**గద్వాల నడిగడ్డ, జూన్ 8 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కోట్ల మధుసూదన్ రెడ్డి, రామకృష్ణుడు, వరలక్ష్మి ,శివన్న లు గద్వాల అర్బన్ ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఆశ ప్రతి శుక్రవారం డ్రైడే ప్రోగ్రాము రోజు ప్రతి ఇల్లు సర్వే చేసి అనుమానిత మలేరియా,డెంగ్యూ చికున్ గునియా, వైరల్ ఫీవర్, మొదలగు వ్యాధులను గుర్తించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచించారు. ప్రతి ఆశ డ్రైడే రోజు 100 ఇండ్లు సర్వే చేసి, సర్వే అనంతరం రిపోర్టును జిల్లా అధికారులకు పంపించాలని తెలిపారు. అదేవిధంగా తమ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా ఉండేటట్లు చూసుకునే విధంగా కాలనీవాసులకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా నీరు నిలిచిన ప్రాంతంలో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు.వారానికి ఒకసారి నీటి నిల్వపాత్రలను, డ్రమ్ముల లో, తొట్టిలలో, సిమెంట్ ట్యాంకుల లో, ప్లాస్టిక్ కంటైనర్లో, ప్లాస్టిక్ బిందెలలో ,నీటిని పూర్తిగా తీసి, పారబోసి శుభ్రం చేయాలి ,పాకరా పట్టకుండా ఉండేటట్లు చూడాలని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.ఇంటి కిటికీలకు వెంటిలేటర్ పై, సన్నని జాలీలను బిగించి, దోమలు రాకుండా చూడాలని, చీకటి పడగానే ఇంట్లోకి దోమలు రాకుండా తలుపులు, కిటికీలు మూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలని,కచ్చితంగా ప్రజలందరూ దోమతెరలు వాడేటట్లు అవగాహన కలిగించాలని అదేవిధంగా ఇంటి పరిసరాలలో కాలువలలో చెత్తను వేయరాదని దీనివల్ల నీటి నిల్వలు పెరిగి దోమలు పెరుగుతాయని దీని వలన , మలేరియా డెంగు ,విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కలిగించాలని, వాడి పడవేసిన ప్లాస్టిక్ గ్లాసులు కొబ్బరి బోండాలు చిన్న చిన్న కుండలు మరియు రోలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ఇంటిపై కప్పులపై ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు ,నీటి కూలర్స్ లలో నీరు నిల్వ ఉండకుండా, వారానికి ఒకసారి శుభ్రపరచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమానికి అర్బన్ ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ సూపర్వైజర్లు ఆశాలు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 8(జనం సాక్షి)**

రాజీయే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్లో రాజీపడదగిన క్రీమినల్, బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 23059 కేసులు పరిష్కారం జరిగినట్లు ఆయన తెలిపారు. రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. లోక్ అదాలత్ల ద్వారా సత్వర న్యాయం, సమన్యాయం అందేలా పోలీసు అధికారులు, న్యాయవాదులు సహాయం చేసేందుకు ఈ అవకాన్ని వినియోగించుకుని ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్ లలో 3059 కేసులు పరిష్కరించడం జరిగిందని, అందులో ఎంవీఓపీ కేసులు 15, సివిల్ కేసులు 8 పరిష్కరించామని, వాటికి రూ.65 లక్షల 28వేల నష్టపరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. అదే విధంగా 2832 క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు పరిష్కరించామన్నారు. 7 ఎల్ఎఓపీ కేసులు పరిష్కరించి వాటికి రూ.15,03,67364 కోట్ల నష్టపరిహారం ఇప్పించామన్నారు. అదే విధంగా 48 బ్యాంకు రికవరీ కేసుల ద్వారా రూ.14,66,922 రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఏపీటీఎస్ కేసులు 6, విద్యుత్ చౌర్యం కేసులు 143 పరిష్కరించామన్నారు. ఇవే కాకుండా కుటుంబ తగాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న మూడు జంటలను రాజీ మార్గం ద్వారా కలపడం జరిగిందన్నారు. ఈ లోక్ అదాలత్ లో జడ్జీలు జయంతి, కృష్ణార్జున, సునీత రవీంద్రారెడ్డి, లావణ్య, రాధాకృష్ణ చౌహన్, లక్ష్మణచారి, తేజశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పీపీ నర్సింగ్ రావు, సీనియర్ న్యాయవాదులు, కక్షిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బడి బాటలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

**నాగల్గిద్ద జూన్ 08 (జనం సాక్షి)**

నాగల్ గిద్ద మండలం లోని దామరిగిద్ద గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జీవితాల్లో విద్య చాలా ముఖ్యమని అన్నారు. విద్య ఉంటే ఎక్కడైనా ధైర్యంగా బతకొచ్చని అన్నారు. గత ప్రభుత్వం విద్యని పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పై ప్రత్యక దృష్టి పెట్టారు అని అన్నారు. ఉపాధ్యాలు కూడా విద్యార్థులపై ప్రత్యక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పాఠశాల ప్రదనోపధ్యులు, ఉపాధ్యాయులు, ఎంపీటీసీ పండరీనాథ్, మాజీ సర్పంచ్ ఉత్తమ్ రావు తుషల్ రావు, కారముంగి మాజీ సర్పంచ్ గుండె రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మనిక్ రావు, పిఎసియస్ చైర్మన్ శ్రీకాంత్, సంగన్న, మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అరుణమ్మకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

కేంద్ర మంత్రివర్గంలో పాల మూరు ఎంపీ డీకే అరు ణమ్మకు చోటు కల్పిం చాలనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్ ఒక ప్రకటన లో బిజెపి కేంద్ర నాయకత్వాన్ని కోరారు. రేపు సాయంత్రం ముచ్చటగా మూడో సారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పాటు చేయబోతున్న కేంద్ర మంత్రి వర్గంలో పాలమూరు లోక సభ సభ్యురాలు శ్రీమతి డికె అరుణమ్మ ను చేర్చుకో వాలని అన్నారు.డి కే.అరుణ మంత్రి పదవికి అన్ని విధాల అర్హురాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తానే అభ్యర్థిగా నిరంతర ప్రచారం గావించినప్పటికీ పాలమూరు ఓటర్లు మొక్కుసూటిగా ముఖ్యమంత్రిని తిరస్కరించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి జోడిగా బిజెపి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహిళా అభ్యర్థిగా డి కె అరుణమ్మ అభ్యర్థిత్వని బలపరిచి ఎంపిగా గెలిపించారని అన్నారు. అంతే కాకుండా గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని,మహిళా కోటా కింద మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.మంత్రి పదవి ఇస్తే పాలమూరు అభివృద్ధి చెందడంతో పాటు బిజెపి మరింత బలపడుతుందని అన్నారు. అరుణమ్మను ఎంపిగా గెలిపించిన పాలమూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి

- వానకాలం సీజన్కు అవసరమైన పత్తి విత్తనాలు సరఫరా చేయాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 8 (జనం సాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా చాలా ఫర్టిలైజర్ దుకాణాలలో ప్రభుత్వం నియమించిన ధరల కన్నా పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్ముతున్నారని అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కేకే భవన్లో జరిగిన రైతు సంఘం సమావేశంలో జయరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్ముతున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వానకాలం సీజన్కు అవసరమైన పత్తి విత్తనాలను ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లాలో నకిలీ, నాసిరకం పత్తి విత్తనాలు రాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. వాన కాలం సీజన్కు అవసరమ్కెన ఇతర విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. వ్యవసాయ శాఖ శాస్త్రీయంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని, అప్పుడే రైతులకు దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కురాకుల రాజయ్య, రైతులు జగన్, మాణిక్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో నాణ్యతమైన విద్య

- మన ఊరు మనబడిని కాపాడుకుందాం
- సామాజిక ఉద్యమకారుడు కత్తుల భాస్కర్ రెడ్డి



**చేర్యాల జూన్ 08 (జనం సాక్షి) :**

మన ఊరు మనబడిని కాపాడుకుందామని సామాజిక ఉద్యమకారుడు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ ఇంటింటా తిరిగారు. పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..సర్కారు బడిని కాపాడుకుందాం మనబడిలో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలను కాపాడాలని సూచించారు. పాఠశాలలో నాణ్యతమైన విద్య అందించడమే గాక పుష్టికమైన ఆహారాన్ని అందిస్తున్నారని అంతేగాక రెండు జతల బట్టలు సంవత్సరానికి ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నారని అందుకే మనమందరం పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రైవేటు పాఠశాల వద్దు సర్కారు పాఠశాలలు ముద్దు అని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ఇల్లు తిరుగుతూ విద్యార్థులను తల్లిదండ్రులను గ్రామస్తులను కలుస్తూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

7

# మహిళా స్వరాజ్యం
తెలంగాణ
ఆదివారం
9 జూన్ 2024
జనంసాక్షి
www.janamsakshi.org




ఢిల్లీలో జరిగిన నిర్భయ విషాద సంఘటన తర్వాత కేంద్ర ప్రభుత్వం పిల్లల రక్షణ కోసం తీసుకొచ్చిన పిల్లలపై లైంగిక అత్యాచారాల నిరోధక చట్టం 2012లో ఉన్న కఠినమైన సెక్షన్లు పిల్లలపై లైంగిక అత్యాచారాలను ఏ మాత్రం తగ్గించలేకపోతున్నాయి. నిజానికి పోక్సో చట్టం గురించి ఎలాంటి ప్రచారమూ లేదు. అవగాహన కల్గించే కార్యక్రమాలు లేవు. ఈ చట్టం ప్రకారం మారిన రేప్ నిర్వచనం, పెరిగిన శిక్షాకాలం, ఆఖరికి మరణశిక్ష కూడా నేరస్థుల్లో ఎలాంటి భయాన్నీ కల్గించకపోగా లైంగిక హింసకి పాల్పడి, బాధితుల్ని హతమారుస్తున్న దారుణ ఉదంతాలు పెరిగిపోయాయి. బాధితుల్ని చంపేస్తే శిక్షల్నుంచి తప్పించుకోవచ్చనే భయానక ధోరణి కూడా పెరిగినట్టు ఇటీవల వెలుగులోకి వచ్చిన కొన్ని కేసుల్ని చూస్తే అర్థమవుతోంది. కఠినమైన చట్టాలు నేరస్తుల్ని శిక్షించకుండా బాధితుల ప్రాణాలు తీస్తున్నదా అనే ఊహ కూడా భయం కలిగిస్తున్నది.

# ‘పున్నామ నరకం’ ఓ అభూత కల్పన



శుక్రవారం తరువాయి

చేశారు. వాటి గురించిన అవగాహన కల్గించిన దాఖలాలు లేవు. పి.సి.పి.ఎన్.డి.టి చట్టం అమలులో ఉన్నా లక్షలాది ఆడపిండాల హత్యలు అనుక్షణం జరుగుతూనే ఉన్నాయి. ఇన్ని హత్యలు జరుగుతున్నా ఒక్క డాక్టరుకూ శిక్ష పడదు.

బాల్యవివాహాలు నిర్భయంగా జరిగిపోతున్నాయి. బాల్యవివాహాల నిరోధక చట్టం అమలు కాదు. బాలికల మెళ్ళో తాళి పేరుతో ఉరితాళ్ళు పడుతూనే ఉన్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో మనం జాతీయ బాలికా దినోత్సవం, అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రస్తుత పరిస్థితుల్ని అంచనా వేసుకుంటూ ముందు ముందు ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే ఆలోచనలు చేస్తున్నాం. పితృస్వామ్య, సనాతన భావాలను యధాతథంగా ఉంచి వాటిమీద పనిచెయ్యకుండా ఎన్ని కాన్ఫరెన్స్‌లు జరిపినా, ఎన్ని చట్టాలు తెచ్చినా ఫలితం ఉండదనేది ఎన్నో దారుణ ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. సంప్రదాయాలు, కట్టుబాట్ల ముందు చట్టాలు వెలవెల పోతున్నాయి. ‘పున్నామ నరకం’ అనే అభూత కల్పన, మగపిల్లలనే కనాలి, ఆడపిల్లల అవసరం లేదు అనే తల్లిదండ్రుల మౌఢ్యపు ఆలోచనల వల్లనే కోట్లాదిమంది ఆడపిల్లలు పిండ దశలోనే చనిపోతున్నారు. దీనివల్ల లింగ నిష్పత్తి రోజురోజుకీ దిగజారిపోయి ఆడపిల్లల భద్రత మరింత ప్రమాదకరంగా తయారవుతోంది. ‘బేటీ బచావో బేటీ పఢావో’ లాంటి శుష్క నినాదాల వల్ల సమాజంలో ఎలాంటి మార్పూ కనబడటం లేదు.

మన విద్యావ్యవస్థ కూడా సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారుతున్న దాఖలాలు లేవు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో యునిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన టెక్స్ట్‌బుక్ రివ్యూ కమిటీలో నేను కూడా సభ్యురాలిగా ఉన్నాను. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ అన్ని సబ్జెక్టుల పుస్తకాలను సమీక్షించినపుడు కాలానుగుణంగా ఎలాంటి మార్పులకూ నోచుకోని టెక్స్ట్ పుస్తకాలు చదివి నిర్ఘాంతపోవడం నా వంతైంది. తెలుగు వాచకాల నిండా రామాయణ, భారత, భాగవత పద్యాలు, అర్థం పర్థం లేని పాఠాలు దర్శనమిచ్చాయి. అలాగే సోషల్, ఇంగ్లీష్, సివిక్స్ లలో కూడా ప్రస్తుత సమాజాన్ని అర్థం చేయించే పాఠాలు కానీ, వారు నేర్చుకోవాల్సిన జీవన నైపుణ్యాలు కానీ, కొత్తగా వచ్చిన చట్టాల గురించిన అవగాహన కానీ మచ్చుకైనా కనబడలేదు. పాచిపోయిన పాఠాల నుంచి పిల్లలు ఏం నేర్చుకుంటారు? ఆధునిక సమాజ సంక్షోభాల గురించి, వాటిని ఎదుర్కోగలిగిన నైపుణ్యాలను, కఠినమైన చట్టాల గురించి, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాల గురించి ఈ పిల్లలకి ఎవరు చెప్పాలి? ‘అమ్మ వంట చేయును, నాన్న సంపాదించును’ దగ్గరే ఈ పాఠాలు ఆగిపోతే పిల్లలకి ఏమర్థమౌతుంది? ఓహో! ఇంటి ప్రపంచం ఆడవాళ్ళది, బయట ప్రపంచం మగవాళ్ళది అనే ఆలోచన మగపిల్లల బుర్రల్లో స్థిరపడిపోతుంది. ఆడపిల్లలు అన్నింటా అణిగిమణిగి ఇంట్లో వంట చేసుకోవాలి, బయటకొస్తే మేం వేధించొచ్చు, లైంగిక హింసకి పాల్పడొచ్చు అనే సిగ్నల్ చదువు ద్వారానే వాళ్ళకి అందుతుంటే మార్పు ఎలా సాధ్యమవుతుంది? పోక్సో లాంటి కఠినమైన చట్టాల వల్ల కూడా ఆడపిల్లలకి భద్రత లేకుండా పోవడానికి ముఖ్య కారణం బూజుపట్టిన మన విద్యావిధానం కూడా. పాఠ్యపుస్తకాల్లో ఇప్పుడిప్పుడే కొన్ని మార్పులు, చేర్పులు చేరుతుండడం ఆహ్వానించదగిన పరిణామం.

ఈ రోజు అంతర్జాతీయ బాలికా దినోత్సవం గురించి, ఆ సందర్భంగా తీసుకున్న నిర్ణయాల గురించి కూడా ప్రస్తావించుకోవాలి. 1995లో బీజింగ్‌లో జరిగిన ప్రపంచ మహిళల సదస్సులో “బీజింగ్ డిక్లరేషన్ మరియు ప్లాట్‌ఫాం ఫర్ యాక్షన్” డాక్యుమెంటును అన్ని దేశాలూ ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఇది మహిళలకు మాత్రమే కాకుండా బాలికల హక్కులను కూడా ముందుకు తీసుకువెళ్ళే అత్యంత ప్రగతిశీలమైన డాక్యుమెంట్. బీజింగ్ డిక్లరేషన్ నుండి ప్రత్యేకంగా బాలికల హక్కుల కోసం వెలువడిన మొట్టమొదటి డాక్యుమెంట్. అన్ని దేశాలూ బాలికల హక్కుల అమలులో తమ తమ కార్యాచరణలను రూపొందించుకునేలా దిశానిర్దేశం చేసిన చాలా ముఖ్యమైన డాక్యుమెంటుగా అర్థం చేసుకోవాలి. అంతేకాకుండా 2011, డిసెంబరు 19న యున్కెటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ, అక్టోబర్ 11వ తేదీని “అంతర్జాతీయ బాలికా దినోత్సవం”గా ప్రకటించడానికి తీర్మానం చేసింది.



ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళను అంతర్జాతీయ వేదిక మీద గుర్తించిన తీర్మానమిది. ఈ తీర్మానం ముఖ్య ఉద్దేశ్యం, బాలికల మానవ హక్కులను గుర్తించి ముందుకు తీసుకుపోవడం. అలాగే భద్రమైన జీవితం పొందడానికి, చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి, మంచి ఆరోగ్యం పొందడానికి వారికి సర్వహక్కులూ ఉన్నాయని బీజింగ్ డిక్లరేషన్ నిర్ధారించింది. 2030 నాటికి పూర్తి చేయాలని ఎజెండాగా రూపొందిన “సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్” రోడ్ మ్యాప్‌లో కూడా ప్రపంచ నాయకులందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన అంశాల్లో బాలికల మానవ హక్కుల అంశం కూడా ఇమిడి ఉంది.

2030 నాటికి అన్ని సమాజాలూ జెండర్ సమానత్వాన్ని సాధించాలని, మహిళలు, బాలికల మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి జరగాలని అన్ని దేశాలూ ఆకాంక్షిస్తున్నప్పటికీ ఎంతవరకు ఆచరణ సాధ్యమో ఆలోచించాలి. భారతదేశానికి సంబంధించి మహిళా సాధికారత, జెండర్ ఈక్వాలిటీ సాధించడానికి ఆచరణాత్మకమైన కృషి జరగాలి కానీ, శుష్క వాగ్దానాల వల్ల ప్రయోజనంన ఉండదు. “బేటీ బచావో బేటీ పఢావో” నినాదం చాలా ప్రభావవంతమైనదే కానీ ఆచరణలో ఆ ప్రభావం కనబడటం లేదు. బాలికలు ఈ దేశ భవిష్యత్తు, లింగ సమానత్వం కాదు అనే అంశం ప్రధాన స్రవంతిలోకి బలంగా వెళ్ళినప్పుడే మార్పు సాధ్యమవుతుంది.

పిల్లలు ఈ దేశ భవిష్యత్తు. పిల్లలంటే మగపిల్లలు మాత్రమే అని నమ్మే పితృస్వామ్య సమాజానికి పిల్లలంటే బాలికలు కూడా అని తెలియాలి. బాలికలు తగ్గిపోయే సమాజం అంధకారంలోకి నడుస్తుంది తప్ప ప్రగతివైపు కాదు. ఈ దేశ బాలికలు కూడా ఈ దేశ భవిష్యత్తు.





## ఆహార భద్రత ప్రభుత్వాల బాధ్యత

ఆహార భద్రత, మానవ ఆరోగ్యం, వ్యవసాయం, మార్కెట్ యాక్సెస్, పర్యాటకం, కలుషిత ఆహారపదార్థాల వలన వచ్చు ప్రమాదాలను నివారించడం, గుర్తించడం ఈ రోజు యొక్క ముఖ్య లక్ష్యం. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితిలోని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో నిర్వహిస్తుంది. ఆహార భద్రత యొక్క ప్రాముఖ్యతను మరియు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, ఆహారం ద్వారా వచ్చే వ్యాధులను నివారించడంలో అది పోషిస్తున్న పాత్రను గుర్తించి, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 2018లో ఈ దినోత్సవాన్ని మొట్టమొదట ప్రవేశపెట్టింది.

ముఖ్యంగా ఆహార భద్రత యొక్క ప్రాముఖ్యతను, ఆహారం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా సరైన ఫుడ్ స్టాండర్డ్స్ ని పాటించేలా చేయటం, ఆహార భద్రతను ప్రోత్సహించే, ప్రజారోగ్యాన్ని పరిరక్షించే చర్యలు తీసుకోవాలని దేశాలను, సంస్థలను మరియు ప్రజలను ప్రోత్సహించడం ఈరోజు లక్ష్యం. అంతేకాకుండా మొత్తం ఆహార సరఫరా గొలుసు అంతటా ఆహార భద్రతను నిర్ధారించడానికి ప్రభుత్వాలు, ఆహార ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య సహకారం, భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం అనే అంశాలపై దృష్టి సారించటం అసలు లక్ష్యంగా ఈరోజుని గుర్తించటం జరిగింది. ఫుడ్ సేఫ్టీలో అగ్రదేశాలుగా డెన్మార్క్, నెథర్లాండ్స్, ఫిన్లాండ్, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలను చెప్పుకోవచ్చు. ఈ దేశాలలో ముఖ్యంగా కఠినమైన నిబంధనలు, సమర్థవంతమైన ఎన్ఫోర్స్మెంటల్ డిపార్ట్ మెంట్, వినూత్న పద్ధతులు మరియు ప్రజల అవగాహన కారణంగా ఆహార భద్రతలో మెండుగా రాణిస్తున్నాయి. ఈ దేశాలు ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతా ప్రమాణాలకు బెంచ్‌మార్క్‌లుగా పనిచేస్తున్నాయి. ఇతర దేశాలు కూడా బలమైన ఆహార భద్రతా వ్యవస్థలను కలిగి ఉన్నప్పటికీ ఆహార భద్రతలో సమగ్రమైన, సమర్థవంతమైన విధానాల అమలులో ఈ దేశాలకు సాటిరావు అని చెప్పవచ్చును. భారతదేశంలో ఆహార భద్రతను ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద నిర్వహించే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎఫ్ఎస్ఎస్ఏఐ పర్యవేక్షిస్తుంది. ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 కింద స్థాపించబడిన ఎఫ్ఎస్ఎస్ఏఐఆహార భద్రత నియంత్రణ మరియు పర్యవేక్షణ ద్వారా ప్రజారోగ్యాన్ని రక్షించడం మరియు ప్రోత్సహించే బాధ్యతని నిర్వహిస్తుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆహార ఉత్పత్తులు వినియోగానికి సురక్షితంగా ఉండేలా ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రమాణాలు కలుషితాలు, టాక్సిన్స్ మరియు అవశేషాలు, ప్యాకేజింగ్ మరియు లేబులింగ్ మరియు జన్యుపరంగా మార్పు చెందిన ఆహారాల భద్రత వంటి వివిధ అంశాలను కవర్ చేస్తాయి. తయారీదారుల నుండి రెస్టారెంట్ల వరకు భారతదేశంలోని అన్ని ఆహార వ్యాపారాలు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ క్రింద లైసెన్స్ పొందాలి.

మనకు అనగా ప్రపంచ మానవాళి అంతటికీ కూడా “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే సామెత జీవితంలో ఆరోగ్యానికి ఉన్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మంచి ఆరోగ్యం అనేది ఒక వ్యక్తి కలిగి ఉండగల అత్యంత విలువైన ఆస్తి అని సూచిస్తుంది. మంచి శారీరక ఆరోగ్యం వున్న వ్యక్తులు రోజువారీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి, ఉన్నతమైన జీవితాన్ని ఆస్వాదించడానికి అనుమతిస్తుంది. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం మరియు సరైన నిద్ర ద్వారా మధుమేహం, గుండె జబ్బులు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన అలవాట్లు సుదీర్ఘ కాలం జీవించటానికి దోహదపడతాయి. అందువలన మంచి ఆహారం స్వీకరించటం ద్వారా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకుందాం!!



ఇట్లు :
ఇమ్మడి సంధ్య సతీష్, కోదాడ

# ఆహారం ఆరోగ్యం



ఇవాళ ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం (ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం). ఆహార భద్రత-పౌష్టికాహార ప్రాధాన్యం, కలుషిత ఆహారం, నీరుతో కలిగే అనారోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. 2018 నుంచి ఐక్యరాజ్య సమితి జూన్ 7న ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవంగా నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ కారణంగా ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం ద్వారా శుభ్రమైన, సురక్షితమైన ఆహారపు ప్రాధాన్యతపై ఐరాస ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తోంది. మానవ ఆరోగ్యానికి, ఆర్థిక శ్రేయస్సుకు, సుస్థిర అభివృద్ధికి,వ్యవసాయ అభివృద్ధి, పర్యాటక రంగానికి సురక్షిత ఆహారం, ఆహార భద్రత ఎంత ముఖ్యమైనదో ప్రజలకు తెలియజేస్తోంది. ఈసారి ఆహార భద్రతా దినోత్సవం థీమ్ ఇదే : ఈసారి ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని ‘సురక్షిత ఆహారం-మెరుగైన ఆరోగ్యం’ అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించింది. మానవ ఆరోగ్యానికి సురక్షిత ఆహారమే ప్రధానమైనదని ఈ థీమ్ ద్వారా తెలియజేస్తున్నారు.

**చరిత్రలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం :**

డబ్ల్యూహెచ్ఓ 2019 రిపోర్ట్ ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఏటా కలుషిత ఆహారం కారణంగా 600 మిలియన్ల ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారు. అంటే... ప్రపంచంలో ప్రతీ 10 మందిలో ఒకరు కలుషిత ఆహార బాధితులుగా మారుతున్నారు. పిల్లల్లో ఇది మరింత ఎక్కువగా ఉంది. ఏటా ఐదేళ్ల లోపు పిల్లలైన 1,25,000 మంది కలుషిత ఆహారం కారణంగా మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని నిర్వహించాలని డిసెంబర్, 2018లో ఐరాస జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది. జూన్ 7, 2019 నుంచి దీన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం రోజున డబ్ల్యూహెచ్ఓ అధికారిక వెబ్‌సైట్ వేదికగా ఆహార భద్రతపై పలు చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సురక్షిత, శుభ్రమైన ఆహారాన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, కలుషిత ఆహారం ద్వారా కలిగే అనారోగ్యం తదితర అంశాలపై ఇందులో చర్చిస్తారు. ఈ చర్చా కార్యక్రమాలు వీడియో రూపంలో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.



పి. జోష్న.
హైదరాబాద్

## రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం..

: ఢిల్లీలోని షహీన్ బాగ్ ఏరియాలో అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉండే ఓ రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఏడు ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. ముందుగా కరెంట్ వైర్లలో మంటలు చెలరేగాయని, తర్వాత అవి రెస్టారెంట్ అంతటా విస్తరించాయని చెప్పారు





# చిన్నారుల హక్కులకు సంకెళ్లు




ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ఉచితం అయినా కొంత మంది బాలలు మాత్రమే ఆ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. కొంతమంది మాత్రమే బడికి వెళ్తున్నారు, ఎంతో మంది బాలలు పనికి వెళ్తున్నారు. బాలల విషయంలో మనకు రెండు ప్రపంచాలు కనిపిస్తాయి. ఒకరేమో స్కూల్ బ్యాగ్ వేసుకొని బడికి వెళ్తే, మరొకరు బరువైన బస్తాలు మోసుకుంటూ కూలి పనికి వెళ్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది చిన్నారులు తమ కనీస హక్కులైన విద్య, ఆరోగ్యం, ఆటపాటలు కోల్పోయి పొట్టకూటికోసం తమ చిట్టి చేతులతో వివిధ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఎంతో మంది బాలల బాల్యం ఒకరి ఇంట్లో అంట్లు తోమడంలో, రెస్టారెంటుల్లో చాయ్ సమోసాలు అందించడంలోనో మగ్గిపోతుంది. పంక్చర్ షాపుల్లో, మెకానిక్ షెడ్లలో మసకబారుతుంది. బాలలకు కూడా ఓటు హక్కు ఉంటే బాగుండేదేమో. ఎందుకంటే వారి ఓటు కోసమైనా వారి హక్కులను కాపాడేందుకు నేతల నుండి బలమైన రక్షణ ఉండేది. బాల కార్మికుల నిర్మూలనకు మరింత పటిష్ఠమైన చట్టాలు వచ్చేవి, బాలలు చదువుకునేందుకు, ఎదిగేందుకు మరిన్ని ప్రోత్సహకాలు లభించేవి. ఇలా సంవత్సరానికోసారి బాల కార్మికుల గురించి చర్చించుకోవాల్సిన అవసరం రాకపోయేది.

ప్రతీ ఏడాది జూన్ 12న ‘ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం’గా నిర్వహిస్తారు. బాల కార్మికులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం దీని ముఖ్యఉద్దేశ్యం. “ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల నిర్మూలన, బాలలకు సార్వత్రిక సామాజిక రక్షణ” అనే థీమ్ తో ఈ ఏడాది బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం నిర్వహించాలని, ఇందుకోసం ప్రపంచ దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని ఐక్యరాజ్య సమితి ఆధీనంలోని అంతర్జాతీయ కార్మిక సంస్థ పిలుపునిచ్చింది.

ప్రపంచవ్యాప్తంగా 152 మిలియన్ల మంది బాలలు ఇంకా కార్మికులుగానే ఉన్నారని, వీరిలో 72 మిలియన్ల మంది బాలలు అత్యంత ప్రమాదకర విధులను నిర్వహిస్తున్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక వెల్లడించింది. బాల కార్మికులకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ఉద్యమాన్ని నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఐరాస 2002లో బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. ఈ రోజున అన్ని అన్ని దేశాల ప్రభుత్వాలు, స్థానిక అధికారులు, పౌర సమాజం అలాగే వివిధ అంతర్జాతీయ సంస్థలు బాల కార్మికులను పని నుంచి విముక్తి చేసి వారికి సరైన ఆర్థిక, సామాజిక భరోసాను కల్పించే దిశగా అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని ఐరాస సూచించింది.

ఒకవేళ బడిలో చేరిన బిడ్డా, చేర్పించిన తల్లిదండ్రులూ ఈ దాడినంతా ఎలాగో ఒక లాగున తట్టుకొని నిలబడ్డా ఊళ్ళో వాతావరణం మాత్రం వాళ్ళని వెనక్కు లాగుతూనే వుంటుంది. తరతరాలుగా తాము చేస్తున్న పనినే చెయ్యమని, పిల్లల్ని పనికి పంపడమే మంచిదని లోలోపల కెలికేలా చేస్తుంటుంది.



బాలలు కార్మికులుగా మారడానికి ప్రధాన కారణాలు ఒకటి పేదరికం కాగా, మరొకటి వారిని చేరదీసేవారు ఎవరూ లేకపోవడం. దీంతో గత్యంతరం లేక ఆ బాలలు తమ కడుపు నింపుకోవడానికి పనుల్లో చేరడం తప్ప వేరే గత్యంతరం లేకుండా పోతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వాలు పేదరికాన్ని నిర్మూలించాలి, సమాజం చొరవ తీసుకోవాలి బాలల్ని పనుల్లో పెట్టుకోకుండా వారికి అందమైన బాల్యాన్ని అందించాలి. అప్పుడే బాల కార్మికులు లేని సమాజం సాధ్యమవుతుంది.

పిల్లలందరూ పనిలో కాదు - బడిలో ఉండాలి” అనే నినాదంపై అందరూ కలిసి “పనిచేస్తే ప్రస్తుతం మన ముందున్న పెద్ద సమస్య అయిన “బాలకార్మిక వ్యవస్థ” ను నిర్మూలించడం సాధ్యమవుతుంది. అప్పుడు పిల్లలు వారి బాల్యపు హక్కు ను ఆదనంగా గడుపుతారు.



శ్రీలత వీరవెల్లి
ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్
నేరేడుచర్ల

# మొదట విడతలో ఇళ్లు..! రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..!!

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, జూన్ 8 (జనంసాక్షి) :** అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు....రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇళ్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు తీరుస్తానన్నారు.రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారుఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి తో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు విద్యా, వైద్యం ఉపాధి పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి..

### జిల్లా విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయండి..

### ఎం. ధర్మనాయక్, భూక్యా వీరభద్రం



**ఖమ్మం టౌన్,జూన్ 8 (జనంసాక్షి) :** రాష్ట్రంలో అన్ని రకాలుగా వెనకబడ్డ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం. ధర్మనాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆన్ లైన్ లో జిల్లా అధ్యక్షులు బాణోతు బాలాజీ అధ్యక్షతన జరిగినది. గిరిజన తండాలో ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించి తగిన స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలో ఇంగ్లీష్ విద్య అందించాలని కోరారు. గురుకుల లో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని, విద్యా సంస్థలో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో గత సంవత్సరం గిరిజన సంఘం చేసిన సర్వేలో అనేక సమస్యలు వెలుగులో వచ్చాయని వాటిని గత ప్రభుత్వం పరిష్కరించలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్య అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని నకిలీ విత్తనాలు అరికట్టి గిరిజన రైతులకు పూర్తిస్థాయి సబ్సిడీలో విత్తనాలు సరఫరా చేయాలని, గిరిజన తండాలో అంటురోగాలు వ్యాపించకుండా వైద్యం ప్రతి గిరిజనుడికి అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈనెల 10న గిరిజన సంఘం జిల్లా విస్తృత సమావేశం ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో జరుగుతుందని సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్, బానోతు బన్సిలాల్ భూక్యా కృష్ణ నాయక్, అజ్మీరా శోభన్ నాయక్, బాధావత్ శ్రీను, తేజావత్ కృష్ణ కాంత్, బానోతు హరిచంద్, మూడ్ గన్యా నాయక్, గుగులోత్ వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



**నల్గొండటౌన్, జూన్ 08(జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) నిర్వహిస్తున్న గ్రూప్ -ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో మొత్తం 16899 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సూచించారు.

**అభ్యర్థులకు సూచనలు:**

పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు పరీక్షా కేంద్రం గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు.

ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.

హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించక పోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసిఉంటుంది. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు.ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు బీఆర్ఎస్ అహంకారానికి చెంపపెట్టు

### సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**చుంచుపల్లి, జూన్ 9 (జనంసాక్షి):** తెలంగాణ గొంతుకగా మారి ఎన్ని ఇబ్బందులు వచ్చిన వెనుకడుగు వేయకుండా కెసిఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనను, బీఆర్ఎస్ నాయకుల ఆగడాలను నిలదీసిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి ఆయన్ని ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టభద్రులకు, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి, పొత్తు ధర్మం పాటించి సహకరించిన సిపిఐ, సిపిఎం, టిజెఎస్, టీడీపీ శ్రేణులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న విజయంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందన్నారు. అందరి సమిష్టి కృషి, సహకారంతోనే మల్లన్నకు ఈ విజయం దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల క్షేత్రస్థాయి ప్రచారంతో పాటుగా మిత్రపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం మల్లన్న గెలుపు కోసం ఎంతో శ్రమించారని కొనియాడారు. పట్టభద్రుల, నిరుద్యోగుల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా మల్లన్న పనిచేస్తారని చెప్పారు.

# ప్రజాస్వామ్యంలో ప్రజలే విజేతలు..

### సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం రూరల్, జూన్ 8 (జనంసాక్షి) ప్రజాస్వామ్యంలో ప్రజలే విజేతలని మరోసారి రుజువైందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండలం కమిటీ సమావేశం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి.మోహన్ రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నున్నా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికై నియంతల్లా,రాజ్యాధిపతుల్లా పాలిస్తే ఎన్నికల్లో ప్రజలు తగు రీతిలో గుణపాఠం చెబుతారన్నారు.తెలంగాణలో కేసీఆర్,ఆంధ్రాలో జగన్,కేంద్రంలో నరేంద్ర మోదీ తమను తాము చక్రవర్తుల్లా,నియంతలుగా భావిస్తూ అప్రజాస్వామిక పద్ధతుల్లో పాలించబట్టే ప్రజలు ఎన్నికల్లో సరైన సమాధానం చెప్పారన్నారు.కేంద్రంలో మోడీ చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు అధికారంలోకి వచ్చాడని,తెలుగు రాష్ట్రాల వల్లనే మరోసారి మోదీ అధికారం చేపడుతున్నారని వివరించారు.ప్రజల ద్వారా ఎన్నుకున్న పాలకులు ప్రజలకు సేవలు చేయాలి కానీ,ప్రజల గొంతు నొక్కడం,ప్రతిపక్ష పార్టీలను అణచివేయాలని చూడడం చేస్తే ప్రజలు తిరగబడతారని అది ఎన్నోసార్లు ఆచరణలో రుజువైందని తెలిపారు.ఎమర్జెన్సీ విధించిన ఇందిరాకు,ధర్నా చౌక్ లు ఎత్తేసిన కేసిఆర్ కు,ప్రజలను,ప్రతిపక్ష పార్టీలను హింసించిన జగన్ కు,రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన మోడీకి ప్రజలు తగురీతిలో గుణపాఠం చెప్పారని తెలిపారు.నూతనంగా ఎన్నికైన పాలకులైన ప్రజలను ఆదరించాలని,ప్రతిపక్ష పార్టీలను గౌరవించాలని,ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపిన ప్రతిపక్ష పార్టీల నాయకులపై తప్పుడు కేసులు పెట్టకుండా పాలన సాగించాలని కోరారు.లేనిపక్షంలో ప్రజలు తగురీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.మోడీ సంస్కారవంతుడైతే ప్రధాని పదవిని చేపట్టకుండా ఇంకొకరికి కట్టబెట్టాలని తెలిపారు.బిజెపి ఒంటరిగా అధికారంలో రాకపోవడంతో ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.ఇప్పటికైనా పాలకులు బుద్ధి తెచ్చుకొని జనరంజక రీతిలో పాలన అందించాలని కోరారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసే ఎర్రజెండాలపై అబద్ధాలు,దుష్ప్రచారాలు,ఎన్ని కుట్రలు పన్నిన ప్రజల నుంచి ఎర్రజెండాను దూరం చేయలేరన్నారు.రాబోయే రోజుల్లో ఎర్రజెండాకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుగ్గవీటి సరళ,మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,మండల ఇన్చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,రంజాన్ పాషా,మండల కమిటీ సభ్యులు ధనియాకుల రామయ్య,తాటి వెంకటేశ్వర్లు,పొన్నం వెంకటరమణ,కారుమంచి గురవయ్య,వడ్లమూడి నాగేశ్వరరావు,భూక్య కృష్ణ,చిలువేరు బాబు,ఏటుకూరి ప్రసాదరావు,నంబూరి మంగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు కట్టారు.. మిగతావారు మరిచారు..

### నిరుపయోగంగా పడి ఉన్న ప్రభుత్వ భవనం..

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఏర్పడింది..

**కొత్తగూడెం, జూన్ 9 (జనంసాక్షి) :** లక్ష్మీదేవిపల్లి మండలం లోని ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీలో 2012 సంవత్సరంలో ప్రస్తుత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అప్పుడు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ప్రజలు సబ్ పి హెచ్ సి సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని ఆదివాసి గిరిజన ప్రజలందరికీ ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన గర్భిణీ మహిళలు టీకాల కోసం రేగళ్ల పంచాయితీకి వెళ్లవలసి వస్తుందని ఆనాటి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి ప్రజల సమస్య తీర్చాలని వినతి పత్రం ఇవ్వడంతో ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి పంచాయతీ ప్రశాంత్ నగర్ లో సబ్ పి.హెచ్.సి భవన నిర్మాణానికిప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం చేసిన ఏడాదిలోనే ఎన్నికలు రావడంతో భవన నిర్మాణం మరుగున పడిపోయింది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. ఎవరికి ఫిర్యాదు చేసిన ఏ అధికారి ఏ రాజకీయ నాయకుడు పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మళ్లీ ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గెలవడంతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి పేద ఆదివాసి గిరిజన ప్రజలకు వైద్యం అందేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# గుట్టుగా.. గుట్కా దందా..

### గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న గుట్కా దందా.

### అధికారులు దాడి చేసిన అరుదుగా లభిస్తున్నాయి..



**దమ్మపేట జూన్ 8 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం గుట్కాలను నిషేధించిన విషయం అందరికీ తెలిసిందే ఈ కార్యచరణను పోలీసు వారు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి మండల పరిధిలోని గ్రామాలలో షాపులపై తనిఖీలు నిర్వహించి గుట్కాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. కానీ కొందరు షాపుల వారు ఇదే అదునుగా చూసుకుని ఐదు రూపాయల విలువచేసే గుట్కా అంబర్ కైని తదితర నిషేధిత గుట్కాలపై 20 నుంచి 40 రూపాయలు వరకు అదనంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ సహాయంతో పోలీసు వారు ఎంత నిగ ఏర్పాటు చేసిన గుట్టుచప్పుడు కాకుండా గుట్కాలను యదేచ్చ గా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటి మాయలో పడి యువత ఆరోగ్యం చెడిపోతున్న వ్యాపారస్తులకు ఈ గుట్కా దందా కాసుల వర్షం కురిపిస్తుండటంతో యువత ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి కొందరు షాపు యజమానులు డబ్బును గట్టిగా దండుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

# మృగశిర కార్తె ప్రభావంతో చేపలకు భారీ డిమాండ్..

### చేపలు కొనేందుకు క్యూ కట్టిన జనాలు



భూదాన్ పోచంపల్లి, జూన్ 08 (జనం సాక్షి ): మృగశిర కార్తె రోజున చేపలు తినడం పూర్వ కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న క్రమంలో మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని ప్రజల విశ్వాసం. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శనివారం నాడు మార్కెట్లో పలు రకాల చేపలకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. పట్టణంలోని ప్రజలు చేపలు కొనేందుకు క్యూ కట్టారు.

# పెద్ద ఆసుపత్రిలో వైద్య సేవలు అన్ని ప్రైవేట్ మయం..

### అన్ని రకాల ఆంటీబయాటిక్ టాబ్లెట్స్ ప్రవేట్ ఫార్మసీ లతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్న ,చూసి చూడనట్టు వ్యాహరిస్తున్న సూపర్డెంట్ , డి ఎం హెచ్ ఓ



**ఖమ్మం బ్యూరో,జూన్ 8 (జనంసాక్షి)** స్కానింగ్ రేడియాలజిస్ట్ లేదని పేరుతొ రోజు కి 50 మంది ని మాత్రమే స్కానింగ్ తీసి,అత్యవసరమైతే బయట తీయించుకొని రండి అంటూ ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తున్న సిబ్బంది.పివైయల్,పిఓడబ్ల్యూ బృందం పెద్ద ఆస్పత్రి సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి..ఈ సందర్భంగా %ఝా% రాష్ట్ర అధ్యక్షులు, %ఖూ% ప్రదీప్, %ూూఔ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %జ౧% శిరోమణి లు మాట్లాడుతూ....రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు వివిధ ప్రాంతాల నుండి వైద్య సేవల కోసం పెద్ద ఆస్పత్రికి వస్తే ( గవర్నమెంట్ హాస్పిటల్ ఖమ్మం ) వైద్య సేవలు అందించాల్సిన వైద్య అధికారులు వివిధ రకాల టెస్టులు రాసి అందులో కొన్ని మాత్రమే అక్కడ ల్యాబ్ లో చేసి థైరాయిడ్ లాంటి టెస్టులు బయట చేయించుకొని రండి అంటూ ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తున్నట్టు, హాస్పిటల్ కి వచ్చిన జనం వా పోతున్నారు..రోడ్డు ప్రమాదాలు జరిగి హాస్పటల్ కి వస్తే తలకి దెబ్బలు తగిలితే ఒక్కరోజు గడిస్తే గాని స్కానింగ్ తీసే పరిస్థితి లేదని, రేడియాలజిస్ట్ లేదనే కారణంతో రోజుకి 50 నుండి 100 కేసులకు మాత్రమే స్కానింగ్ తీసి మిగతా వాళ్ళని రేపు రండి లేదంటే బయట ప్రైవేట్ ల్యాబ్ లలో తీయించుకోండి హాస్పటల్ నుండి ప్రైవేటు హాస్పిటల్ కి పొమ్మను లేక పొగ పెట్టినట్టు బలవంతంగా వెళ్లగొడుతున్నారని, స్కానింగ్ లో టెస్ట్ లు అయిపోయిన తర్వాత మందులు రాయించుకొని ఫార్మసీ కి వెళ్తే అక్కడ బి కాంప్లెక్స్ లు, పారాసెట్మల్స్, దగ్గు జలుబులు కి తప్ప యాంటీబటిక్స్ రాస్తే బయట తీసుకోండి అంటూ ప్రైవేట్ ఫార్మసీలకు పంపుతున్నారని, పరిశుభ్రత, శానిటేషన్, తుతూ మంత్రంగా నడిపిస్తున్నారని ఇలా అనేక సమస్యలు పెద్ద ఆస్పత్రిలో (గవర్నమెంట్ హాస్పిటల్) %ఝా -ూూఔ% బృందం సర్వేలో వెల్లడయ్యాయని వారు అన్నారు....ఈ సర్వే కార్యక్రమం లో %ూూఔ% జిల్లా అధ్యక్షులు గోకినపల్లి లలిత, రాష్ట్ర నాయకులు ఝాన్సీ, శోభా %ఝా% జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విపణి

# ఆ 1500 మంది విద్యార్థుల గ్రేస్ మార్కుల్ని సమీక్షిస్తాం

## ఎన్టీఏ డీజీ

దిల్లీ: వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష (2024)లో 67 మందికి ప్రథమ ర్యాంకు రావడంపై నిరసనలు వ్యక్తమవుతోన్న వేళ కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు వెల్లువెత్తడంతో యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని నిర్ణయించింది. ఈ కమిటీ వారం రోజుల్లో సిఫారసులతో నివేదిక ఇస్తుందని ఎన్టీఏ డీజీ సుబోధ్‌కుమార్ సింగ్ తెలిపారు. 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కుల్ని కమిటీ సమీక్షిస్తుందని.. ఆ తర్వాత వారి ఫలితాలను సవరించే అవకాశం ఉంటుందన్నారు.

గ్రేస్ మార్కులు ఇవ్వడం వల్ల పరీక్ష అర్హతా ప్రమాణాలపై ఎలాంటి ప్రభావం ఉండదన్న సుబోధ్ కుమార్ సింగ్ .. ఆ అభ్యర్థుల ఫలితాల్ని సమీక్షించడం ద్వారా అడ్మిషన్ ప్రక్రియపైనా ఏ ప్రభావమూ చూపదని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల్ని ఆయన ఖండించారు. పేపర్ లీక్ కాలేదని, అవకతవకలేమీ జరగలేదన్న ఆయన దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్ష సమగ్రతకు ఎలాంటి భంగం వాటిల్లలేదని స్పష్టంచేశారు. %చీజజు=%పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో ఇచ్చిన గ్రేస్ మార్కుల వల్లే ఆ విద్యార్థులు అధిక మార్కులు సాధించడానికి కారణాలని వివరించారు. అయితే, ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహిస్తారా? లేదా అనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ఈ అంశంపై నిర్ణయం కమిటీ సిఫారసులను బట్టి ఉంటుందన్నారు.




## బ్యాంకుఖాతా కేవైసీ ఆన్‌లైన్‌లో

# సులువుగా చేసుకోండిలా..

బ్యాంకులో ఖాతా ఉన్నా.. మ్యూచువల్ ఫండ్‌లో మదుపు చేస్తున్నా.. ఇతర ఆర్థిక కార్యకలాపాలు సజావుగా జరగాలన్నా కేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి) వివరాలు తెలియజేయడం తప్పనిసరి.

కస్టమర్ల ఖాతాకు భద్రతను పెంచడంతో పాటు, మోసాలను నివారించడంలో భాగంగా బ్యాంకులు కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కోరుతుంటాయి. ఈ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో తెలియక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ప్రస్తుతం అనేక బ్యాంకులు తమ కస్టమర్లకు కేవైసీ వివరాలు ఆన్‌లైన్‌లోనే అప్‌డేట్ చేసుకునే సదుపాయాన్ని అందిస్తున్నాయి. బ్యాంక్ పోర్టల్‌లోకి వెళ్లి సులువుగా కేవైసీని అప్‌డేట్ చేసుకోవచ్చు. బ్యాంకును బట్టి ఈ ప్రక్రియలో చిన్న చిన్న మార్పులుంటాయి. ప్రధాన బ్యాంకుల్లో ఈ ప్రక్రియ ఎలా ఉంటుందో ఇక్కడ చూద్దాం..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఎస్‌బీఐ ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి My Accounts & Profile సెక్షన్ కింద కనిపించే Update KYCపై క్లిక్ చేయాలి. ఎస్‌బీఐ అకౌంట్‌ను ఎంచుకొని Next పై క్లిక్ చేసి మీరు సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. హెచ్‌డీఎఫ్‌సీ: హెచ్‌డీఎఫ్‌సీలో రీ- కేవైసీని వెబ్‌సైట్‌లోనే సులువుగా చేసుకోవచ్చు. పోర్టల్‌లోని వ్యక్తిగత విభాగంలో దీనికి సంబంధించిన లింక్ ఉంటుంది. లేదంటే బ్యాంక్ నుంచి సంబంధిత ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నింపి, పత్రాలు జోడించి దగ్గర్లోని బ్యాంకు శాఖకు పంపించాలి. లేదంటే నేరుగా బ్యాంకు శాఖలో అందించొచ్చు.ఐసీఐసీఐ: ఐసీఐసీఐ నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. ఒకవేళ మీ కేవైసీ అప్‌డేట్ చేయాల్సిఉంటే స్క్రీన్‌పైనే చూపిస్తుంది. అక్కడే కనిపించే ఆథరైజేషన్ బాక్స్‌పై టిక్ చేసి Update Through Document Upload ఆప్షన్‌ను ఎంచుకోండి.




వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేసి పాన్ కార్డ్‌ను అప్‌లోడ్ చేయాలి. చిరునామా వివరాలను కూడా అక్కడే మార్చుకోవచ్చు.

కెనరా బ్యాంక్: లాగిన్ వివరాలతో కెనరా బ్యాంక్ వెబ్‌సైట్లో లాగిన్ అవగానే services కింద కనిపించే Re-KYC పై క్లిక్ చేసి వివరాలు అప్‌డేట్ చేసేయొచ్చు.యెస్ బ్యాంక్ అయితే.. బ్యాంక్ పోర్టల్‌లో లాగిన్ అవ్వగానే రీ-కేవైసీని పాప్-అప్ ఉంటుంది. ఆధార్ అథెంటికేషన్‌లో కేవైసీ పూర్తి చేయొచ్చు. చిరునామాల్లో ఏవైనా మార్పులున్నా చేసుకోవచ్చు. పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, భారత ప్రభుత్వం జారీ చేసిన ఈ- ఆధార్ లెటర్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, NREGA జారీ చేసిన జాబ్‌కార్డ్ లను చిరునామా, ఐడీ ప్రూఫ్‌గా అంగీకరిస్తారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.30 | ₹ 4.32 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹67,600 (22 క్యారెట్లు) | ₹73,750 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹68,400 (22 క్యారెట్లు) | ₹74,620 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹100,500

# చెల్లింపుల్లో వైఫల్యానికి బ్యాంకులదే లోపం




ముంబయి: డిజిటల్ చెల్లింపుల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు బ్యాంకులే కారణమని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. దీనికి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ), నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వ్యవస్థలకు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. 'యూపీఐ చెల్లింపుల్లో అంతరాయాలకు కారణాలను విశ్లేషించడానికి ప్రతి ఒక్క సంఘటననూ ఆర్‌బీఐ అధికారులు అధ్యయనం చేస్తారు. ఇందులో యూపీఐ, ఎన్‌పీసీఐ వ్యవస్థల్లో ఎలాంటి సమస్యలూ కనిపించలేదు. సమస్య బ్యాంకు వైపు నుంచే వస్తోంది. దీనిపై మేమూ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు. అంతరాయాలపై పరిశోధిస్తున్నప్పుడు ఆర్‌బీఐ బృందాలు ఎన్‌పీసీఐ వ్యవస్థనూ తనిఖీ చేస్తాయని ఆయన పేర్కొన్నారు. బ్యాంకులు తమ డిజిటల్ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సిస్టమ్ డౌన్‌లాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలనే విషయంలో ఆర్‌బీఐ చాలా కఠినంగా వ్యవహరిస్తోందని, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో బయటపడిన లోపాల్లాంటివి గుర్తిస్తే, బ్యాంకులపై ఆంక్షలు విధిస్తున్నామని వివరించారు. సాంకేతిక వ్యవస్థల పటిష్ఠత కోసం బ్యాంకులు తగిన స్థాయిలో పెట్టుబడులు పెడుతున్నాయని, వ్యాపార వృద్ధికి అనుగుణంగా ఐటీ వ్యవస్థల్లో వేగం పెంచేలా చూసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సాంకేతికతపై ఎంత ఖర్చు చేసేదీ బ్యాంకుల ఇష్టమని, అదే సమయంలో విపత్తు వచ్చినప్పుడు రికవరీ వ్యవస్థలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని బ్యాంకులకు సూచించారు.

వడ్డీ రేట్ల విషయంలో పారదర్శకత ఉండాలి: యూపీఐ లైట్ ద్వారా నెలకు కోటికి పైగా లావాదేవీలు జరుగుతున్నాయని, ఇవి పెరిగే కొద్దీ బ్యాంకు సర్వర్లపై ఒత్తిడి తగ్గుతుందని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రబి శంకర్ తెలిపారు. కొన్ని సంస్థలు అధిక వడ్డీ రేట్లను వసూలు చేస్తున్నాయనే ప్రశ్నకు మరో డిప్యూటీ గవర్నర్ జెస్వామినాథన్ స్పందిస్తూ.. వడ్డీ వసూలు విషయంలో పారదర్శకత పాటించాలని, సహేతుకంగా ఉండాలని తమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని సంస్థలు అధిక వడ్డీలను విధిస్తున్నాయని.. అందువల్ల మొత్తం ఆర్థిక వ్యవస్థ ఇలాగే ఉందని చెప్పలేమన్నారు. కొన్ని బ్యాంకులు కీలక ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు ఇవ్వడం లేదని, వీటిపై నియంత్రణ సంస్థ తనిఖీలు చేస్తోందని ఆర్‌బీఐ గవర్నర్ దాస్ వివరించారు.

## మొబైల్ ఫోన్ విడిభాగాలపై

# 10% కస్టమ్స్ సుంకం



దిల్లీ: మొబైల్ ఫోన్ డిస్‌ప్లే అసెంబ్లింగ్ కోసం ఉపయోగించే విడిభాగాలైన టచ్ ప్యానెల్, కవర్ గ్లాస్, ఎల్‌ఈడీ బ్యాక్‌లైట్ వంటి వాటిపై 10% దిగుమతి సుంకం విధిస్తున్నట్లు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు(సీబీఐసీ) శుక్రవారం స్పష్టం చేసింది.ఫ్రేమ్, సిమ్ ట్రే, పవర్/వాల్యూమ్ బటన్ వంటి సైడ్ బటన్‌లపైనా 10% కస్టమ్స్ సుంకం వర్తిస్తుంది. తాజా నిర్ణయం పరిశ్రమకు పెద్ద ఊరట అని, అనవసర గందరగోళం ఇక ఉండదని ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రో అన్నారు.

# నదిలో మునిగి రష్యాలో నలుగురు భారతీయ వైద్య విద్యార్థుల మృతి


మాస్కో:
రష్యాలో విషాదం చోటుచేసుకుంది. భారత్‌కు చెందిన నలుగురు వైద్యవిద్యార్థులు ప్రమాదవశాత్తు వోల్?వ్ నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలను వెలికి తీయగా.. మిగతా వాటి కోసం గాలిస్తున్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ సమీపంలోని యారోస్లావ్ ది వైస్ నోవ్‌గొరోడ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్న కొందరు విద్యార్థులు బుధవారం తమకు సమీపంలోని వోల్?వ్ నది ఒడ్డుకు వాకింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో ఓ విద్యార్థిని ప్రమాదవశాత్తూ నీటిలో జారిపడింది. ఆమెను కాపాడేందుకు నలుగురు విద్యార్థులు నదిలోకి దిగారు. ఈ ప్రయత్నంలో ముగ్గురు విద్యార్థులు కొట్టుకుపోగా ఓ అమ్మాయిని స్థానికులు కాపాడారు. మృతులను మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాకు చెందిన హర్షల్ అనంత్‌రావ్, జీషన్ పింజారీ, జియా పింజారీ, మాలిక్ మహమ్మద్ యాకూబ్‌లుగా గుర్తించారు.

## ఆయుధాలను ఆపినందుకు


# క్షమించండి

## ఉక్రెయిన్ అధ్యక్షుడికి తెలిపిన బైడెన్‌మీ ప్రత్యర్థులకు ఆయుధాలిస్తాం: పుతిన్

పారిస్: ఉక్రెయిన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ క్షమాపణలు చెప్పారు.ఆయుధాలకు అవసరమైన నిధులను సకాలంలో పంపించకపోవడంతో ఖర్కివ్‌లో రష్యా ఆక్రమణలు కొనసాగాయని, అందులో తన బాధ్యత కూడా ఉందని అన్నారు. అమెరికా కాంగ్రెస్‌లో విభేదాల కారణంగా ఉక్రెయిన్ ఆయుధ ప్యాకేజీ కొన్ని నెలల పాటు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆమోదం పొందింది. అయితే ఆ సమయంలో రష్యా దూకుడు పెంచింది.ముఖ్యంగా ఖర్కివ్ లోని చాలా ప్రాంతాలను ఆక్రమించింది. రెండో ప్రపంచయుద్ధానికి సంబంధించిన డీ డే ఉత్సవాల్లో హాజరయ్యేందుకు పారిస్ వచ్చిన బైడెన్‌ను జెలెన్‌స్కీ కలిశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు క్షమాపణ చెప్పారు. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని అభయమిచ్చారు.మరోవైపు అమెరికా, దాని మిత్ర పక్షాల ప్రత్యర్థులకు ఆయుధాలు సరఫరా చేసే అంశాన్ని రష్యా పరిశీలిస్తోందని మరోసారి పుతిన్ హెచ్చరించారు. ఏయే దేశాలకు లేదా సంస్థలకు ఈ ఆయుధాలను రష్యా పంపించనుందన్న విషయాన్ని పుతిన్ వెల్లడించలేదు. "వారు (పాశ్చాత్య దేశాలు) పంపిన ఆయుధాలు ఉక్రెయిన్ మాపై ఉపయోగిస్తే మాకు కూడా అలా చేసే హక్కు ఉంటుంది" అని రష్యా అధ్యక్షుడు పేర్కొన్నారు.



# అత్యాచారాలు, హత్యలు జరిగినా మీకు ఫర్వాలేదా?: కంగనా ఆగ్రహం



బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ను చండీగఢ్ విమానాశ్రయంలో ఓ సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే.దీనిపై నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమెకు మద్దతుగా నిలవగా.. మరికొందరేమో కానిస్టేబుల్ చర్యను సమర్థిస్తున్నారు. ఈ క్రమంలోనే దాడి ఘటనపై మరోసారి స్పందించిన కంగనా.. ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ఇక అత్యాచారాలు, హత్యలు జరిగినా మీకేం ఫర్వాలేదా?' అంటూ కానిస్టేబుల్‌కు మద్దతిచ్చిన వారిని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు."అత్యాచారానికి పాల్పడినవాడు.. హంతకుడు.. దొంగ.. ఇలా నేరం చేసినవారు ఎవరైనా భావోద్వేగ, మానసిక, ఆర్థికపరమైన కారణాలు చెబుతుంటారు. కారణం లేకుండా ఏ నేరం జరగదు. అయినా సరే చేసిన నేరానికి వారిని దోషిగా తేల్చి శిక్ష విధిస్తారు. అలా కాదని చట్టాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడిన క్రిమినల్స్ భావోద్వేగాలకు విలువిస్తే.. అనుమతి లేకుండా ఓ వ్యక్తి శరీరాన్ని తాకడం, వారిపై దాడి చేయడం వంటి ఘటనలను మీరు సమర్థిస్తే.. అత్యాచారాలు, హత్యల వంటివి జరిగినా మీకేం ఫర్వాలేదనే అర్థం. మీలాంటివారు మీ మానసిక పరిస్థితిపై మరింత దృష్టిపెట్టుకోవాలి. యోగా, ధ్యానం చేయండి. లేదంటే జీవితం చేదు అనుభవంగా మారుతుంది. పగ, ద్వేషం, అసూయతో ఉండకండి. వాటినుంచి ఇకనైనా విముక్తి పొందండి" అని కంగనా రాసుకొచ్చారు.గత గురువారం దిల్లీ విమానాశ్రయంలో కంగనకు ఈ చేదు అనుభవం ఎదురైంది. భద్రతా తనిఖీ చేసుకొని ముందుకువెళుతున్న కంగనను అక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ చెంపపై కొట్టారు. దీంతో భద్రతా అధికారులు కంగన చుట్టూ వలయంగా ఏర్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. సాగు చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీ సరిహద్దుల్లో గతంలో ఆందోళన నిర్వహించిన మహిళా రైతుల విషయంలో కంగన అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకే కొట్టానని ఆ కానిస్టేబుల్ చెప్పారు. ఈ ఘటనపై బాలీవుడ్ ప్రముఖులు స్పందించకపోవడంపై కంగనా ఆగ్రహం వ్యక్తంచేశారు.

# అమెరికాలో ఎండలు భగభగ



రీనో: అమెరికాలోని నైరుతీ రాష్ట్రాలను భానుడి ప్రచండతాపం బెంబేలెత్తిస్తోంది. ఆగ్నేయ క్యాలిఫోర్నియా మొదలుకొని అరిజోనా, నెవడా రాష్ట్రాల వరకు గురు, శుక్రవారాల్లో పగటి ఉష్ణోగ్రత 43 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంది.నెవాడా రాష్ట్రంలోని లాస్ వేగాస్‌లో శనివారం కూడా వేడి గాలులు కొనసాగనున్నాయి. నైరుతి అమెరికాలో వేసవి మొదలుకావడానికి ఇంకా రెండు వారాల వ్యవధి ఉన్నా సూర్య ప్రతాపం ముందే మొదలైంది. ఫీనిక్స్ పట్టణంలో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదై కొత్త రికార్డు నెలకొల్పింది. 2016లో ఇక్కడ నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రత 44 డిగ్రీలు.ఫీనిక్స్‌లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ సభకు వచ్చిన వారిలో 11 మంది వడదెబ్బ తగలడంతో ఆస్పత్రిలో చేర్చాల్సి వచ్చింది. నెవడా రాష్ట్రంలోని రీనో నగరంలో సాధారణంగా 27 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. గురువారం అక్కడ 37 డిగ్రీలు నమోదైంది. అరిజోనా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కొనసాగనున్నది.

# పుణె కారు ప్రమాద ఘటన.. నిందితుడి కుటుంబం రిసార్ట్‌పైకి బుల్డోజర్



సతారా: మహారాష్ట్రలోని పుణెలో ఇటీవల ఓ టీనేజర్ మద్యం తాగి, లగ్జరీ కారును ర్యాష్‌గా నడిపి ఇద్దరి మృతికి కారణమైన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.ఈ ఘటనలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ క్రమంలో నిందితుడికి సంబంధించి మరో వార్త బయటికొచ్చింది. ఆ టీనేజర్ కుటుంబానికి చెందిన ఓ రిసార్ట్‌లో అక్రమ కట్టడాలను అధికారులు శనివారం కూల్చేశారు.మహాబలేశ్వర్ లోని మల్కంపేట్ ప్రాంతంలో నిందితుడి కుటుంబానికి 'ఎంపీజీ క్లబ్' పేరుతో ఓ రిసార్ట్ ఉంది. అందులో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కొన్ని నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం అందింది. దీనిపై గతవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే స్పందించారు. అవి అక్రమ కట్టడాలు అని తేలితే ఆ రిసార్ట్‌పై చర్యలు తీసుకోవాలని సతారా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.ఈ క్రమంలోనే గతవారం రిసార్ట్ ను అధికారులు సీల్ చేశారు. అనంతరం దీనిపై విచారణ జరపగా ఆ కట్టడాలు అక్రమంగా నిర్మించినట్లు తేలింది. దీంతో శనివారం ఎంపీజీ క్లబ్ వద్దకు బుల్డోజర్ (%దీబశ్రీశ్రీంశీఓవతీ%)ను తరలించారు. అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను కూల్చేసినట్లు అధికారులు వెల్లడించారు.పుణె నగరంలోని సంపన్న స్థిరాస్తి వ్యాపారి కుమారుడు.. మే 19 తెల్లవారుజామున లగ్జరీ కారును వేగంగా నడిపి ఓ బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు టెకీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు కోర్టు విధించిన షరతులతో ఈ కేసు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో తన కుమారుడిని తప్పించేందుకు ఆ వ్యాపారి తీవ్రంగా యత్నించాడని, కుమారుడి రక్త నమూనాలను మార్చేందుకు డాక్టర్‌కు లంచం ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఈ కేసులో నిందితుడితో పాటు అతడి తల్లిదండ్రులు, తాతను పోలీసులు అరెస్టు చేశారు.

## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం



# మోదీకి అభినందనలు చెప్పని పాక్..

ఇస్లామాబాద్:
సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మెజార్టీ సాధించి, మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. మరోసారి నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా దేశాల అధినేతలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. దాయాది దేశం పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందనా రాలేదు. దీనిపై పాక్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జాహ్రా బలోచ్ ఏమన్నారంటే..

"భారత్ ఎన్నికల ప్రక్రియపై మేం మాట్లాడానికి ఏమీ లేదు. ఇంకా అక్కడ అధికారికంగా కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు కాబట్టి.. ఇప్పుడే అభినందనలు చెప్పడం తొందరపాటే అవుతుంది" అని బలోచ్ వెల్లడించారు. నిర్మాణాత్మక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని పాక్ కోరుకుంటుందని చెప్పారు. దాయాది దేశంతో సత్సంబంధాలనే కోరుకుంటున్నట్లు భారత్ కూడా పలుమార్లు చెప్పింది. 'పాకిస్థాన్‌తో చర్చలకు తలుపులు మేం ఎప్పుడూ మూయలేదు. పెద్ద సంఖ్యలో ఉగ్రవాద కేంద్రాలు ఉన్న దేశంతో చర్చించాల్సి వస్తే.. ముఖ్యంగా దాని గురించే మాట్లాడాలి. ఇతరత్రా సమస్యలు ఉన్నా కూడా ప్రధానంగా ఉగ్రవాదంపైనే చర్చ ఉంటుంది" అని ఎస్. జై శంకర్ గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే.

ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో మోదీ ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తిచేశారు. అట్టహాసంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈనెల 5న ఎన్డీయే పార్టీల నేతలు కలిసి నరేంద్రమోదీని తమ నాయకుడిగా ప్రకటించగా శుక్రవారం కూటమి ఎంపీలంతా సమావేశమై ముక్తకంఠంతో ఆమోదముద్ర వేశారు.



## ఎమ్మెల్యే 'ఆది' పరామర్శ

**రుద్రంగి జూన్ 8 (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నర్సింగ్ మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాధురి నర్సింగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గ్రూపు అభ్యర్థులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు

**జగిత్యాల డిపో మేనేజర్ సునీత**



**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి)** జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 నేడు పరీక్ష వ్రాసే అభ్యర్థులందరికీ ఆర్టీసీ బస్సు సేవలు అందిస్తామని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత తెలిపారు.ఆది వారం పరీక్ష వ్రాసే అభ్యర్థులు తమ తమ గ్రామాల నుండి జగిత్యాల చేరుకునేందుకు ఆర్టీసి జగిత్యాల డిపో పక్షాన తగినన్ని బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధర్మారం, ధర్మపురి, రాయికల్, కడెం, జన్నారం, పెగడపల్లి , కరీంనగర్ రూట్లలో బస్సులను నడపనున్నట్లు డిఎం వివరించారు. అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సునీత కోరారు.

## పాఠ్యపుస్తకాలు,యూనిఫాంల పంపిణీ



**ముస్తాబాద్ జూన్ 8(జనంసాక్షి)** ముస్తాబాద్ మండల వనరుల కేంద్రంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాశాఖ నోడల్ అధికారి రాజిరెడ్డి తెలిపారు విద్యార్థులకు నోటుబుక్కులు సైతం పంపిణీ చేయడం జరిగింది. అలాగే జయశంకర్ బడిబాట కార్యక్రమము కూడా ప్రతిరోజు విజయవంతంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు ఇట్టి పుస్తకాలు యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది, మల్లారపు శ్రీకాంత్ రెడ్డి, తుమ్మ రాజేందర్ ,రమాదేవి సిఆర్పిలు దేవరాజు, పరుశరాములు రాజు, జయంతి, ఉపాధ్యాయులు, సాయికుమార్లు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా

**పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై శేఖర్ రెడ్డి**



**ముస్తాబాద్ జూన్ 8(జనంసాక్షి)** డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చి దిద్దేందుకు విలాసాలకు అలవాటైన యువత దృష్టి మళ్లించేందుకు వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని జిల్లా ఎస్పీ ఆ దేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నాం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను తెలంగాణ చౌరస్తా వద్ద పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న సిరిసిల్ల జిల్లాలో కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో సుమారు 60 కంపెనీల సాయంతో వెయ్యి పైన ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు, పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ బీటెక్ ఉత్తీర్ణులైన యువత హాజరు కావాలని అన్నారు

## అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్

**శంకరపట్నం(జనంసాక్షి):** శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ తెలంగాణ స్టేట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా బుర్ర శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్ట్ వ్యవసాపకులు జనగాం శ్రీనివాస్ శనివారం తెలిపారు. కరీంనగర్ పట్ట ణంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి కరీంనగర్ జిల్లా ట్రస్ట్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అధ్యక్షులుగా బుర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సతీష్, సెక్రటరీగా జంగ కొమురయ్య, కోశాధికారిగా కాట రాజేందర్ జాయింట్ సెక్రటరీగా బండి స్వామి, పిఆర్ఓగా కాసర్ల శ్రీనివాస్, వాలంటరీ కమాండెంట్ గా దుస్స సాగర్, ఈసీ మెంబర్లుగా సమ్మిరెడ్డి, రమేష్, శ్రీనివాస్, వేణు, రవి నాగ రాజుతో పాటు మరి కొంతమంది నియామకం చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు సిద్ధార్థ రామ్మూర్తి, తేలు శ్రీనివాస్, విగ్నేష్ ,కళ్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృగశిర కార్తెకు వెళాయే..

మృగశిర కార్తె ప్రారంభం కావడంతో రైతులు నేటి నుంచి ఆశ్విని మొదలుకుని రేవతి వరకు మనకున్న 27 నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తె నిర్ణయం జరుగుతుంది. భారతీయ జ్యోతిష్య సాంప్రదాయం ప్రకారం. ఒక్కో కార్తెలో ఒక్కో విధంగా ప్రకృతిలో మార్పులు జరుగుతుంటాయి. సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించిన నాటినుంచి నైరుతి రుతుపనాలు వస్తాయి. చిరుజల్లులతో రైతులు పంటలపై దృష్టి పెట్టారు. విత్తనాలు ఎరువులు తీసుకోవచ్చు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నా రు రైతులు వాతావరణం ఒక్కసారి చల్లబడ టం, ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకుం టాయి.

- ముస్తాబాద్ (జనంసాక్షి):



## రూ.100 కోట్ల స్కాంలో
# మంత్రి పొన్నం

### రోజుకు రూ.50 లక్షలు సంపాదిస్తున్నారు

- మంత్రిని వెంటనే భర్త రఫ్ చేయాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు



అక్రమంగా తరలిస్తున్న ఫ్లైయాష్ లారీలను అడ్డగించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**హుజరాబాద్,జూన్8 (జనంసాక్షి) :** రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా సంస్థ అధికారులతో కుమ్మక్కై రోజుకు రూ.50 లక్షలు సంపాదిస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శనివారం వే బిల్లు లేకుండా అధిక లోడ్ రూల్ ప్రకారం 32 టన్నులతో పోవాల్సిన లారీలు 80 టన్నులలోడ్ తో వెళ్తున్న ఫ్లై యాష్ లారీలను అడ్డుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. రోజుకి రెండు మూడు వందల ఫ్లై యాష్ లారీలు రామగుండం ఎన్టిపిసి నుంచి ఖమ్మం వైపు వే బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. మంత్రి కనుసనల్లోనే ఈ అక్రమ ఫ్లై యాష్ రవాణా జరుగుతుందన్నారు. ఒక్కో లారీలో సుమారు 70 నుంచి 100 టన్నులు కూడా ఉంటుందని అన్నారు. ఈ రవాణా ద్వారా వందల కోట్ల స్కాం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద స్కామ్ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తి నట్టు ఉందన్నారు. ఇంత పెద్ద స్కాంను లైవ్‌లో పట్టుకున్నామని అన్నారు. ఒక లారీ వెళ్లడానికి సుమారు రూ.25 వేల వరకు ఖర్చు అవుతుందని, అందులో కేవలం 32 టన్నులు వెళ్లడానికి మాత్రమే అనుమతులు ఉంటాయని అన్నారు. 32 టన్నులు మాత్రమే పోవాలి అలాంటిది 70 నుంచి 100 టన్నులతో వరకు తీసుకువెళున్నారని అన్నారు. అక్రమంగా తరలిస్తున్న దానిపై వచ్చే ఆదాయం ఒక్కోలారికి రూ.40వేల వరకు ఉంటుందని రోజుకు రెండు నుంచి 300 లారీలు వెళ్తే సుమారు రూ.50 లక్షలు వరకు అవుతుందని అన్నారు. మంత్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని రోజుకు 50 లక్షలు సంపాదిస్తున్నారని ఇప్పటి వరకు 100 కోట్లు స్కామ్ చేసారని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ ను పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## లాభాల్లో వాటా ప్రకటించాలి

**సంస్థ సీఎండీని కోరిన ఐఎన్‌టీయూసీ చీఫ్**



**గోదావరిఖని(జనంసాక్షి):** సింగరేణి లాభాల వాటా 35శాతం ప్రకటించాలని సీఎండీ బలరాం నాయక్‌ను ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కోరారు.2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు నెలలు గడిచిపోయిందన్నారు.ఎన్నికల కోడ్ ఉండటంతో ఇప్పటి వరకూ ప్రకటించని లాభాల వాటా వెంటనే ప్రకటించాలని సంస్థ సీఎండీ జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో కలసి కోరారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తే రూ.33 వేల కోట్ల బిజినెస్ జరిగిందన్నారు.తద్వారా రూ.2222 కోట్ల లాభాలు వచ్చాయని దానిలో 32శాతం అంటే రూ.711.18 కోట్లు చెల్లించారని జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు.కొత్తగా బలరాం సీఎండీగా బాధ్యతలు చేపట్టాక ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారని తెలిపారు.అందుకు గాను రూ.37 వేల కోట్ల బిజినెస్ జరిగిందని దీనికి కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు.గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈసారి లాభాల వాటా 35శాతం ప్రకటించాలని సీఎండీని కోరారు.గతంలో ఇచ్చిన లాభాల వాటా ఈ క్రింది విధంగా ఉంది. 2014-2015 21శాతం, 2015-2016 23శాతం, 2016-2017 25శాతం, 2017-2018 27శాతం, 2018-2019 28శాతం, 2019-2020 28శాతం, 2020-2021 29శాతం, 2021-2022 30శాతం, 2022-2023 32శాతంగా లాభాల వాటా ఇచ్చారని జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు.

## సరైన అవగాహనే ముఖ్యం

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం:ఎస్ఐ సురేందర్ ..పోస్టర్ విడుదల**



**రామడుగు(జనంసాక్షి):** రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో "సరైన అవగాహనే సైబర్ నేరాలకు నివారణ" అనే అంశంపైన పోస్టర్‌ను రామడుగు ఎస్.ఐ ఎం. సురేందర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని, మోసగాళ్ల చేతులలో చిక్కుకోవద్దని సరైన అవగాహనే సైబర్ నేరాలకు నివారణ అని అన్నారు. అదేవిధంగా ఈ మధ్య కొన్ని వాట్సప్ గ్రూపుల్లో కొన్ని ఫైల్స్ పంపి మాయ చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మనకు పరిచయం లేని వారైనా, తెలిసిన వారైనా మన మొబైల్‌లో అటువంటి యాప్‌లను ముట్టుకోకపోవడం ఉత్తమం అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన అవార్డు గ్రహీత,యువజన సమితి-రామడుగు అధ్యక్షులు గజ్జెల అశోక్ , శ్రీరామోజు సాయి కుమార్, అధ్యక్షులు సన్ రైస్ యూత్ గుండి, బండారి శ్రీకాంత్, బండారి సాగర్, రఘు, గజ్జెల నవీన్ కుమార్, జేరిపోతుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రగామిగా నిలిపాం



**ఎంపీపీ జనగామ శరత్ రావు**

**ముస్తాబాద్ జూన్ 8( జనంసాక్షి):** గత ఐదేళ్లలో గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కేటీఆర్ సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదములో నిలిపామని ఎంపీపీ జనగామ శరత్ రావు అందుకు సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారము జనగామ శరత్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శరత్ రావు మాట్లాడుతూ వచ్చేనెల ఆరవ తారీఖున ప్రస్తుత పాలకవర్గ సభ్యుల పదవీకాలం పూర్తికానిందన్నారు. ఐదేళ్లలో మండలంలోని గ్రామాలను ప్రస్తుత సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో మండలాన్ని ముందు నిలిచామన్నారు. గత ప్రభుత్వము అమలు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా దళిత బంధు బీసీ బందు నిరంతర మిషన్ కాకతీయ మిషన్ భగీరథ గోదావరి ఎత్తిపోతల ద్వారా మిట్ట ప్రాంతాలను చేసిన ఘనత , కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పల్లె ప్రగతి పేరుతో మారుమూల గ్రామాలు పచ్చని పొలాలు వెలిశాయి వైకుంఠ దామాలు ,హరితహారం, పల్లె పకృతి వనము, గ్రామాల్లో నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, 22, గ్రామ పంచాయతీలో ఎంతో అభివృద్ధి కొనసాగింది రహదారులు గ్రామాల్లో సిసి రోడ్లు ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన తెలిపారు. మండల కేంద్రము నుండి దుబ్బాకు వెళ్లే ఐదున్నర కిలోమీటర్ల హదారిని డబల్ రోడ్డుగా మార్చుటకు 14 కోట్లతో టెండర్లు పిలిచి పనులు జరిగే సమయానికి కొత్త ప్రభుత్వము ఆ నిధులను రద్దు చేయడము పట్ల ఆయన నిరసన వ్యక్తం చేశారు. రద్దు చేసిన టెండర్ ప్రక్రియను తొలగించి తిరిగి ఈ రోడ్డును డబుల్ రహదారిగా మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు అంతకుముందు పోతుగల్ పి ఎస్ సి పై జరిగిన చర్చల్లో సాధారణ కానుపులు జరగడంలేదని సభ్యులు అడిగిన ప్రశ్నలకు వైద్యాధికారి స్టాఫ్ నర్స్ లేక, డెలివరీ కేసులు చేయడం లేదని సమాధానం చెప్పారు డాక్టర్ గీత జరగడం లేదని ఇచ్చిన సమాధానం పై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ పై జరిగిన చర్చల్లో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల వివరాల నోటీసు బోర్డుపై వివరించాలని కోరారు అంగన్వాడి భవనాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముస్తాబాద్ గూడెం సెక్టర్ సూపర్వైజర్లను ఎంపీడీవో రాజేంద్ర ఆదేశించారు. ముస్తాబాద్ పట్టణంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి ఇంద్రమ్మ కాలినీలో ప్రభుత్వ పట్టాలు లేకున్నా అక్రమంగా ఇల్లు నిర్మించుకుం టున్నారు ఐదు సంవత్సరాల నుండి ప్రతి జనరల్ బాడీ మీటింగ్ లో తీర్మానం చేయడం అధికారులు మర్చిపోవడం కొనసాగుతూనే ఉన్నది , అధికారుల తీరు మార్చుకోవాలని ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ అగ్రం వ్యక్తం చేశారు ఎంపీపీ , ఎంపీటీసీలకు జెడ్పిటిసీలను సన్మానించారు ఐదు సంవత్సరాల పదవి కాలంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు జెడ్పిటిసి నరసయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు సాదుల్ పప్పా, మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## వ్యాయామ ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన..

**డీఈఓ డి.మాధవి..**

గోదావరిఖని(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లాలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈనెల 9,10వ తేదీలలో ఆదివారం, సోమవారం మండల వనరుల కేంద్రం, పెద్దపల్లిలో నిర్వహించు ధృవపత్రాల పరిశీలనకు ఉదయం 10 గంటల నుండి ఒరిజినల్ సర్వీసు బుక్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంక్ కార్డు, అపాయింట్మెంట్ ఆర్డర్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకొని హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గనిలో ప్రమాదం

**కార్మికుడికి గాయాలు**
**పరామర్శించిన నాయకులు**



**యైటింక్లయిన్ కాలని జూన్ 08 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ -3 లో పవర్ సిస్టంలో జరిగిన ఎలక్ట్రికల్ ప్రమాదంలో బియ్యాన శ్రవణ్ కుమార్ అనే జనరల్ మజ్దూర్ కార్మికునికి ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలు కావడంతో కార్మికున్ని హుటాహుటీన ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.ఈ ప్రమాదం జరిగిన కార్మికున్ని ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, కే. రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, శ్యాంసన్, అన్నరావు, గంధం సాంబశివ రావు, ఏజ్జ రాజయ్య,శెగ్గం శంకర్, ఐఎన్‌టీయూసీ నాయకులు కొత్త సత్యనారాయణరెడ్డి, బీఎంఎస్ నాయకుడు యాదగిరి సత్తయ్య పరామర్శించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఉత్పత్తిపై శ్రద్ధ చూపడంమే కాకుండా కార్మికుల రక్షణపై శ్రద్ధ వహించాలని కోరారు.

## లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం

**న్యాయమూర్తులు డాక్టర్ శ్రీనివాసరావు, మంజుల**




**గోదావరిఖని, జూన్ 8, (జనంసాక్షి):** లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం సాధ్యమని 'ఖని' అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు, గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల అన్నారు.ఈ మేరకు అదనపు జిల్లా న్యాయస్థానం, మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్‌లో శనివారం వేరువేరుగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కక్షలు కార్పణ్యాలతో సాధించేది ఏమీ లేదన్నారు. క్షణిక ఆవేశంతో కేసుల పాలై సమయం డబ్బు వృధా చేసుకోరాదన్నారు. లోక్ అదాలత్‌లో రాజీకుదుర్చుకున్న కేసులకు ఎలాంటి అప్పీళ్లకు అవకాశం ఉండదన్నారు.అనంతరం అదనపు జిల్లా న్యాయ స్థానంలో,మూడు మున్సిఫ్ కోర్టులలో క్రిమినల్, మోటార్ ఆక్సిడెంట్ భీమా వరకట్న వేధింపులు, సివిల్ కేసులలో రాజీకుదుర్చారు.ఇక్కడ మున్సిఫ్ కోర్ట్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు నంది రవీందర్, నహీద ఫర్వీన్ లోక్ అదాలత్ సభ్యులు ఎన్.కిషన్ రావు, గుర్రాల రాజేందర్, కొసనూరి సతీష్, గాదె శ్రీలత సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల బడిబాట



**బోధన్, జూన్ 8 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో శనివారం అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో బడిబాటను నిర్వహించారు. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లల్ని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చేర్పించడంతోపాటు 3 నుండి 6 సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడి సెంటర్లో చేర్చుకునే విధంగా తల్లిదండ్రులను చైతన్యపరిచేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ ఆచన్ పల్లి సూపర్వైజర్ సౌజన్య స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో అందించే సేవలను ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో ఆన్లైన్ సర్వే మరియు గ్రోత్ చేయడం జరుగుతుందని, సున్నా నుండి ఆరు సంవత్సరాల ప్రతీ ఒక్క పిల్లలది హైట్, వెయిట్ తీయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపిం చాలని ఐసిడిఎస్ ఆచన్ పల్లి సూపర్వైజర్ సౌజన్య కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, రేణుక, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

**బోయిన్ పల్లి జూన్ 08 (జానంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో శాలివాహన మండల సంఘం ఎన్నికలు నిర్వహించగా సంఘ సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాలివాహన సంఘం అధ్యక్షునిగా నేల్లుట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షులుగా ఇల్లందు అంజయ్య, ఉపాధ్యక్షులుగా కోరపు మహేందర్, ఎలగందుల రవి ,ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి మల్లేశం ,బెక్కంటి పరశురాములు, కోశాధికారిగా రాచర్ల రాజేశం , కార్యవర్గ సభ్యులుగా మొగిలిపాలెం రాజేశం, ఆవునూరి అంజయ్య ,గంగాధర మలేశం ,నెల్లుట్ల రాజు, నాంపల్లి మల్లేశం, రాచర్ల సత్యనారాయణ ,కోరం నర్సన్న, ఎలగందుల మల్లేశం, విలాసాగర్ శంకరయ్య, సిరికొండ ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో సంఘ సభ్యులు ఎన్నుకున్నందుకు మండల శాలివాహన సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు



## కౌశిక్ రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో..

**బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మునిగంటి సంతోష్**



**సైదాపూర్(జనంసాక్షి):** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత సైదాపూర్ బీసీ సెల్ మాజీ మండల ధ్యక్షులు మునిగంటి సంతోష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్ అని, పదవుల కోసం అధికార వ్యామోహంతో ఇప్పటికీ మూడు పార్టీలు మార్చారంటూ దుయ్యబట్టారు. అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి అయిన కౌశిక్ రెడ్డిని కేసీఆర్ ఈటల రాజేందర్‌పైకి ఉసిగొల్పారని అన్నారు.పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సంతోష్ తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా పార్లమెంటు సాక్షిగా తన ఆవేశాన్ని చూపించరు. అదే ఆవేశంతో తిరుపతి రైలు,మాత శిశు హాస్పిటల్,ఎఫ్ఎం రేడియో, కేంద్రీయ విద్యాలయం ఇలా ఎంతో అభివృద్ధి జరిగిందని,నీ భార్య,కూతురు నువ్వు ఎన్నికల సమయంలో ప్రజలకు దండం పెట్టి మీరు ఓడిపోతే ఇక్కడే ఉరి వేసుకుని చస్తామని మా చవయాత్రకు రావాలని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచినవ్ బిడ్డ నీ జాతకం బయట పెడుతం బిడ్డ అని అన్నారు.

## 'నీట్'లో అవకతవకలకు ఆస్కారం లేదు

నివేదికను సమర్పిస్తుందని అన్నారు. కౌన్సిలింగ్, అడ్మిషన్ పక్రియ ప్రభావితం కాదని అన్నారు. దేశవ్యాప్తంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, పోలీసులకు సహకరిస్తామని అన్నారు. సమయం నష్టం, సమాధానమిచ్చిన ప్రశ్నల ఆధారంగా గ్రేస్ మార్కుల విధానం ఆధారపడి ఉంటుందని సుభోద్ కుమార్ తెలిపారు. గరిష్టంగా 720, అత్యల్పంగా -20 అని, ఇది అభ్యర్థులపై ఆధారపడి ఉంటుందని అన్నారు. 1600 మంది విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఫలితాలను పున:పరిశీలించాలని కోరుతూ 2,000 మంది విద్యార్థుల సంతకాలతో ఓ పిటిషన్‌ను దాఖలైన సంగతి తెలిసిందే. హై కటాఫ్ మార్క్స్ ఉన్నాయని, ఎక్కువ మందికి ఫుల్ స్కోర్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. 67మంది విద్యార్థులు 720/720 మార్క్స్ సాధించారని, దీనిపై అనుమానాలు ఉన్నాయని, ఇలా ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురికి మాత్రమే ఫుల్ స్కోర్ వస్తుందని తెలిపారు.

## ఛత్తీస్‌గడ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఎన్ కౌంటర్ లో.. ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతిచెందినవారు నారాయణ్ పూర్, దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లా వాసులుగా పోలీసులు అధికారులు గుర్తించారు. సంఘటనాస్థలం నుంచి భారీగా ఆయుధ సమాగ్రి, తుపాకులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్ కౌంటర్ కొనసాగుతోందని నారాయణపూర్ పోలీస్ సూపరింటెండెంట్ ప్రభాత్ కుమార్ చెప్పారు. శుక్రవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ డీఆర్‌జీకి చెందిన ముగ్గురు జవాన్లను గాయపడ్డారు. వారిని ఈస్ట్ బస్తర్ డివిజన్ పరిధిలోని గోబెల్ ప్రాంతం నుంచి విమానంలో ఆస్పత్రికి తరలించారు. మే 25న బీజాపూర్‌లోని జప్పెమార్క, కమ్‌కనార్ అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సలైట్లు హతమయ్యారు. అనంతరం, జూన్ 2న నారాయణపూర్ జిల్లాలోని దుర్మి గ్రామంలో నక్సలైట్లు మొబైల్ టవర్‌కు నిప్పు పెట్టారు.

# భారత గ్రాండ్‌మాస్టర్‌కు మూడో ర్యాంక్



నార్వే చెస్ టోర్నమెంట్‌ను భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద విజయంతో ముగించాడు. శనివారం జరిగిన 10వ, ఆఖరి రౌండ్‌లో జపాన్ ఆటగాడు హికరు నకమురాను చిత్తుగా ఓడించాడు. రెండో స్థానం కోసం జరిగిన పోరులో ప్రజ్ఞానందకు నకుమురా గట్టి పోటీనిచ్చాడు. అయితే.. టై బ్రేక్‌లో భారత స్టార్ ప్రత్యర్థికి చెక్ పెట్టాడు. అయినప్పటికీ ప్రజ్ఞానంద మూడో ర్యాంక్‌తో సరిపెట్టుకోల్సి వచ్చింది. సొంతగడ్డపై జరిగిన ఈ టోర్నీలో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో ఫాబియానో కరౌనలు పోటాపోటీగా తలపడ్డారు. చివరకు మ్యాచ్ డ్రాగా ముగియడంతో టై బ్రేకర్ ఆధారంగా విజేతను నిర్ణయించారు.
దాంతో, కార్ల్‌సన్ ఆరోసారి నార్వే చెస్ ట్రోఫీ చాంపియన్‌గా రికార్డు సృష్టించాడు. ఇక మహిళల విభాగంలో జు వెంజున్ చాంపియన్‌గా అవతరించింది. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ప్రజ్ఞానంద సోదరి ఆర్ వైశాలి నాలుగో స్థానానికే పరిమితమైంది.

# ఆ స్టార్స్ లేకుండానే
## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్!



2024- గ్రాండ్ స్లామ్ సీజన్లో ఫ్రెంచ్ ఓపెన్లో ఓ అరుదైన ఘట్టానికి రంగం సిద్ధమయ్యింది. ముగ్గురు దిగ్గజాలు లేకుండా టైటిల్ పోరు జరుగనుంది. ప్రపంచ పురుషుల టెన్నిస్ ను గత మూడు దశాబ్దాలుగా శాసించిన ముగ్గురు దిగ్గజ ఆటగాళ్లు లేకుండా ప్రస్తుత సీజన్ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సమరానికి కౌంట్ డౌన్ ప్రారంభమయ్యింది. పారిస్‌లోని రోలాండ్ గారోస్ వేదికగా జరుగుతున్న 2024 గ్రాండ్ స్లామ్ సీజన్ రెండో టోర్నీ ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్లో నలుగురు నవతరం ఆటగాళ్లు తలపడనుండడంతో గత రెండుదశాబ్దాల కాలంలో ఫెదరర్, నడాల్, జోకోవిచ్ లలో కనీసం ఒక్కరైనా లేకుండా టైటిల్ పోరు జరగడం ఖాయమయ్యింది.
ప్రపంచ పురుషుల టెన్నిస్,ప్రధానంగా గ్రాండ్ స్లామ్ టోర్నీలు అనగానే గత రెండుదశాబ్దాలుగా ఫెదరర్, నడాల్, జోకోవిచ్ పేర్లు మాత్రమే వినిపించాయి. ఈ ముగ్గురు మొనగాళ్లే గ్రాండ్ స్లామ్ టైటిల్స్ ను పంచుకొంటూ వచ్చారు. అయితే..స్విస్ వండర్ రోజర్ ఫెదరర్ ముందుగా రిటైర్మెంట్ ప్రకటించడంతో నడాల్, జోకోవిచ్ మాత్రమే బరిలో మిగిలారు. ఫ్రెంచ్ ఓపెన్ కే చిరునామాగా, అత్యధిక టైటిల్స్ లో గ్రాండ్ రికార్డు నెలకొల్పిన స్పానిష్ బుల్ రాఫెల్ నడాల్ సైతం గాయాలు, వయసు మీద పడటం లాంటి కారణాలతో గత ఏడాదిగా టెన్నిస్ కు దూరమయ్యాడు. ప్రస్తుత సీజన్ ఫ్రెంచ్ ఓపెన్ బరిలో దిగటం ద్వారా రీ-ఎంట్రీ చేసినా..తొలిరౌండ్లోనే అలెగ్జాండర్ జ్వరేవ్ చేతిలో పరాజయంతో టోర్నీ నుంచి నిష్క్రమించాడు.
అత్యధిక గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విన్నర్ నొవాక్ జోకోవిచ్ మోకాలి గాయంతో ప్రస్తుత ఫ్రెంచ్ ఓపెన్ నుంచి నిష్క్రమించడంతో..నలుగురు నవతరం ఆటగాళ్లు చివరకు టైటిల్ రేస్ లో మిగిలారు. 2009 లో నడాల్, జోకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరకున్నా రోజర్ ఫెదరర్ టైటిల్ పోరులో రాబర్ట్ సోడర్లింగ్ తో తలపడ్డాడు. 2024 ఫ్రెంచ్ ఓపెన్లో సైతం ఇటు నడాల్, అటు జోకోవిచ్ విఫలం కావడంతో టైటిల్ పోరు..ప్రస్తుత తరం ఆటగాళ్ల నడుమ జరగటానికి రంగం సిద్ధమయ్యింది.





# వానగండం

ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్ కప్ తొమ్మిదో సీజన్‌లో సంచనాల పర్వం నడుస్తోంది. పెద్ద జట్లకు పసికూనలను షాకిస్తూ రికార్డు విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇప్పటివరకూ స్వల్ప స్కోర్లతో చప్పగా సాగుతున్న మెగా టోర్నీలో ఫుల్‌జోష్ నింపడానికి భారత్ పాకిస్థాన్‌లు సిద్ధమయ్యాయి. ఆదివారం న్యూయార్క్ వేదికగా ఇరుజట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరుగనుంది. అయితే.. ఈ పోరుకు వరుణుడు అంతరాయం కలిగించేలా ఉన్నాడు. ఈ విషయాన్ని శనివారం న్యూయార్క్ వాతావరణ శాఖ తెలిపింది.
ప్రస్తుతం అమెరికా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. జూన్ 9 ఆదివారం కూడా చినుకులు పడే చాన్స్ ఉంది. న్యూయార్క్‌లోని నస్సా కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగనున్న భారత, పాక్ మ్యాచ్‌కు సైతం వానగండం ఉందని సమాచారం. అయితే.. భారీ వర్షం కాకుండా తేలికపాటి జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించి ంది. జూన్ 9న న్యూయార్క్‌లో వర్షం కురిసేందుకు 5 శాతం చాన్స్ ఉందని చెప్పింది. దాంతో, లక్షలు పెట్టి మ్యాచ్ టికెట్లు కొన్న వందలాది ఫ్యాన్స్ 'హమ్మయ్యా' అని ఊపిరిపీల్చుకుంటున్నారు.

**ఆరింటా టీమిండియానే**

టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో దాయాది జట్లు 7 సార్లు తలపడగా.. టీమిండియా రికార్డు స్థాయిలో ఆరు విజయాలు సాధించింది. నిరుడు ఆసియా కప్, వన్డే వరల్డ్ కప్ లోనూ చిరకాల ప్రత్యర్థిని రోహిత్ శర్మ బృందం మట్టికరిపించింది. పైగా.. మెగా టోర్నీలో ఐర్లాండ్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఆత్మవిశ్వాసంతో ఉండగా.. అమెరికా చేతిలో ఓటమిపాలైన పాక్ ఎలాగైనా గెలవాలనే కసితో ఉంది.

# కివీస్‌ను ముంచిన అఫ్గన్ ఓపెనర్



టీ20 వరల్డ్ కప్‌లో అఫ్ఘనిస్థాన్ సంచలన విజయం నమోదు చేసింది. అన్ని విభాగాల్లో తమకైన బలమైన న్యూజిలాండ్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. శనివారం మ్యాచ్‌లో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(80) అర్ధ సెంచరీతో చెలరేగ గా.. ఆ తర్వాత బౌలర్లు కివీస్ బ్యాటర్ల భరతం పట్టారు. దాంతో, కాబూలీ జట్టు 84 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ కొట్టింది. అయితే.. అఫ్గన్ జట్టు భారీ స్కోర్‌కు కారణమైన రహ్మానుల్లా 12 పరుగుల వద్ద లైఫ్ లభించింది. కివీ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ వేసిన బంతిని ఫ్రంట్‌ఫుట్ వచ్చి ఆడబో యాడు. కానీ, బాల్ అనూహ్యంగా టర్న్ తీసుకొని లెగ్‌స్టంప్ ను తాకు తూ బౌండరీ వైపు వెళ్లింది. ఒకవేళ బెయిల్స్ కదలడంగానీ, కిందగానీ పడి ఉంటే గుర్బాజ్ అప్పుడే ఔటయ్యేవాడు. అదే జరిగి ఉంటే.. అతడు తొలి వికెట్‌కు ఇబ్రహీం జర్దాన్(44)తో సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పేవాడేకాదు.

**ఫజల్, రషీద్ విజృంభణ..**

తొలుత ఆడిన అఫ్గనిస్థాన్‌కు ఓపెనర్లు గుర్జాబ్, ఇబ్రహీంలు శుభారంభమిచ్చారు. న్యూజిలాండ్ బౌలర్లను ఉతికారేస్తూ తొలి వికెట్‌కు 103 రన్స్ జోడించారు. ఆ తర్వాత వచ్చిన అజ్మతుల్లా సైతం దంచడంతో రషీద్ ఖాన్ బృందం కివీస్‌కు 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం ఛేదనకు దిగిని కివీస్ ఆది నుంచి తడబడింది. పేసర్ ఫజల్ హక్ ఫారూఖీ(4/17), కెప్టెన్ రషీద్(4/17)లు సంచలన స్పెల్‌తో విలియమ్సన్ సేన 75 పరుగులకే ఆలౌటయ్యింది.




# ఆజామ్ ఖాన్‌పై వేటు

టీ20 ప్రపంచకప్ 2024ను ఓటమితో ప్రారంభించిన పాకిస్థాన్.. మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. ఆదివారం న్యూయార్క్ వేదికగా జరగనున్న హైఓల్టేజ్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి భారత్‌తో పాకిస్థాన్ అమీతుమీ తేల్చుకోనుంది. పసికూన అమెరికా చేతిలో అనూహ్య పరాజయాన్ని ఎదుర్కొన్న పాకిస్థాన్.. మెగా టోర్నీలో కొనసాగాలంటే ఈ బిగ్ మ్యాచ్ లో గెలవడం చాలా ముఖ్యం. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా పాకిస్థాన్ సూపర్-8కు అర్హత సాధిస్తోంది. ఓడితే మాత్రం అమెరికా ఆడే మ్యాచ్‌ల ఫలితాలపై ఆధార పడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే భారత్‌ను ఓడించడమే లక్ష్యంగా పాకిస్థాన్ సన్నదమవుతోంది. తొలి మ్యాచ్‌లో చేసిన తప్పిదాలను సరిచేసుకోవడంపై ఫోకస్ పెట్టింది.

**బండోడిపై వేటు..**

ఈ క్రమంలోనే తుది జట్టులో మార్పులు చేసేందుకు రెడీ అయ్యింది. బలహీనంగా ఉన్న బ్యాటింగ్ లైనప్‌ను పటిష్టం చేయాలనుకుంటో ంది. అమెరికాతో తొలి పోరులో బాబర్ ఆజామ్, రిజ్వాన్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అయితే ఈ ఇద్దరూ పరుగులు చేయడంలో తీవ్రం గా ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలోనే దూకుడుగా ఆడే ఓపెనర్‌ను బరిలోకి దించాలని పాకిస్థాన్ భావిస్తోంది. సయిమ్ ఆయుబ్ ఫిట్‌గా ఉంటే అతన్ని ఓపెనర్‌గా ఆడించాలనుకుంటోంది. ఆయుబ్ జట్టులోకి వస్తే ఆజామ్ ఖాన్‌పై వేటు పడనుంది. అప్పుడు మహమ్మద్ రిజ్వాన్ వికెట్ కీపింగ్ చేస్తాడు. అమెరికాతో మ్యాచ్‌లో ఆజామ్ ఖాన్ గోల్డెన్ డక్ అయ్యాడు. అతని వైఫల్యం పాకిస్థాన్ పరాజయానికి కారణమైంది. ఈ క్రమంలోనే ఆజామ్ ఖాన్‌ను పక్కనపెట్టాలని పాకిస్థాన్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

**చిచ్చాకు మరో ఛాన్స్**

మరో వెటరన్ ప్లేయర్ ఇఫ్తికర్ అహ్మద్ కూడా తొలి మ్యాచ్‌లో తీవ్రంగా నిరాశ పరిచాడు. అయితే అతనికి స్పిన్ బౌలింగ్ చేసే సామర్థ్యం ఉండటం కలిసొచ్చే అంశం. న్యూయార్క్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో తుది జట్టులో కొనసాగే అవకాశం ఉంది. గాయంతో ఇబ్బంది పడుతున్న ఇమాద్ వసీం అందుబాటులోకి వస్తే అతను తుది జట్టులోకి వస్తాడు. అప్పుడు పాకిస్థాన్ ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఇమాద్ వసీం బరిలోకి దిగితే తొలి మ్యాచ్‌లో విఫలమైన హ్యారీస్ రౌఫ్‌పై వేటు పడనుంది.

**పాకిస్తాన్ కెప్టెన్ చెత్త రికార్డు..**

పసికూన అనుకున్న అమెరికాతో మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ క్రికెట్ జట్టుపై తీవ్ర విమర్శలు మొదలయ్యాయి. టీ20 ప్రపంచ కప్‌లో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాక్ క్రికెట్‌లో కలకలం సృష్టించింది. ఇతరులను పట్టించుకోకుండా స్వంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నాడని ఆటగాళ్లు అసంతృప్తి తో ఉన్నారట కాగా, పాకిస్తాన్ కెప్టెన్‌గా బాబర్ ఆజామ్ చెత్త రికార్డును మూట గట్టుకున్నాడు. ప్రపంచ క్రికెట్లో ఏ దేశ నాయకుడూ కోరుకోని రికార్డు బాబర్ దక్కించుకున్నాడు. ప్రపంచ క్రికెట్లో పసికూనలుగా భావించే అమెరికా, జింబాబ్వే, అఫ్గానిస్తాన్, ఐర్లాండ్, అఫ్గానిస్తాన్ జట్ల చేతుల్లో ఓడిన పాక్ కెప్టెన్‌గా నిలిచాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్తాన్‌తో ఓడింది. 2022 టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వేతో ఓటమి పాలైంది. ఇటీవల జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఐర్లాండ్ చేతిలో ఓడింది. తాజా ప్రపంచకప్‌లో అమెరికా చేతిలో ఓటమిపాలైంది.

## నీట్ పేపర్‌లో అవకతవకలు..
# నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీ

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. యూపీఎస్సీ మాజీ చైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని వేయాలని నిర్ణయించింది. ఈ కమిటీ వారం రోజుల్లో సిఫారసులతో కూడిన నివేదిక ఇస్తుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) డీజీ సుబోధ్‌కుమార్ సింగ్ వెల్లడించారు. 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కుల్ని కమిటీ సమీక్షిస్తుందని.. ఆ తర్వాత ఫలితాలను సవరించే అవకాశం ఉందని తెలిపారు. కాగా, నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలను ఎన్టీయే డీజీ సుబోధ్‌కుమార్ ఖండించారు. పేపర్ లీక్ కాలేదని.. ఎలాంటి అవకతవకలు జరగలేవని స్పష్టంచేశారు. పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్షా కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో ఇచ్చిన గ్రేస్ మార్కుల వల్లే పలువురు విద్యార్థులు అధికంగా మార్కులు సాధించడానికి కారణాలని వివరించారు. అందుకే 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కుల్ని కమిటీ సమీక్షిస్తుందని.. ఆ తర్వాత ఫలితాలను సవరించే అవకాశం ఉందని తెలిపారు.
2019 నుంచి ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఏకంగా 67 మందికి 720కి 720 మార్కులు రావడం, టాపర్లుగా నిలవడంతో నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు మొదలయ్యాయి. ఇప్పటివరకు నీట్ యూజీలో ఒక్కసారి కూడా ముగ్గురికి మించి టాపర్లు లేరు. 2019, 2020లో ఒక్కొక్కరు చొప్పున టాపర్లుగా నిలిచారు. 2021లో ముగ్గురు, 2022లో ఒక్కరు, 2023లో ఇద్దరు టాప్ స్కోరు సాధించారు. కానీ, ఈసారి అసాధారణ రీతిలో 67 మంది టాపర్లుగా నిలవడం, వీరిలో హర్యానాలో ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురు ఉన్నారనే వార్తలు రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలు మొదలయ్యాయి.

## సిబిఐటి మహిళా
# ప్రొఫెసర్‌కు లైంగిక వేధింపులు
### ఆందోళనకు దిగిన బోధన, బోధనేతర సిబ్బంది

**రంగారెడ్డి, జూన్ 8 (జనంసాక్షి) :** విద్యార్థులకు విద్యా బుద్దులు చెప్పాల్సిన వారే.. కామంతో బరితెగించి లైంగిక వేధింపులకు దిగుతున్నారు. తమతో గడపాలని ఓ మహిళాప్రొఫెసర్ పై కాలేజీ డైరెక్టర్లు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ గండిపేట సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..ఐక్యూఏసీ డైరెక్టర్లు సుశాంత్ బాబు, త్రీవిక్రమ్ రావులు గత కొంత కాలంగా మహిళ ప్రొఫెసర్ పై లైంగికంగా వేధింపులకు దిగారు. ఒక్కసారి పక్క పంచుకోవాలంటూ హీనంగా వేధించారు. బాధితురాలు.. పలు మార్లు హెచ్చరించిన బుద్ది మార్చుకోలేదు. వేధింపులను తట్టుకోలేక కన్నీళ్ల పర్యంతంతో మహిళా ప్రొఫెసర్.. యాజమాన్యం దృష్టికి తీసుకుంది. ఇలాంటి ఘటనలు సర్వసాధారణం అంటూ ప్రిన్సిపాల్ నరసింహులు తేలికగా కొట్టి పారేశారు. దీంతో మహిళా ప్రొఫెసర్ కు న్యాయం చేయాలంటూ బోధన, భూదనేతరుల ఉద్యోగులు ధర్నాకు దిగడంతో.. ప్రిన్సిపాల్ బయటికి వెళ్లిపోయారు. న్యాయ చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామంటున్న బోధన బోధనేతర ఉద్యోగస్థులు హెచ్చరించారు. డైరెక్టర్లు సుశాంత్ బాబు, త్రీవిక్రమ్ రావులతోపాటు ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ గుప్తా పర్వీ న్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సింది. కాగా, బాధిత మహిళా ప్రొఫెసర్ గత 23 సంవత్సరాలుగా కళాశాలలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# రాకేశ్ రెడ్డికి ధైర్యం చెప్పిన కేటీఆర్



**హైదరాబాద్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నాకు ఓటుతో మద్దతుగా నిలిచిన పట్టభద్రులు అందరికి ధన్యవాదాలు, అందరి అంచనా లకు తగ్గట్టు భవిష్యత్‌లో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాను. మీ అంచనాలు చేరుకోలేకపోయినందుకు క్షమించండి అంటూ బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన ఏనుగుల రాకేశ్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించా రు. మీరు సాధ్యమైనంత వరకు కష్టపడ్డారు. ఫలితాలు ఎప్పుడు కూడా ఆశించినట్టుగా రావు. దృఢంగా, పాజిటివ్‌గా ఉండండి. ఇదే కష్టాన్ని కొనసాగిద్దాం అని కేటీఆర్ రాకేశ్ రెడ్డి ధైర్యం ఇచ్చారు. వరంగల్ -ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో నాకు ఓటుతో మద్దతుగా నిలిచిన పట్టభద్రులు అందరికి ధన్యవాదాలు, అందరి అంచనాలకు తగ్గట్టు భవిష్యత్ లో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తాను. మీ అంచనాలు చేరుకోలేక పోయినందుకు క్షమించండి. నాకు అడుగడుగునా అండగా నిలిచిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు హృదయపూర్వక నమస్సులు. అలాగే మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, తాత మధుతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండ పరిధిలోగల నియోజకవర్గ ఇంచార్జిలకు, జిల్లా అధ్యక్షులకు, అతితక్కువ సమయంలో నన్ను గుండెలకు హత్తుకున్న బీఆర్ఎస్ శ్రేణులకు, పార్టీలకు అతీతంగా నాకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.
నల్గొండ కేంద్రంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసి, అన్ని తామై నడిపించిన ఆత్మీయులు అన్న కంచర్ల భూపాల్ రెడ్డికి, ఆత్మీయ సోదరుడు నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి అంచనాలకు తగ్గట్టుగా భవిష్యత్‌లో పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీ కోసం, ప్రజల కోసం, పట్టభద్రుల కోసం నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. మీ అందరికీ మాట ఇచ్చినట్టుగా ఎమ్మెల్సీగా చట్టసభలో నేను అడుగు పెట్టలేకపోయినప్పటికి, ప్రజా సభలో నిత్యం మీ పక్షాన కొట్లాడుతూనే ఉంటాను. ఈ ఓటమి తాత్కాలికమే, భవిష్యత్ గెలుపుకు బాటలు వేస్తూ నిబ్బరంగా సాగుదాం. జై తెలంగాణ.. జై భారత్ అంటూ ఏనుగుల రాకేశ్ రెడ్డి తన ట్వీట్‌ను ముగించేశారు.

# మోడీది మూన్నాళ్ల ముచ్చటే

- ఎప్పటికైనా ఇండియా కూటమిదే అధికారం
- మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, జూన్ 8 (జనంసాక్షి) :**
బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసే ప్రభుత్వంది మూన్నాళ్లత ముచ్చటే అని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో రాబోయేది ఇండియా కూటమి ప్రభుత్వం అంటూ సంచలన ప్రకటన చేశారు. మోడీ ఆదివారం మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేందుకు నరేంద్ర మోదీ రెడీ అవుతున్నారు. ఇలాంటి తరుణంలో.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీ చట్టవిరుద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని.. కొన్నిసార్లు ప్రభుత్వాలు కేవలం ఒక్క రోజు మాత్రమే ఉంటాయని కుండబద్దలు కొట్టారు. భవిష్యత్తులో ఇండియా కూటమి తప్పకుండా కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆమె జోస్యం చెప్పారు. శనివారం తృణమూల్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. 'ఎన్నికల ర్యాలీల్లో 'అబ్‌కీ బార్ 400 పార్' అని ప్రచారం చేసిన బీజేపీ.. కనీసం సాధారణ మెజారిటీ మార్క్‌ని (272) కూడా అందుకోలేకపోయింది. ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనంత మాత్రాన ఏమీ జరగదని అనుకోకండి. ఎందుకంటే.. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కచ్చితంగా ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అయితే.. కొన్నాళ్లు వారిని అధికారంలో ఉండనివ్వండి. కొన్నిసార్లు ప్రభుత్వాలు ఒక్క రోజు మాత్రమే ఉంటాయి. ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. ప్రస్తుత ప్రభుత్వం 15 రోజుల వరకైనా ఉంటుందో



ఉండదో ఎవరికి తెలుసు?' అని చెప్పుకొచ్చారు. బీజేపీ అప్రజాస్వామికంగా, చట్టవిరుద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రంలో ఈ బలహీనమైన, అస్థిరమైన ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోతే.. తాను చూసి సంతోషిస్తానని పేర్కొన్నారు. దేశానికి మార్పు కావాలని, దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఉందని, కాబట్టి ఆయన ఈసారి ప్రధాని కాకూడదని సూచించారు. అంతేకాదు.. ఆదివారం సాయంత్రం జరగబోయే మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా తాను హాజరుకానని తేల్చి చెప్పారు. అప్రజాస్వామికంగా ఏర్పడుతున్న ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పలేమని, వాళ్లు మళ్లీ పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తారని ఆరోపించారు.

# రాజీనామాపై వెనక్కి తగ్గిన ఫఢ్ణవీస్
### పారిపోయే వ్యక్తిని కాదంటూ సమర్థన



**ముంబై, జూన్ 8 (జనంసాక్షి) :**
లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మహారాష్ట్రలో దారుణ ఫలితాలు రావడానికి బాధ్యత వహిస్తూ.. తాను రాజీనామా చేస్తానని డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కొన్ని రోజుల క్రితం ప్రకటించారు. అయితే.. ఇప్పుడు ఆ నిర్ణయంపై ఆయన వెనక్కు తగ్గారు. తాను పారిపోయే ప్రసక్తే లేదని ఖరాఖండీగా తేల్చి చెప్పారు. అమిత్ షాతో బేటీ అయిన ఒక రోజు తర్వాత ఫడ్నవిస్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. మహారాష్ట్ర ప్రభుత్వం కోసం పని చేయాలని అమిత్ షా కోరడంతో.. రాజీనామా చేయకూడదని ఫడ్నవిస్ డిసైడ్ అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా నరేంద్ర మోదీ పేరు మార్మోగిపోతోంది. ప్రధానమంత్రిగా మోదీ పేరుని ఎన్డీఏ కూటమి ఇప్పటికే అంగీకరించింది. ఈసారి మహారాష్ట్రలో మేము కోరుకున్న సీట్లు పొందలేకపోయాం కానీ.. మా భవిష్యత్తు వ్యూహాన్ని ప్లాన్ చేస్తున్నాం' అని ఫడ్నవిస్ అన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తానే నాయకత్వం వహించాను కాబట్టి.. ఈ ఓటమికి తానే బాధ్యత వహించానని అన్నారు. అందుకే తన పదవికి రాజీనామా చేసి.. అసెంబ్లీ ఎన్నికల కోసం అట్టడుగు స్థాయిలో పని చేయొచ్చని అనుకున్నానని చెప్పారు. అయితే.. అగ్రనాయకత్వం తనపై నమ్మకం ఉంచిందన్నారు. తాను నిరాశలో ఉన్నానని కొందరు భావిస్తున్నారని.. కానీ తాను పారిపోయేవాడ్ని కానని తెగేసి చెప్పారు. తన స్ఫూర్తి ఛత్రపతి శివాజీ అని.. తానెలాంటి భావోద్వేగ నిర్ణయం తీసుకోలేదని.. తనకో వ్యూహం ఉందని చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా.. నరేంద్ర మోదీ నాయకత్వానికి లాంఛనంగా ఆమోదముద్ర లభించిన తర్వాత శుక్రవారం ఫడ్నవిస్‌తో అమిత్ షా భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంగా కొనసాగాలని, మహారాష్ట్ర ప్రభుత్వం కోసం పని చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అక్టోబర్‌లో రానున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం సన్నాహాలు ప్రారంభించాలని చెప్పారు. ఈ భేటీ గురించి ఫడ్నవిస్ మాట్లాడుతూ.. అమిత్ షా తనతో కలిశారన్నారు. ఇకపై ఒక్క నిమిషం ఖాళీగా కూర్చోకుండా పని చేస్తానని పేర్కొన్నారు. తనపై ఆయన కూడా అదే నమ్మకం పెట్టుకున్నారని చెప్పుకొచ్చాడు.

# భార్యాభర్తల సెల్‌ఫోన్ల దొంగతనం
### అరెస్ట్ చేసిన ఓయూ పోలీసులు

**హైదరాబాద్:** సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న భార్యాభర్తలను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న రెండు ముఠాలను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మీడియాతో ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్ రావు మాట్లాడుతూ.. పడుకొని ఉన్నవారి దగ్గర నుంచి సెల్ ఫోన్లు దొంగిలిస్తున్న రెండు ముఠాలను పట్టుకున్నాము.. అందులో ఒక ముఠా నాయకుడు అరుణ్ కుమార్, అతని భార్య స్నేహతో కలిసి రాత్రి వేళలో తిరుగుతూ క్యాంపస్ పరిసరాల్లో నిద్రిస్తున్న వారి దగ్గర నుండి సెల్ ఫోన్లు దొంగలిస్తూ వారి అవసరాలకు డబ్బులకు అమ్మేసుకుంటున్నారు. అరుణ్ పై గతంలో 6 కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. అరుణ్ వద్ద 6 సెల్ ఫోన్లు, 2ద్విచక్రవాహాలను స్వాధీనం చేసుకున్నారు. రెండో ముఠా నాయకుడు శ్యాంసన్ కూడా నిద్రిస్తున్న వారి దగ్గర నుండి సెల్ ఫోన్లు దొంగిలిస్తూ తన అవసరాలకు తీర్చుకుంటున్నాడు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
09 జూన్ 2024

# బీఆర్ఎస్‌ను దెబ్బతీసిన మెదక్ సీట్

- అభ్యర్థి ఎంపికే రాంగ్ అంటున్న స్థానిక నేతలు
- కలెక్టర్‌గా వెంకట్రామి రెడ్డి తీరుపై ప్రజల్లో ఆగ్రహం
- అదే కొంపముంచిందంటున్న దిగువశ్రేణి నేతలు



**మెదక్, జూన్ 8 (జనంసాక్షి) :** వరుసగా గడచిన ఐదు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొంది మెదక్ లోక్‌సభ నియోజకవర్గాన్ని తన కంచుకోటగా మార్చుకున్న బీఆర్ఎస్.. ఈ సారి ఎన్నికల్లో సైతం గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టి తమ కంచుకోటను ఎవరూ బద్ధలు కొట్టలేరని చాటాలని ఆశించింది. కానీ.. సీన్ రివర్స్ అయ్యింది. అయితే అభ్యర్థి ఎంపిక కూడా దెబ్బతీసిందని స్థానికంగా చర్చిస్తున్నారు. మెదక్‌లో మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని కాకుండా ఇతరులను నిలబెట్టి వుంటే ఫలితం వేరుగా ఉండేదని అంటున్నారు. కలెక్టర్‌గా వెంకట్రామి రెడ్డి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌ల విషయంలో రైతులకు తీరని అన్యాయం చేశారు. బలవంతంగా భూములు లాక్కున్నారు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించారు. ప్రజలు, రైతులు ఆందోలన చేసినా కేసులు పెట్టి జైళ్లకు పంపారు. ఇవన్నీకూడా బిఆర్ఎస్‌కు మైనస్‌గా మారాయి. అందుకే గజ్వేల్‌లో కూడా రఘునందన్ రావుకు మెజార్టీ వచ్చింది. మెదక్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కొన్ని చోట్ల సరైన మెజార్టీ రాకపోవడంతో మెదక్ ఎంపీ సీట్‌ను కోల్పోయింది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో, ఆరుచోట్ల బీఆర్ఎస్ గెలించింది. ఆరుగురు ఎమ్మెల్యేలు ఉండడం, మొత్తం లోక్ సభ నియోజకవర్గ వ్యాప్తంగా 2.48 లక్షల మెజార్టీ లభించడంతో గెలుపు తమదే అన్న ధీమాలో గులాబీ పార్టీ ఉంది. కానీ అవి ఏవీ పనిచేయలేదు.

## మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్

తగిలింది. వరుసగా ఆరోసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టాలని ఆశించిన ఆ పార్టీకి ఓటర్లు ఝలక్ ఇచ్చారు. రాష్ట్రంలో మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా మెదక్ లో మాత్రం ఖచ్చితంగా గెలుస్తామన్న ధీమాలో ఆ పార్టీ ఉండగా, ఓటమి చవిచూడడమే కాక మూడో స్థానానికి పరిమితమైంది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలను గెలిపించిన ఓటర్లు లోక్ సభ ఎన్నికల్లో మాత్రం వ్యతిరేక తీర్పునిచ్చారు. గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. మెదక్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, ఒక్క మెదక్ అసెంబ్లీ స్థానంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి రెండో స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికల్లో గెలుపు నల్లేరు మీద నడకే అన్న ధీమాలో బీఆర్ఎస్ ఉండగా.. ఆ పార్టీ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ఇదంతా కేవలం అభ్యర్థి ఎంపికేనని స్థానికులు, బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా అంటున్నారు. వెంకట్రామిరెడ్డికి క్లీన్ ఇమేజ్ లేదని వాదిస్తున్నారు. అలాగే కెసిఆర్ బినామీ అన్న ప్రచారం ఉంది. హైదరాబాద్‌లో కెసిఆర్ బినామీగా రియల్ దందా చేస్తున్నారని, కోకాపేట భూములను కూడా కెసిఆర్ కట్టబెట్టారని ప్రచారం గట్టిగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఆదరించి కారు గుర్తు మీద నొక్కిన ఓటర్లు.. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కమలం పార్టీకి జై కొట్టి, ఊహించని షాక్ ఇచ్చారు. అగ్రనేతల సెగ్మెంట్లలోనూ భారీగా ఓట్లు తగ్గాయి. బీఆర్ఎస్ గెలుపొందిన నియోజకవర్గాల్లోనూ భారీగా ఓట్లు తగ్గాయి. గజ్వేల్ సెగ్మెంట్‌లో అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు 26,252 ఓట్లు తగ్గగా, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాతినిథ్యం వహించే సిద్దిపేట సెగ్మెంట్‌లో 40,013, సంగారెడ్డి సెగ్మెంట్‌లో 55,238, పటాన్‌చెరు సెగ్మెంట్‌లో 50,806 , నర్సాపూర్ సెగ్మెంట్ లో 34,038 , మెదక్ నియోజకవర్గంలో 36,493, దుబ్బాక సెగ్మెంట్‌లో 31,165 ఓట్లు తగ్గాయి. ఇలా ఎందుకు జరిగాయని బీఆర్ఎస్ శ్రేణులు ఆలోచనలో పడ్డారు.. క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించి సమీక్షించే పనిలో పడ్డారు.

# ఆరోగ్యశ్రీలో అదనంగా 65 కొత్త చికిత్స విధానాలు అమలు

- 1375 పాత చికిత్స విధానాలకు నగదు ప్యాకేజీ పెంపు
- వీటికి గాను 487 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, జూన్ 8 (జనంసాక్షి) :** రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నుముక వంటి ఖరీదైన వ్యాధులకు చికిత్స, ప్రస్తుతం అమల్లో ఉన్న ఆరోగ్యశ్రీ పథకంలోని చికిత్సల ప్యాకేజీ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించి రూ.497.29 కోట్లు అవసరం కాగా శనివారం ఈ నిధులను విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్త చికిత్సా విధానాల కోసం ప్రస్తుతం ఉన్న పథకాల ఆర్థిక సవరణకు మంత్రి భట్టి విక్రమార్క మల్లుతో జూన్ 7న రాష్ట్ర సచివా లయంలో సమావేశం నిర్వహిం చారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము 2007 లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యము అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద 2.84 కోట్ల లబ్ధిదారులు ఉన్నారు. వీరికి 10 లక్షల వరకు ఆర్థిక సహాయం ఈ పథకం ద్వారా అందుతుంది. రాష్ట్రం లో ఈ సదుపాయం 1402 ఆసుపత్రుల ద్వారా అందించబడుతుంది. ప్రస్తుతము ఈ పథకం లో 1672 చికిత్సా విధానాలు అందుబాటులో వున్నాయి. ఇందులో 1375 విధానాలకు ప్యాకేజీ ధరలు పెంచాలని వైద్య నిపుణుల సూచనల మేరకు డిప్యూటీ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీలో అమలులో లేని యాంజి యోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నుపూస కు సంబంధించిన 65 అధునాతన చికిత్స విధానా లను ఇకనుంచి ఆరోగ్యశ్రీలో అమలు చేయాలని నిర్ణయించారు. వీటికి తోడు ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ లో ఉన్న 98 చికిత్సా విధానాలు రాజు ఆరోగ్యశ్రీలో చేర్చడం వల్ల దాదాపు 189.83 కోట్ల ఖర్చు ప్రభుత్వం పై పడనుంది. అంతే కాక, 65 కొత్త చికిత్సా విధానాలు అంగీకరించడం వల్ల ప్రభుత్వం 158.20 కోట్ల ఖర్చు చేయనుంది. పై సవరణల వల్ల, మరియు కొత్త చికిత్సా విధానాలు చేర్చడం కోసం, ప్రభుత్వం అదనంగా 497.29 కోట్లు ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంజూరు చేశారు.

# బయటపడుతున్న ధరణి అక్రమాలు

**హైదరాబాద్, జూన్8 (జనంసాక్షి) :** ధరణి పోర్టల్ చుట్టూ వివాదాలు సద్దు మణగలేదు. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన చేతివాటాలు ఒక్కొక్కటిగా బయటపడు తున్నాయి. ప్రభుత్వ భూములను కిందిస్థాయిలో అధికారులు కూడా అమ్మేసుకున్నారు. గ్రామాల్లో ధరణితో తాము నష్టపోతున్నామంటూ ఆందోళనల చెందుతున్న వారి సంఖ్య పెరుగుతున్నాయి.ధరణితో కెసిఆర్, ఆయన అనుచరులు భూములను కాజేసిన వ్యవహారం మెల్లగా బయట పడుతోంది. తాజాగా రాంగారెడ్డి శంషా బాద్‌లో ప్రభుత్వ భూములను కాజేసిన తీరు ఆచ్చర్యం కలిగిస్తోంది. అయితే ధరణి మొదలు పెట్టినప్పటి నుంచే వివాదాలు, రైతుల ఆత్మహత్యల బెదిరింపులు, పంచాయితీలు, కొట్లాటలు నడిచాయి. అక్రమాలను పట్టించుకోని కెసిఆర్.. ధరణిపై విమర్శలు చేసే వారిని బంగాళాఖాతంలో విసిరేయాలని కెసిఆర్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆయన ఎన్నికల ప్రచారం అంతా ఇలాగే సాగింది. మొత్తంగా ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలను రేపింది. కాంగ్రెస్ అధికారం చేపట్టాక కోదండరెడ్డి అధ్యక్షతన కమిటీ వేసింది. కమిటీ దీనిపై లోతుగా అధ్యయనం చేస్తోంది.

# తెలంగాణ భవన్‌లో తమిళిసై



**న్యూఢిల్లీ, జూన్8 (జనంసాక్షి) :** తెలంగాణ మాజీ గవర్నర్, బిజెపి నేత తమిళిసై సౌందర రాజన్ తెలంగాణ భవన్ ను సందర్శించారు. దానికి సంబంధించిన ఫోటోను ఆమె ఎక్స్ వేదికలో పంచుకున్నారు. రెసిడెంట్ కమిషనర్ ఐఏఎస్ గౌరవ్ ఉప్పల్ ఆమెకు స్వాగతం పలికారు. నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ప్రమాణస్వీకారోత్సవానికి తమిళిసై హాజరవుతున్నారు. అందుకే ఆమె న్యూఢిల్లీ వెళ్లారు. మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దాదాపు 8 వేల మంది ప్రత్యేక అతిథులు హాజరుకానున్నారు.

# దంపతుల మధ్య గొడవ

- ఆగ్రహంతో ఇంటికి నిప్పపెట్టిన భర్త

**రాజన్నసిరిసిల్ల, జూన్8 (జనంసాక్షి) :** దంపతుల మధ్య మొదలైన ఓ చిచ్చు వారు ఉంటున్న ఇంటినే కాల్చేసింది. భార్యతో గొడవ కావడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఓ భర్త కిరోసిన్ పోసి ఏకంగా ఇంటికే నిప్పు పెట్టాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌కు చెందిన బాల పోశయ్య, రాజేశ్వరి దంపతులు శనివారం మధ్యాహ్నం గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన భర్త పోశయ్య ఇంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. ఒక్కసారిగా ఇంటికి మటలు అంటుకోవడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. కాగా, ఈ ఘటనలో భార్యాభర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యింది.

# మృగశిరకార్తె ప్రవేశంతో తొలకరి

- తొలకరిజల్లులతో జీవకోటికి స్వాంతన



**వేములవాడ, జూన్ 8 (జనంసాక్షి) :** మృగశిర కార్తె వచ్చిందంటే సకలజనులకు వూరట కలుగుతుంది. అప్పటివరకు గ్రీష్మతాపంతో అల్లాడుతున్న సర్వకోటి జీవాలు తొలకరిజల్లులతో స్వాంతన చెందుతారు. రోహిణికార్తెలో రోళ్లు పగిలే ఎండలు కాస్తాయి. అనంతరం మృగశిర కార్తె వస్తుంది. రుతుపవనాల రాకను మృగశిరకార్తె ఆహ్వానిస్తుంది. చంద్రుడు ఏ నక్షత్రంలో ప్రవేశిస్తే ఆ రాశి ప్రారంభమవుతుంది. జింక తల కలిగివుండటంతో ఈ కార్తెను మృగశిరకార్తెగా వ్యవహరిస్తారు. ఈ కార్తె మనదేశంపై విశేషప్రభావం చూపుతుంది. ఎందుకంటే ఈ రాశిలోనే నైరుతి రుతువపనాలు భారత్‌లోకి ప్రవేశిస్తాయి. అప్పటివరకు నిప్పులు చెలరేగిన భానుడి కిరణాలు నల్లటి మేఘాల ప్రభావంతో చల్లబడుతాయి. దేశానికి జీవధార అయిన వర్షాలతో నేలతల్లి పులకరిస్తుంది. రైతులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు వేసేందుకు సిద్ధమవుతారు. ఏరువాకసాగే కాలం అని కూడా అంటారు.మృగశిర నక్షత్రం దేవగణానికి చెందినది. అధిపతి కుజుడు. రాశి అధిపతులు శు క్రుడు, బుధుడు. ఈ నక్షత్రంలో జన్మించినవారు మంచి అదృష్టం కలిగివుంటారు. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రంలో 14 రోజుల పాటు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటే ఆ కాలానికి (కార్తె) ఆ నక్షత్రం పేరు పెడుతారు. సౌరమానం ప్రకారం లెక్కించబడటంతో ఈ కార్తెలు ఆంగ్ల గ్రెగొరియన్ క్యాలెండర్ ప్రకారం దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదిల్లో వస్తాయి. పురాణగాథ ప్రకారం మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అను వృతాసురుడు వరప్రభావంచే పశువులను, పంటలను హరించి వేయడం ప్రకృతి భీభత్సాలాను సృష్టించడం, వర్షాలకు అడ్డుపడటం జరుగుతూ ఉండేడిది. ఇతను చనిపోకుండా అనేక వరాలు కలిగి ఉండటంచేత ఇంద్రుడు సముద్ర హలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేస్తాడు.ఈ కథ ఆధారంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్టాకు మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండటం వలన తూర్పు ఆకాశంలో ఇంద్ర నక్షత్రం ఉదయించగానే వృతాసుర నక్షత్రం అస్తమిస్తుంటుంది. ఇక్కడ నురుగు అనేది ఋతుపవనాలకు, వర్షాలకు సూచన. ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ట ఉదయించినపుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వలన మృగశిరకార్తె ప్రవేశిస్తుంది. వర్షాలు పడకుండా అడ్డుపడ్డ మృగాసురుని చంపిన ఇంద్రున్ని వర్షప్రదాతగా, వర్షదేవుడుగా పిలుస్తారు. జూన్ మొదటి వారంలో అంటే సుమారుగా 8తేదీ నుండి ప్రకృతి పరంగా వర్షాలు పడడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాతావరణంలో తీవ్రమైన ఎండల నుండి వర్షాల వలన వాతావరణం చల్లబడడంతో మానవుల శరీరంలో కూడా ప్రకృతి మార్పు ప్రభావం పడుతుంది.శరీరం ప్రకృతి యొక్క మార్పును తట్టుకోవడానికి ఈ రోజు ఇంగువబెల్లం తింటారు. మాంసాహారం తీసుకునే వారు చేపలను తింటారు. శాఖాహరులు మాత్రం ఇంగువను బెల్లంలో కలిపి గుండ్రని గోళీలాగ చేసి దేవుని దగ్గర పెట్టి దండం పెట్టుకుని కుటుంబ సభ్యులందరు అన్ని వయస్సులవారు తప్పక తింటారు.ఈ అయుర్వేద ప్రక్రియ వలన శరీరం బలంగా ఉంచుతూ, రోగనిరోధక శక్తిని ప్రసాదిస్తుంది.

# తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

- ఆదిత్యనాథ్ దాస్‌ను వెంటనే తొలగించాలి
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్



**హైదరాబాద్, జూన్8 (జనంసాక్షి) :** తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి నుంచి ఆదిత్యానాథ్ దాస్‌ను తొలగించాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిత్యానాథ్ దాస్ నియామకం తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశిస్తున్నాడు.. శిష్యుడు రేవంత్ పాటిస్తున్నాడని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందే తెలంగాణపై చంద్రబాబు పెత్తనం మొదలైందనడానికి ఈ నియామకమే నిదర్శనం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన తెలంగాణకు రుణపడి ఉంటాడా? పదవిని లాగేస్తారన్న భయంతో చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటాడా? నాడు జలయజ్ఞం ప్రాజెక్టుల నుండి నిన్న పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేసి పనులు ఆపిన వ్యవహారంలో ఆదిత్యాదాస్‌ది కీలకపాత్రని అన్నారు. ఏపీ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తికి తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి ఎందుకు కట్టబెట్టారో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల వ్యతిరేకిగా ముద్రపడ్డ వ్యక్తిని ఏ ప్రయోజనాల కోసం ఈ పదవిలో కూర్చోబెట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యక్తిగతంగా ఒక ప్రభుత్వ అధికారిగా ఆయన పట్ల మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ ఆంధ్రకు కృష్ణా ప్రాజెక్టుల నుండి నీటిని తరలించడంలో ఆయనది కీలకపాత్ర. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గత పదేళ్లుగా ఆయన ఏపీ తరపున కొట్లాడిన వ్యక్తి ఆయన తెలంగాణకు న్యాయం చేస్తాడా? కేఆర్ఎంబీలో తెలంగాణ వాదనను తొక్కిపెట్టి ప్రాజెక్టుల మీద హక్కులు కోల్పోయేలా చేసిన వ్యక్తిని నియమించడం వెనక కాంగ్రెస్ ఆలోచన ఏంటి..? పోతిరెడ్డిపాడు, దుమ్ముగూడెం, రాయలసీమ ఎత్తిపోతల పథకాలతో తెలంగాణ నీటిని తరలించడంలోనూ ఆదిత్యాదాస్‌దే కీలకపాత్ర.. అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రయోజనాల కోసం కృషిచేస్తాడా? తెలంగాణ ప్రాజెక్టులు, జల వనరుల మీద అపారమైన అనుభవం, అవగాహన ఉన్న ఎందరో జల నిపుణులు ఉన్నారు వారిని పక్కనపెట్టి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తిని ఎంచుకోవడం వెనక కారణాలేంటి..? కాంగ్రెస్ పాలనలో పాలమూరు మరోసారి ఎడారి అయ్యేలా ఉంది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# కన్నుల పండువగా 'ధిక్కార'
# మహాత్మా పూలే స్ఫూర్తి కవిత్వం ఆవిష్కరణ!

**హైదరాబాద్, జూన్ 8 (జనంసాక్షి) :** మహాత్మా పూలే స్ఫూర్తిగా ప్రచురించిన వివిధ కవుల బృహత్తర కవితా సంకలనం 'ధిక్కార'ను తెలంగాణ సాహిత్య అకాడెమీ మాజీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ ఆవిష్కరించారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మినీహాల్లో ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం, భాషాసాంస్కృతిక వేదిక, నెలపొడుపు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జూలూరి గౌరీ శంకర్ మాట్లాడుతూ ఇంత గొప్ప పుస్తకం తెచ్చినందుకు వనపట్లను, సంగిశెట్టిని అభినందించారు. పుస్తకాలను కొనే కల్చర్ మనకు లేకపోవడం దురదృష్టమన్నారు. ఈ పుస్తకంలో వనపట్ల,సంగిశెట్టి రాసిన ముందు మాటలు బహుజన ఉద్యమానికి బాటలుగా వున్నాయన్నారు. బిసివాదాన్ని ఇప్పటికీ అగ్రవర్ణాలు అంగీకరించలేదన్నారు. అగ్రవర్ణ ఆధిపత్యం బిసి వాదాన్ని తొక్కేస్తోందన్నారు. ధిక్కార పుస్తకం సాక్షిగా "కవులారా ! మీరు ఎటువైపు" అంటూ జూలూరి ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరుల్లో బిసీలే ఎక్కువ,సకల జనుల సమ్మెలో పాల్గొన్నది బిసిలే..మోదీ తలొంచినా,చంద్రబాబును గద్దె ఎక్కించిందీ బిసిలే అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని తిరగగొట్టాలని, బీసీలను ఊచకోత కోయడంలో కాంగ్రెస్,బిజెపి ఊచ కోత కోస్తున్నాయన్నారు. దిక్కులేక ఇప్పుడు బిసి ల కుల గణన నినాదం ఎత్తుకున్నారని, స్వాతంత్ర్యం వస్తే మా బహుజనుల కు ఏమిస్తారని పూలే అడిగిన ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదని అన్నారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చి ప్రధాన మంత్రులు మారినా..ఇప్పటివరకు బహుజనులకు న్యాయం జరగలేదన్నారు.దేశంలో సింహభాగం బిసిలున్నా దామాషా ప్రకారం వారికి రాజ్యాధికారం దక్కడం లేదన్నారు..బిసిల నాడి పట్టుకొని "పల్లె కన్నీరు పెడుతోందన్న" పాటను రాసి గోరటి బిసి సామాజిక చైతన్యానికి నాంది పలకారన్నారు..ఎస్‌సి, ఎస్ టి ల మాదిరిగా చట్టసభల్లో బిసిలకు సమంగా ప్రాతినిధ్యం లేదన్నారు. దాని కోసం బహుజనులంతా ధిక్కార స్వరంతో ఉద్యమించాలన్నారు. దేశంలో స్వతంత్ర దేశంలో స్వాతంత్ర్యం లేని బిసిలకు న్యాయంచేద్దామన్నారు. ధిక్కార సంకలనానికి 'వనపట్ల సుబ్బయ్య, సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకులుగా వ్యవహరించారు. పూలేకు నివాళిగా, సమాజ చైతన్యం కోసం చేసిన బృహత్ ప్రయత్నమిదనీ, వివిధ కవులు రాసిన సుమారు 178 కవితలు ఇందులో ఉన్నాయని, పాత,కొత్త కవితల మేలుకలయికనే ఇదని, వనపట్ల సుబ్బయ్య ఆరేళ్ళ కష్టం, డా. సంగిశెట్టి శ్రీనివాస్ నిరంతర కృషికి నిదర్శనం ఈ 'ధిక్కార' సంకలనమన్నారు. సభకు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు వల్ల జ్ఞానం వస్తుందని ఈదేశంలో చెప్పిన మొట్ట మొదటివాడు మహాత్మా పూలే అన్నారు. దళితుల కోసం పాఠశాలలు ప్రారంభించి, పీడితులను





జ్ఞానపథం వైపుకు నడిపించినవారు పూలే దంపతులని చెప్పారు. దేశంలో ఎస్ సి,ఎస్ టి,బిసిలు,మైనార్టీలఓట్లతోనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నా అధికారంలో మాత్రం తగిన భాగస్వామ్యం, ప్రాతినిథ్యం దక్కడం లేదన్నారు. అన్యాయం జరుగుతోందన్నారు. దామాషా ప్రకారం బహుజనులకు అధికారం దక్కేవరకు పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా చెప్పబడే లెజిస్లేచర్, న్యాయ,కార్య నిర్వాహక, మీడియా రంగాల్లో బహుజనులకు ప్రాతినిథ్యం లభించేవరకు "ధిక్కార" స్వరం తప్పదన్నారు.పూలేకు భారతరత్న ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

గోరటి వెంకన్న మాట్లాడుతూ దేశంలో బహుజన చైతన్యం అవసరముందన్నారు.కులగణన చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు..రిజర్వేషన్లలో కలాల లెక్కలు తేలనిదే ' పంచాయితీ' లకు తెరపడదన్నారు. పాలక వర్గాల కుట్రలు తెలుసుకొని బహిజనులు ఉద్యమించాలన్నారు.

పూలేపై తెలుగులో తొలి కవిత రాసిన ప్రసాదమూర్తి మాట్లాడుతూ పూలేపై ఇన్ని కవితలతో ఓ బృహత్తర సంకలనం రావడం గొప్ప విషయమన్నారు. దేశంలో హిందూభావజాలానికి వ్యతిరేకంగా బహుజనులంతా కలిసికట్టుగా పోరాడాల్సిందే అన్నారు. బహుజనులు రాజ్యాధికారానికి రావాలంటే, ముందుగా సాంస్కృతిక విప్లవం రావాలన్నారు. బూర్జువా పార్టీలనుంచి వచ్చినవారు కూడా ఇప్పుడు అట్టడుగు కులాలగురించి మాట్లాడాల్సిన అవసరముందన్నారు. రాజకీయ,సాంస్కృతిక పోరాటాల్ని చేయడానికి బహుజనులు నడుంకట్టాలన్నారు. బ్రాహ్మణ పూజారులకు వ్యతిరేకంగా దళితులను పూజారుగా చేసిన పూలే స్ఫూర్తిగా ధిక్కారానికి సంసిద్ధులు కావాలన్నారు. "సిగ్గుపడుతున్నాను చితికిపోతున్నాను. ఈ మట్టిలో మొలకెత్తి మూడున్నర దశాబ్దాలైనా నీ పేరే విననందుకు నిలువు నిలువునా నీరై పోతున్నాను.. ఇప్పుడు పుట్టబోయే ప్రతీ శిశువుకీ పూలే గురించి చెప్పాలి. అమ్మా అనకముందే వాడి నాలుక మీద అంబేత్కర్ బీజాక్షరమై పేలాలి" ప్రసాద మూర్తి తెలుగులో రాసినపై తొలి కవితను చదివి వినిపించారు..పూలే గురించి వచ్చిన బృహత్తర సంకలనాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా చదివించాలని కోరారు.

మాజీ ఎమ్ఆర్ఓ, మానవ హక్కుల కర్త బాలరాజు మాట్లాడుతూ ధిక్కార పుస్తకాన్ని ప్రశంసించారు. సమాజంకోసం కృషిచేసిన పూలే,అంబేత్కర్ గురించి మాట్లాడితే నేరమవుతోందన్నారు. కవయిత్రి,సిహెచ్ ఉషారాణి మాట్లాడుతూ..పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ చైతన్యం సమాజంలో సంస్కరణలకు పునాది వేసిందన్నారు. ధిక్కార పుస్తకంలోని కవిత్వాన్ని పరిచయం చేశారు ఉషారాణి. డా.పసునూరి రవీందర్ మాట్లాడుతూ ధిక్కార కవిత్వంపై తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరగాలన్నారు. బహుజనుల ప్రయోజనాలకోసం ఈ చర్చ జరగాల్సిన అవసరముందన్నారు.జ్ఞానానికున్న విలువ తెలీక ఇంకా మనం వెనకబడివున్నామన్నారు. బోధించడం, స్వీకరించడం వంటి పూలే బోధనలు తీసుకొని అంబేత్కర్ ముందుకు నడిచారన్నారు.కాంగ్రెస్,బిజెపి లు బ్రాహ్మణిజానికి ఒకే నాణేనికి రెండుపక్కలన్నారు..సామాజిక పరమైన రచనలు రాసేవారు తక్కువయ్యారని అన్నారు.వెలివాడలకు అక్షరాలు నేర్పిన వారు పూలేదంపతులన్నారు.ఈరోజు పూలే గురించి చర్చకు తెరదీయడానికి ధిక్కార కవిత్వం తెచ్చిన సంపాదకులను ఆయన అభినందించారు. ఈ పుస్తకం నేపథ్యంలో వున్న ఆవేదనను అర్థం చేసుకొని,ఈ పుస్తకాన్ని జనంలోకి తీసుకెళ్ళాలన్నా రు.3000 మనువాదంపై పూలే చేసిన ధిక్కారానికి ప్రతీకగా ఈ "ధిక్కార" కవిత్వాన్ని గుర్తించాలన్నారు.జనాభాలో అత్యధికులైన బిసిలకు రాజ్యాధికారంలో సమాన వాటా లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశంలో తక్షణం కుల గణన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పూలే బాటలో బహుజనులంతా కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు.పూలే కేవలం బిసిల కోసమే పోరాడలేదు..బాధితులకోసం పోరాడాలన్నారు.

వెలిదండి శ్రీధర్ మాట్లాడుతూ ధిక్కార కవితా సంకలనం సాహితీలోకంలోనే కాదు.సమాజంలో కూడా చైతన్యం తెస్తుందన్నారు. ఈ సంకలనం తేవడానికి సహకరించినవారందరికీ కవులకు వనపట్ల సుబ్బయ్య కృతజ్ఞతలుతెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370